జనం గుండె చప్పుడు


# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 04, మార్చి 2025 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం


## డిజిటల్ అక్షరాస్యత రాష్ట్రంగా మారాలి

- ప్రజల్లో డిజిటల్ అక్షరాతస్య పెంపొందించాలి
- వాట్సాప్ గవర్నెన్స్ సమర్థంగా ఉపయోగించుకునేలా చేయాలి
- ప్రభుత్వ సేవలన్నీ వాట్సాప్‌లోనే పొందేలా చూడాలి
- దీని ఉపయోగితపై ప్రజల్లో అవగాహన కల్పించాలి
- జిల్లా కలెక్టర్లు ఈ బాధ్యత తీసుకోవాలి
- అధికారులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశం
- ఈ నెలాఖరుకు వాట్సాప్‌లో 300 రకాల సేవలందిస్తామన్న అధికారులు



**అమరావతి:** రాష్ట్రంలోని ప్రతి పౌరుడూ డిజిటల్ అక్షరాస్యుడిగా మారాలి, తద్వారా రాష్ట్రాన్ని సంపూర్ణ డిజిటల్ అక్షరాస్యత కలిగిన రాష్ట్రంగా తీర్చి దిద్దాలని, ఆ దిశగా అధికారులు కృషి చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులకు సూచించారు. పీపుల్స్ పర్సెప్షన్, ఆర్టీజీఎస్‌పైన సోమవారం సచివాలయంలో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన వాట్సాప్ గవర్నెన్స్ ప్రగతి గురించి సమీక్షించారు. రాష్ట్రంలో మిగతా.. 9లో

## పీఆర్‌టీయూ టీఎస్ అభ్యర్థి పింగిలి శ్రీపాల్ రెడ్డి విజయం



- రేవంత్ రెడ్డి సన్నిహితుడు గాల్‌రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి మూడో స్థానానికే

**హైదరాబాద్:** వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పీఆర్‌టీయూ టీఎస్ అభ్యర్థి పింగిలి శ్రీపాల్ రెడ్డి విజయం సాధించారు. మిగతా.. 9లో

## ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పీఆర్టీయూ అభ్యర్థి గాదె గెలుపు


- రెండో ప్రాధాన్యత ఓటుతో గాదె విజయం



**విశాఖ:** ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఊహించని ఫలితం ఎదురయింది. పీఆర్టీయూ అభ్యర్థి గాదె శ్రీనివాసులు నాయుడు ఘన విజయం సాధించారు. రెండో ప్రాధాన్యత ఓటుతో గాదె శ్రీనివాసులు నాయుడు మిగతా.. 9లో

## కరీంనగర్ కమలానిదే

**కరీంనగర్:** కరీంనగర్-మెదక్-నిజామాబాద్ టీచర్ ఎమ్మెల్సీ నియోజకవర్గం బీజేపీ పరమైంది. ఇక్కడి నుంచి బీజేపీ అభ్యర్థిగా పోటీచేసిన మల్కా కొమురయ్య ఘన విజయం సాధించారు. దీనితో ఉత్తర తెలంగాణలో బీజేపీ తన పట్టు కొనసాగించినట్టయింది. తాజా విజయంతో కేంద్రమంత్రి బండి సంజయ్‌తో మిగతా.. 9లో



# అర్థమైందా..రాజా!?

- అదను చూసి అరెస్టులు
- కార్యకర్తల మనోభావాలు గుర్తిస్తున్న నాయకత్వం
- వంశీ, పోసాని అరెస్టు-జైలుపై తమ్ముళ్ల సంతృప్తి
- తాజాగా సునీల్‌పై సస్పెన్షన్‌తో తమ్ముళ్ల ఖుషీ
- క్యాడర్, సోషల్‌మీడియా సైన్యం మనోభావాలే ముఖ్యమంటున్న సీనియర్లు
- సంయమనం పాటిస్తే మరిన్ని అరెస్టులుంటాయని భరోసా



(మార్తి సుబ్రహ్మణ్యం)

జగన్ జమానాలో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన దళపతి పవన్ కల్యాణ్‌తోపాటు అగ్రనేతల కుటుంబాలను వ్యక్తిత్వ హననం చేసేలా మాట్లాడిన 'వైకామ' నేతలను ఎనిమిదినెలలయినా అరెస్టు చేయడం లేదెందు కంటూ.. నిప్పులు కురిపిస్తున్న టీడీపీ సోషల్‌మీడియా సైనికుల ఆగ్రహజ్వాల ఇప్పుడు క్రమంగా చల్ల బడుతోంది.







వారితో అంటకాగడం వల్లనో.. తెరచాటు బంధాల కారణంగానో ఎవరిపైనా యాక్షన్ తీసుకోవడం లేదంటూ, నానా యాగీ చేస్తున్న పసుపుదళాల ప్రశ్నాస్త్రాలకు సమాధానాలు.. లేటయినా, లేటెస్టుగా తెలుస్తున్నాయి. తొలి వికెట్ నందిగం సురేష్‌దయితే వల్లభనేని వంశీది రెండో వికెట్. ముచ్చటగా మూడవ వికెట్ పోసాని కృష్ణ మురళీదయితే, ఇప్పుడు నాలుగో వికెట్ ఐపిఎస్ సునీల్‌కుమార్. అందుకే పసుపు దళాలు ఆనందతాండవం చేస్తున్నాయి. ఫలితం.. వారి ఆవేశంతో ఎగెరిగిరి పడుతున్న వారి ఆగ్రహం ఇప్పుడు శాంతిస్తోంది.

ఇక అయిదో వికెట్ అయిన పెద్దిరెడ్డిని పడగొడితే.. ఏ మూలనో ఉన్న అనుమానం కాస్తా కుప్పకూలుతుంది. తాజా పరిణామాలు, వైసీపీ ఎమ్మెల్యే చంద్రశేఖర్ ఆందోళన పరిశీలిస్తే.. బాబు-పవన్-లోకేష్-అనితను బూతులు తిట్టిన మహిళా పేటీఎం దళ కమాండర్ శ్రీరెడ్డి కూడా.. పోలీసుస్టేషన్‌కు వెళ్లి, అక్కడి నుంచి ఆరోగ్య పరీక్షలు చేయించుకుని, జైలుకు వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నట్లు కనిపిస్తోంది.

ఇక చాలామంది కోరుకుంటున్న షిర్డిసాయి ఎలక్ట్రికల్స్, మేఘా ఇంజనీరింగ్ వికెట్లు ఎప్పటికీ పడకపోవచ్చు. వారిద్దరూ నాటౌట్ బ్యాట్స్‌మెన్‌గా మరో నాలుగేళ్లూ క్రీజులోనే పాతుకుపోవచ్చు. ఎందుకంటే వారికి క్రీజులో ఎలా నిలదొక్కుకోవాలో తెలిసిన మ్యాచ్ ఫిక్సింగు ప్లేయర్లు కాబట్టి!

ఈలోగా మిగిలిన బ్యాట్స్‌మెన్స్ వికెట్లు నేలరాలే అవకాశాలే ఎక్కువగా కనిపిస్తున్నాయి. అయినా ఫర్వాలేదు. గుడ్డిలో మెల్ల అన్నట్లు.. పసుపు దళాలకు అదే ఊరట. మిగిలిన ఆ బ్యాట్స్‌మెన్ల వికెట్ల కోసమే పసుపు దళాలు కళ్లు కాయలుకాసేలా ఎదురుచూస్తున్నారు. కానీ కెప్టెన్లు మాత్రం సమయం కోసం ఎదురుచూస్తున్నారు. ఇప్పుడు వేసిన గుగ్లీని మరోసారి విసిరే పనిలో ఉంది. దానితో ఎవరి వికెట్ పడుతుందో తెలియదు. అదే తెలివైన కెప్టెన్ వ్యూహమన్నది గ్యాలరీలోని ఆడియన్స్ కామెంట్.


అధికారంలోకి వచ్చి ఎనిమిది నెలలు దాటుతున్నా ఇప్పటిదాకా తమ పార్టీ అధినేత కుటుంబం, అగ్రనేతలపై నోరుపారేసుకుని, కార్యకర్తలను వేధించిన వైసీపీ నేతలపై చర్యల కొరడా ఝుళిపించటం లేదంటూ అసంతృప్తితో రగిలిపోతున్న పసుపు సైనికుల ఆగ్రహజ్వాల, క్రమంగా చల్లబడు తుండటం నాయకత్వానికి ఊరట నిస్తోంది.

నిజానికి జగన్ చేసిన పనే తాను చేస్తే, ఇద్దరికీ తేడా లేదని జనం భావించే ప్రమాదం ఉందన్నది చంద్రబాబు భయం. ప్రజలు ప్రతిదీ నిశితంగా గమనిస్తుంటారన్నది ఆయన అనుభవం. అసలు పార్టీ కార్య ర్తలు, సాధారణ ప్రజలను వేధించారన్న కసితోనే జగన్‌ను ఇంటికి పంపించిన జనం.. తాము కూడా అదే పని చేస్తే, తర్వాత ఎన్నికల్లో తమకూ అంతకు భిన్నమైన తీర్పు ఎందుకు ఇస్తారన్న ముందుచూపుతో, చంద్రబాబు ఆచితూచి అడుగులేస్తున్నారు. ఆ మధ్య సమయంలో.. ఆధారాలున్న వైసీపీ నేతలను సరైన సమయంలో అరెస్టు చేస్తూ, జైళ్లకు పంపిస్తున్న వైనం పసుపు దళాలకు ఇప్పుడు సంతృప్తినిస్తోంది.

తొలుత అమరావతి రైతులను వేధించి, రాజధాని పరిసర ప్రాంతాలను కేంద్ర ంగా చేసుకుని టీడీపీ కార్యకర్తలపై రెచ్చిపోయిన.. మాజీ ఎంపి నందిగం సురేష్‌ను అరెస్టు చేసి, జైలుకు పంపించారు. దానితో పసుపు సైనికులు కొంత శాంతించినప్పటికీ, అ

సలైన వారిని విడిచిపెట్టడంపైనే విమర్శనాస్త్రాలు సంధించారు. ఆ సమయంలో మిగతా.. 2లో

**మావాడు.. కాదు మావాడు.. కాదు మావాడే!** 3లో





## తిరుపతిలో గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్

- ఏర్పాటు చేసిన హీరో ఫ్యూచర్ ఎనర్జీస్..
- రూ. 1000 కోట్ల పెట్టుబడి, 2 వేల మందికి ఉపాధి..
- ఏడాదికి 25 టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి సామర్థ్యం..
- వర్చువల్‌గా ప్రారంభించిన ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు..

**అమరావతి:** తిరుపతి లోని రాక్‌మ్యాన్ ఇండస్ట్రీస్‌లో హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ మొట్ట మొదటి గ్రీన్ హైడ్రోజన్ బ్లెండింగ్ ప్లాంట్‌ను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉండవల్లి నివాసం నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు. హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ చేపట్టిన ఈ ప్రాజెక్ట్.. పారిశ్రామిక అవరసరాల కోసం పీఎన్జీ, ఎల్పీజీతో గ్రీన్ హైడ్రోజన్ బ్లెండింగ్‌కు సరికొత్త విధానాన్ని అనుసరిస్తోందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అన్నారు. ఈ సాంకేతికత కార్బన్ ఉద్గారాలను గణనీయంగా తగ్గిస్తుందని, భారత దేశ శక్తి పరివర్తనకు కొత్త బెంచ్ మార్క్‌ను నిర్దేశిస్తుందని వివరించారు.

తిరుపతిలో ప్రవేశ పెట్టబడిన స్కేలబుల్ మోడల్‌ను ఆంధ్రప్రదేశ్ లోనూ, ఇంకా దేశ వ్యాప్తంగా ఇతర పరిశ్రమల్లోనూ అనుకరించ వచ్చని చెప్పారు.

### లక్ష్యానికి తొలి అడుగు ఇది

స్వర్ణాంధ్ర విజన్-2047 సాధనలో పేర్కొన్నట్టుగా గ్రీన్ హైడ్రోజన్ మిగతా.. 9లో

## భారీ మెజారిటీ దిశగా ఆలపాటి

- ఐదు రౌండ్లకు గాను 40 వేల పైచిలుకు మెజారిటీ
- కౌంటింగ్ కేంద్రం నుంచి వెళ్లిపోయిన పీడీఎఫ్ అభ్యర్తి కేఎస్ లక్ష్మణరావు

**గుంటూరు,మహానాడు:**

కృష్ణా- గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ లెక్కింపులో 4వ రౌండ్ లో ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు16,236ఓట్లతో ముందుండగా,కే ఎస్ లక్ష్మణరావు 7828ఓట్లతో 4వ రౌండ్ ముగిసింది. కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఓట్లతో 4వ రౌండ్లో 8408 ఓట్లతో ముందంజలో దూసుకుపోతున్నారు. 4 రౌండ్లు ముగిసే సమయానికి38,501ఓట్ల అధిక్యతతో కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ మెజారిటీ దిశగా దూసుకుపోతున్నారు. ఐదు రౌండ్లకు గాను 40 వేల పైచిలుకు మెజారిటీతో ఆలపాటి రాజేంద్రప్రసాద్ ముందున్నారు. మిగిలిన ఐదు రౌండ్లలో కూడా ఆలపాటి ఇదే విధమైన ఆధిక్యంతో దూసుకు పోయే అవకాశాలు కనిపిస్తున్నాయి.



**ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ కి వచ్చిన ఓట్లు**

మొదటి రౌండ్ :17246
రెండవ రౌండ్ : 17506
మూడవ రౌండ్ : 16723
నాలుగో రౌండ్:16286

**పీడీఎఫ్ అభ్యర్థి కేఎస్ లక్ష్మణ్ రావు వచ్చిన ఓట్లు**

మొదటి రౌండ్:7156
రెండవ రౌండ్: 6740
మూడవ రౌండ్:7403
నాలుగో రౌండ్:7850
ఆలపాటి రాజాకి వచ్చిన మెజారిటీ : 38501



## ఈనెలలోనే మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ప్రకటిస్తాం!

- కెజి టు పిజి పాఠ్య పుస్తకాల్లో మార్పులు
- పాఠశాలల్లో వార్షికోత్సవాలను నిర్వహిస్తాం
- కూటమి ఎమ్మెల్యేల సమావేశంలో మంత్రి లోకేష్

**అమరావతి:** ఈనెలలోనే మెగా డిఎస్సీ నోటిఫికేషన్ ప్రకటిస్తామని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ వెల్లడించారు. ఉండవల్లి నివాసంలో కూటమి శాసనసభ్యులు, శాసనమండలి సభ్యుల సమావేశంలో మంత్రి లోకేష్ మాట్లాడుతూ... సంస్కరణల అమలుకు సంబంధించి పాఠశాల విద్యలో తేనున్న మార్పులపై మంత్రి లోకేష్ వివరిస్తూ... ఈ ఏడాది క్లస్టర్ రీ మ్యాపింగ్, జిఓ 117 రద్దు, టీచర్స్ ట్రాన్స్ ఫర్ యాక్ట్, ఉపాధ్యాయుల పదోన్నతుల, మౌలిక సదుపాయాల ఏర్పాటుపై రూట్ మ్యాప్ మిగతా.. 9లో

## కృష్ణా జలాల్లో తెలంగాణకు న్యాయబద్ధమైన వాటా కేటాయించాలి

- గోదావరిలో తెలంగాణ నికర జలాల వాటా తేల్చాలి
- పాలమూరు-రంగారెడ్డి, సీతారామ, సమ్మక్క సాగర్ ప్రాజెక్టులకు క్లియరెన్స్‌లు ఇవ్వండి
- తెలంగాణ ప్రాజెక్టులకు ఆర్థిక సహాయం అందజేయండి
- జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వినతి

**ఢిల్లీ:** కృష్ణా నది జలాల్లో తెలంగాణకు న్యాయబద్ధమైన వాటా కేటాయించాలని జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కృష్ణా నది పరివాహకంలో సుమారు 70 శాతం తెలంగాణలో ఉంటే కేవలం 30 శాతం మాత్రమే ఏపీలో ఉన్నందున కృష్ణా జలాల్లో 70 శాతం వాటా తెలంగాణ రాష్ట్రానికి కేటాయించాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. గోదావరికి సంబంధించి తెలంగాణ వాటా నికర జలాలు తేల్చిన తర్వాతే ఏపీ ప్రాజెక్టులపై నిర్ణయం తీసుకోవాలని కేంద్ర మంత్రి పాటిల్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. ఢిల్లీలో జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి సోమవారం సాయంత్రం భేటీ అయ్యారు. కృష్ణా, గోదావరి నది జలాలకు సంబంధించి తెలంగాణ ప్రయోజనాలు కాపాడాలని కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశారు. అనంతరం విలేకరుల



సమావేశంలోనూ ఆయా వివరాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలియజేశారు.

కృష్ణా పరివాహక ప్రాంతం తెలంగాణలో ఎక్కువగా ఉన్నప్పటికీ కృష్ణా నది యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) పక్షపాతంగా ఆంధ్రప్రదేశ్‌కు 66, తెలంగాణకు 34 శాతం నీటి కేటాయింపులు చేసిందని కేంద్ర మంత్రికి సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. ఏళ్లుగా తాము నష్టపోతున్నామని, ఈ ఏడాది సైతం ఆంధ్రప్రదేశ్ తమకు కేటాయించిన మొత్తానికి మించి నీరు మిగతా.. 9లో



మిర్చి రైతులకు మద్దతు ధర ఎప్పుడిస్తారు? 03



ఆంధ్రాది అన్యాయం 10



మహిళలను మోసం చేస్తే కాంగ్రెస్‌ను మట్టికరిపిస్తాం 03

## సింగరేణి - ఆర్‌వీయూఎన్ఎల్ ఆధ్వర్యంలో 3100 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్లు

- 1500 మెగావాట్ల సోలార్, 1600 మెగావాట్ల థర్మల్ ప్లాంట్ల ఏర్పాటు
- రాజస్థాన్ విద్యుత్ సంస్థతో కలిసి సంయుక్తంగా ఏర్పాటు చేసేందుకు చరిత్రాత్మక ఒప్పందం
- రాష్ట్ర ప్రభుత్వం చొరవతో జాయింట్ వెంచర్ కంపెనీ ఏర్పాటు
- రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్ లాల్ శర్మ, తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు సమక్షంలో ఒప్పందాలపై సంతకాలు
- చరిత్రాత్మక ఒప్పందం, సింగరేణి విస్తరణలో గొప్ప ముందడుగు: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- పరస్పర సహకారంతో మరిన్ని ప్రాజెక్టులు : రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్ లాల్ శర్మ
- వ్యయం, లాభాల్లో 74 శాతం సింగరేణి, 26% రాజస్థాన్ విద్యుత్ ఉత్పాదన్ నిగం లిమిటెడ్‌కు వాటా
- ఇతర రాష్ట్రాల్లో భారీ ప్రాజెక్టుతో జాతీయ స్థాయి కంపెనీగా సింగరేణికి గుర్తింపు

**హైదరాబాద్ (సింగరేణి భవన్):** 136 ఏళ్ల సింగరేణి చరిత్రలో మరో గొప్ప వ్యాపార విస్తరణకు నాంది పడింది. రాష్ట్ర ప్రభుత్వ చొరవతో తొలిసారిగా ఇతర రాష్ట్రంలోని విద్యుత్ సంస్థతో



కలిసి సంయుక్తంగా 3100 మెగావాట్ల సోలార్, థర్మల్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు ముందడుగు వేసింది.

సోమవారం రాజస్థాన్ లోని జైపూర్ లో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి భజన్ లాల్ శర్మ, తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, రాజస్థాన్ ఇంధన శాఖ మంత్రి హీరాలాల్ నగర్ సమక్షంలో సింగరేణి, రాజస్థాన్ విద్యుత్ ఉత్పాదన్ నిగమ్ లిమిటెడ్ అధికారులు మిగతా.. 9లో

జనం గుండె చప్పుడు

# మహానాడు

2

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ||మంగళవారం 04, మార్చి 2025||

# అర్థమైందా..రాజా!?

మొదటి పేజీ తరువాయి..

గన్నవరంలో పార్టీ కేసుకు సంబంధించి ఎస్సీలపై దాడి, కిడ్నాప్ కేసులో ముద్దాయి అయిన వల్లభనేని వంశీని హైదరాబాద్ నుంచి ఎత్తుకువచ్చి అరెస్టు చేసి, జైలుకు పంపించడంతో టీడీపీ కార్యకర్తలు ఆనందతాండవం చేశారు. అసలు టీడీపీ కార్యకర్తలు తొలుత అరెస్టు చేయాలని కోరుకున్నది వల్లభనేని వంశీ, కొడాలి నాని, దేవినేని అవినాష్, సజ్జల, భార్గవరెడ్డిలను! ఆ తర్వాతనే పోసాని, శ్రీరెడ్డి, గుడివాడ అమర్నాథ్, పేర్ని నాని, ద్వారంపూడి ఎవరైనా!! ఆ జాబితాలో తొలి వ్యక్తి అయిన వంశీని అరెస్టు చేసి జైలుకు పంపించడంతో, టీడీపీ కార్యకర్తల ఆనందం అంతా ఇంతా కాదు. ప్రస్తుతం వంశీ ఇంకా జైల్లోనే ఉన్నారు.

ఇక టీడీపీ, జనసేనపై విమర్శలు కురిపించిన మాజీ మంత్రి పేర్ని నానిపై గోడౌన్ కేసు పెట్టినప్పటికీ, ఆ కేసులో పోలీసులు సరిగా వ్యవహరించకపోవడంతో ఆయన కుటుంబం బెయిల్‌పై బయటపడింది. నిజానికి ఆయనకు పోలీసులే సహకరిస్తున్నారన్నది బందరు తమ్ముళ్ల అరోపణ.

వంశీ తర్వాత టీడీపీని, బాబు-పవన్ కుటుంబాన్ని సంస్కారహీనంగా తిట్టిపోసిన పోసాని కృష్ణ మురళీని కూడా అచ్చు వల్లభనేని వంశీ మాదిరిగానే.. అదే అపార్ట్‌మెంట్ నుంచి చెరబట్టి, జైల్లో వేయించడంతో, టీడీపీ-జనసేన శ్రే ణుల ఖుషీ అంతా ఇంతా కాదు. అసలు ఎవరూ ఊహించని పరిణామం అది. దీనితో పవన్ అభిమానుల సంతోషానికి అవధుల్లేకుండా పోయాయి.

చంద్రబాబు, లోకేష్, పవన్ కల్యాణ్, చిరంజీవి కుటుంబాలను దారుణంగా, అసభ్యంగా తిట్టిన పోసాని ఇప్పుడు జైలు శిక్ష అనుభవిస్తూ, కేసుల విచారణకు రాష్ట్రమంతా తిరుగుతున్నారు. అరెస్టయిన పోసానిపై ఉన్న కేసులు, పిటి వారెంట్లు పరిశీలిస్తే.. ఆయన ఎన్నేళ్లు కోర్టు- జైళ్ల చుట్టూ తిరుగుతారో తెలియని గందరగోళ పరిస్థితి. తాను కూటమి నేతలను తిట్టి తప్పుచేశానని, ఇకపై ఎవరినీ తిట్టనని, అసలు రాజకీయాల్లోనే ఉండనంటూ చెప్పిన పోసానిని విధి విడిచిపెట్టలేదు. పవన్-లోకేష్-అనితను బూతులు తిట్టిన శ్రీరెడ్డి కూడా తనను క్షమించమని వేడుకుంది. అయినా ఆమెనూ విధి విస్మరించే అవకాశాలు కనిపించడంలేదు.

ఇక జగన్ జమానాలో సీఐడీని అడ్డగోలుగా వాడుకుని.. సీఐడీ పోలీసులు ఇలా కూడా చేస్తారా అని జనాలకు తెలియచేసిన నాటి సీఐడీ మాజీ చీఫ్ సునీల్‌కుమార్‌పై బాబు సర్కారు.. హటాత్తుగా వేసిన సస్పెన్షన్ వేటు వేయడం, కూటమి కార్యకర్తలకు కొండంత సంబరాన్ని మిగిల్చింది. ఆయన అప్పట్లో సర్వీసు నిబంధ నలు పక్కనపెట్టి, ఇష్టారీతిన చేసిన విదేశీ పర్యటనలు ఇప్పుడు సునీల్‌కు శాపంగా పరిణమించాయి.

నాటి ఎంపి, నేటి డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజును.. ఆయన పుట్టినరోజున హైదరాబాద్ నుంచి ఎత్తుకువచ్చిన సీఐడీ టీమ్ బాస్ సునీల్‌పై, రఘురామకృష్ణంరాజు అలుపెరుగని పోరాటం చేశారు. అప్పట్లో ఆయనపై ప్రివిలే జ్ కమిటీకి, సుప్రీంకోర్టు, మానవహక్కుల సంఘానికి ఫిర్యాదు చేశారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత గుంటూరులో ఇచ్చిన ఫిర్యాదు మేరకు సునీల్‌పై కేసు నమోదయింది.

వ ల్లభనేని వంశీ అరెస్టు నుంచి ఐపిఎస్ సునీల్ సస్పెన్షన్ వరకూ జరుగుతున్న పరిణామాలు పరిశీలిస్తే.. వైసీపీ నేతలపై చర్యలకు కూటమి సర్కారు, సమయం కోసం ఎదురుచూస్తున్నట్లు స్పష్టమవుతోంది. ఇటీవలి కాలంలో అరెస్టులు, కేసులపై హైకోర్టు చేస్తున్న వ్యతిరేక వ్యాఖ్యల నేపథ్యంలో.. వారిని ఆచితూచి అరెస్టు చే యకపోతే, అవి కోర్టులో నిలబడవన్న వ్యూహంతోనే అడుగులు వే స్తున్నట్లు కనిపిస్తోంది.

తాజా పరిణామాలు.. నాయకత్వంపై అసంతృప్తితో విరుచుకు పడుతూ, సోషల్‌మీడియాలో బహిరంగంగానే విరుచుకుపడతున్న పార్టీ సైనికులను సంతృప్తిపరుస్తున్నట్లు వారి పోస్టింగులు స్పష్టం చేస్తున్నాయి. సునీల్‌పై సస్పెన్షన్ వేటు వేయకపోవడానికి నిన్నటి వరకూ పార్టీ వర్గాల్లో అనేక రకాల చర్చలు జరిగాయి. ఆయనపై చర్యలు తీసుకుంటే మాల వర్గం పార్టీకి దూరమవుతుందని, అందుకే చర్యలు తీసుకోవడం లేదన్న చర్చ జరిగింది.

అదే సమయంలో ఆయన పార్టీలోని కొందరితో మాట్లాడుకున్నారన్న చర్చ కూడా జరగపోలేదు. వాటిని ప్రభుత్వం పటాపంచలు చేస్తూ, అదును చూసి సరైన ఆధారాలతో సునీల్‌పై సస్పెన్షన్ వేటు వేయడం, పార్టీ శ్రేణులను ఆనందానికి గురిచేసింది. ఇలాంటి చర్యలనే తాము కోరుకుంటున్నామని, పార్టీ కార్యకర్తలను వేధించిన సునీల్‌పై చర్య తీసుకున్నందుకు పార్టీ సైనికులు, బాబును అభినందిస్తూ పోస్టింగులు పెడుతున్నారు.

"దీన్నిబట్టి సమయం-సందర్భం-ఆధారాల కోసమే పార్టీ నాయ కత్వం వేచి చూస్తుందన్న విషయాన్ని కార్యకర్తలు అర్ధం చేసుకోవాల"ని టీడీపీ సీనియర్ నేత ఒకరు వ్యాఖ్యానించారు. "సమయం-సందర్భం-ఆధారాలు లేకుండా వారిని అరెస్టు చేసి జైలుకు పంపించడం కుదరదు. ఆ ప్రక్రియలోనే ఆలస్యం అవుతోంది తప్ప పార్టీని, పార్టీ అధినేత కుటుంబాన్ని తిట్టిన వారిని నాయకత్వం వదిలేస్తుందని ఎందుకు అనుకుంటారు? కాకపోతే జగన్ ప్రభుత్వం మాదిరిగా వేధింపులకు దిగకుండా, లీగల్‌గానే వారిపై చర్యలు తీసుకుంటే ఏళ్లపాటు కోర్టుల చుట్టూ తిరుగుతుంటారు. దాన్ని ఎవరూ అర్ధం చేసుకోవడం లేదు. ఇప్పుడు కాస్త తగ్గారు సంతోషం. ఈ విషయంలో ప్రభుత్వం తన పని తాను చేస్తుంది. కార్యకర్తలే సంయమనం పాటించాల"ని ఓ మంత్రి విశ్లేషించారు. "వల్లభనేని వంశీ, పోసాని విషయంలో అన్ని ఆధారాలున్నందుకే అరెస్టు చేసి జైలుకు పంపించాం. సునీల్ విషయంలో కూడా అన్ని ఆధారాలు లభించాయి కాబట్టే ఆయనపై సస్పెన్షన్ వేటు వేశారు. ఆధారాలున్న ఎవరినీ విడిచిపెట్టేదిలేదు. కాకపోతే మీ తొందర-ఒత్తిడితో ప్రభుత్వం సతమతమవుతున్న విషయాన్ని గ్రహించాల"ని మరో సీనియర్ ఎమ్మెల్యే కార్యకర్తలను కోరారు.

కాగా జగన్ జమానాలో కాంట్రాక్టు పనులతో వేలకోట్లకు పడగలెత్తిన మేఘా కంపెనీ, జగన్ కంపెనీగా పార్టీనే ఆరోపించిన షిర్డిసాయి ఎలక్ట్రికల్స్‌పై చర్యలు తీసుకోవడం బదులు... ఇంకా వారికే కాంట్రాక్టులు కట్టబెడుతున్న వైనం, పార్టీలో చురుకుగా పనిచేసే వర్గాలకు ఏమాత్రం మింగుడుపడటం లేదు.

తాజాగా గ్రామీణ నీటిపారుదల శాఖ టెండర్లలో, ఉభయ గోదావరి జిల్లాకు చెందిన 2290 కోట్ల రూపాయల విలువైన పనులు, మేఘాకు దక్కించిన వైనం సోషల్‌మీడియాలో ప్రముఖంగా రావడంతో, ఆ నిర్ణయంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నేరుగా చెప్పాలంటే మేఘా, షిర్డిసాయి కంపెనీలను ప్రోత్సహించడాన్ని, దానిని పరిశ్రమల తరలింపు అంశంతో ముడిపెట్టడాన్ని సగటు కార్యకర్త ఏమాత్రం అంగీకరించడం లేదు.

## ఆ నిర్ణయాలపైనే అసంతృప్తి

జగన్ జమానాలో షిర్డిసాయి ఎలక్ట్రికల్స్, అదానీ కంపెనీలకు వేలకోట్ల రూపాయల లబ్ధి చేకూర్చిన సీనియర్ ఐఏఎస్‌కు, కులం కోణంలో అత్యంత కీలక పదవి ఇవ్వడాన్ని టీడీపీ శ్రేణులు ఇప్పటికీ తమ సోషల్‌మీడియా పోస్టులలో విమర్శిస్తూనే ఉండటం ప్రస్తావనార్హం. ఆయన పనితీరు, వ్యవహారశైలి స్పష్టంగా తె లిసినప్పటికీ సదరు అధికారికి అత్యున్నత పదవి ఇవ్వడాన్ని పసులు దళాల జీర్ణించుకోలేక, పోస్టింగులు పెట్టడం తెలిసిందే.

అసలు కులం కోణంలో ఎంపికలు జరపడమేమిటని, ఫలానా ఐపిఎస్ అధికారిని డీజీపీగా నియమిస్తేనో, ఫలానా కులానికి చెందిన ఐఏఎస్ అధికారిని చీఫ్ సెక్రటరీగా నియమిస్తేనో, ఆ కులం వారంతా పార్టీకి ఓట్లు వేస్తారన్న ఆలోచనతో తీసుకుంటున్న నిర్ణయాలు.. కార్యకర్తల విమర్శలకు కారణమవుతున్నాయి. తెలంగాణలో కేసీఆర్ కూడా.. శాంతికుమారిని సీఎస్‌గా నియమిస్తే ఆంధ్రా వారితోపాటు, తెలంగాణలో మున్నూరు కాపులు, కాపులు బీఆర్ఎస్‌కు ఓటేస్తారని భావించి, ఆమెను సీఎస్‌గా నియమించినప్పటికీ, పార్టీ ఓడిన విషయాన్ని ఉదహరిస్తున్నారు.

నిజానికి టీడీపీ కార్యకర్తలు, నాయకులు విపక్షంలో ఉన్నప్పుడు మేఘా, షిర్డిసాయి ఎలక్ట్రికల్స్ కంపెనీలపై అనేక ఆరోపణలు చేశాయి. తాము అధికారంలోకి వస్తే వాటిని బ్లాక్‌లిస్టులో పెట్టి, విజిలెన్స్ విచారణ జరిపిస్తామని సోమిరెడ్డి, పట్టాభి, విజయ్‌కుమార్‌తోపాటు బీజేపీ నేత లంకా దినకర్ ప్రెస్‌మీట్లు పెట్టి మరీ హెచ్చరించారు. సోమిరెడ్డి అయితే, షిర్డిసాయి ఎలక్ట్రికల్స్‌పై కోర్టులో కేసు కూడా వేశారు. అది ఇంకా విచారణ జరుగుతోంది.

కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత, ఆ రెండు కంపెనీలపై చర్యల కొరడా ఝుళిపించకపోగా, మళ్లీ కాంట్రాక్టులు వాటికే ఇవ్వడం, జగన్ జమానాలో చేసిన పనుల బిల్లులు ఇవ్వడాన్ని టీడీపీ సైనికులు ఏమాత్రం జీర్ణించుకోలే పోతున్నారు.

ప్రధానంగా పులివెందుల నియోజకవర్గంలో పనులు చేసిన వైసీపీ కాంట్రాక్టర్లకు, పెండింగ్ బిల్లులను పువ్వులో పెట్టి అప్పగించడాన్ని టీడీపీ సోషల్‌మీడియా సైనికులు, కొన్ని రోజుల వరకూ తూర్పారపట్టిన వైనం తెలిసిందే. అదే సమయంలో పార్టీ అధినేత, సీఎం చంద్రబాబు.. మేఘా అధినేత నిర్వహించిన కార్యక్రమానికి హాజరవడాన్నీ పార్టీ శ్రేణులు జీర్ణించుకోలేక, పోస్టింగులు పెట్టిన విషయం తెలిసిందే.

## ఇక ఆచి తూచి అడుగులేయాల్సిందే

వంశీ అరెస్టు నుంచి సునీల్ సస్పెన్షన్ వరకూ జరిగిన పరిణామాల పరిశీలిస్తే.. పార్టీ నాయకత్వం కార్యకర్తల మనోభావాలు, సోషల్‌మీడియా సైనికుల మనోభావాలను నిశితంగా అర్ధం చేసుకుంటున్నట్లు స్పష్టమవుతోంది. అందుకే అనేక నియామకాలపై సోషల్‌మీడియాలో విమర్శలు వచ్చిన తర్వాతనే నాయకత్వం దిద్దుబాటుకు దిగాల్సి వచ్చింది.

నిజానికి ఈ చర్యలకు ముందు.. పార్టీ నాయకత్వం, తమ మనోభావాలు పట్టించుకోకుండా.. 'ఎవరేమనుకున్నా పర్వాలేదు. వారు అనుకున్న మేరకే నిర్ణయాలు తీసుకుంటోంద'న్న భావన, కిందిస్థాయి కార్యకర్తల వరకూ ఉండేది.

కాబట్టి ఈ అనుభవాలు గమనించి.. వివిధ నియామకాలు, కాంట్రాక్టుల అంశంలో కారకర్తల నుంచి అసంతృప్తి వ్యక్తం కాక ముందే.. వారి మనోభావాల మేరకు నిర్ణయాలు తీసుకోవాల్సిన బాధ్యత నాయకత్వంపై ఉందన్నది సీనియర్ల సూచన.




DSC Recruitment @ TDP Period

| S.No | Year | Recruitment | Type |
|---|---|---|---|
| 1 | 1994 | 16238 | Regular Recrument (173171) |
| 2 | 1996 | 16838 | |
| 3 | 1998 | 29269 | |
| 4 | 2000 | 24388 | |
| 5 | 2001 | 26129 | |
| 6 | 2002 | 31699 | |
| 7 | 2003 | 12430 | |
| 8 | 2014 | 8926 | |
| 9 | 2018 | 7254 | |
| 10 | 1995 | 3706 | Limited Recruitment (3706) |
| 11 | 1996 | 2000 | Special Recruitment (7101) |
| 12 | 1997 | 874 | |
| 13 | 2019 | 521 | |
| Grand Total | | | 180272 |

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com



డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 04, మార్చి 2025

# ఆస్కార్ ఉత్తమ సహాయ నటుడు కీరన్ కల్కిన్

- ఆస్కార్-2025 విజేతలు






యావత్ సినీ ప్రపంచం ఆసక్తిగా ఎదురు చూస్తున్న ఆస్కార్ అవార్డుల సంబరం అంగరంగ వైభవంగా మొదలైంది. 'ఎ రియల్ పెయిన్' చిత్రంలో నటనకుగానూ కీరన్ కైల్ కల్కిన్ ఉత్తమ సహాయ నటుడిగా ఆస్కార్ అందుకున్నారు.

ఇక ఉత్తమ కాస్ట్యూమ్ డిజైనర్‌గా 'వికెడ్' చిత్రానికిగానూ పాల్ తేజ్‌వెల్‌కు ఆస్కార్ రాగా, ఉత్తమ యానిమేటెడ్ షార్ట్‌ఫిల్మ్‌గా 'ఇన్ ది షాడో ఆఫ్ ది సైప్రెస్' ఎంపికైంది.

మరోవైపు 97వ అకాడెమీ అవార్డుల కోసం వైవిధ్యమైన చిత్రాలు ఎంపికయ్యాయి. ఈ వేడుకకు హాలీవుడ్ ముఖ్య తారాగణంతో పాటు, సాంకేతిక నిపుణులు హాజరయ్యారు. నటీమణులు ఫ్యాషన్ ప్రపంచానికి సరికొత్త భాష్యం చెబుతూ ట్రెండీ దుస్తుల్లో మెరిశారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. ఆస్కార్ అవార్డుల కార్యక్రమానికి వచ్చిన అతిథులతో నటి, వ్యాఖ్యాత అమేలియా డిమోల్డెన్‌బర్గ్ చిట్‌చాట్ చేశారు.

# మహిళలను మోసం చేస్తే కాంగ్రెస్‌ను మట్టికరిపిస్తాం

- హామీలపై ప్రకటన చేయకపోతే సోనియా గాంధీకి లక్షలాది పోస్టు కార్డులు పంపిస్తాం
- మార్చి 8లోపు మహిళలకు ఇచ్చిన హామీలపై ప్రకటన చేయాల్సిందే
- మహిళా లోకంతో ఆటలాడుతున్న రేవంత్ రెడ్డి సర్కారు
- తప్పుడు హామీలతో మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్న కాంగ్రెస్
- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్ర ఆగ్రహం
- పోస్ట్ కార్డు ఉద్యమాన్ని మొదలుపెట్టిన ఎమ్మెల్సీ కవిత
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో 10 వేల పోస్టు కార్డులు పంపిన ఎమ్మెల్సీ కవిత



**హైదరాబాద్:** కాంగ్రెస్ పార్టీ మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడం పట్ల రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా లోకాన్ని మోసం చేయాలని ప్రయత్నం చేస్తే కాంగ్రెస్ పార్టీని మట్టికరిపిస్తామని హెచ్చరించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 8వ తేదీలోగా మహిళలకు నెలకు రూ 2500 ఇవ్వడంతో పాటు అన్ని హామీలపై కార్యాచరణ ప్రకటించాల్సిందేనని డిమాండ్ చేశారు. వరంగల్ లో ఏర్పాటు చేయనున్న విమానాశ్రయానికి రాణి రుద్రమాదేవి పేరు పెట్టాలని ప్రభుత్వానికి సూచించారు.

మహిళలకు ఇచ్చిన హామీల అమలుకు ప్రభుత్వంపై ఒత్తిడి తేవడానికి సోమవారం నాడు ఎమ్మెల్సీ కవిత పోస్టు కార్డు ఉద్యమాన్ని ప్రారంభించారు. తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో 10 వేల పోస్టు కార్డులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పంపించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత విలేకరులతో మాట్లాడుతూ ...హామీల అమలుపై మార్చి 8 లోగా ప్రకటన చేయకపోతే 10 వేల మంది మహిళలం 10 వేల గ్రామాల్లోకి వెళ్తామని, అన్ని గ్రామాల్లో మహిళలకు కూడగట్టి లక్షలాది పోస్టు కార్డులను తయారు చేసి సోనియా గాంధీకి పంపిస్తామని తేల్చిచెప్పారు.

"ఏ సోనియా గాంధీ పేరు చెప్పి కాంగ్రెస్ పార్టీ మహిళల ఓట్లు వేయించుకుందో.... అదే సోనియా గాంధీకి లక్షలాది పోస్టు కార్డులను పంపిస్తాం" అని స్పష్టం చేశారు. మహిళలకు విషయంలో సీఎం రేవంత్ రెడ్డి మానవీయంగా ఆలోచించడం లేదని, మహిళలతో రేవంత్ రెడ్డి సర్కారు ఆటలాడుతోందని, మహిళలను మభ్యపెట్టి మోసం చేయాలని చూస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు.

సోనియా గాంధీ, ప్రియాంకా గాంధీ మాట్లాడక ముందే మహిళా బిల్లు కోసం తెలంగాణ జాగృతి ఢిల్లీలో ధర్నా చేసిందని గుర్తు చేశారు. మహిళా బిల్లు రావడంలో కాంగ్రెస్ పార్టీ పాత్ర లేదని స్పష్టం చేశారు. మహిళా రిజర్వేషన్ చట్టాన్ని అమలుకు కాంగ్రెస్ పార్టీ కేంద్రంపై ఎందుకు ఒత్తిడి చేయడం లేదని ప్రశ్నించారు. తెలంగాణకు చెందిన 8 మంది కాంగ్రెస్ ఎంపీలు పార్లమెంటులో మహిళా అంశాలపై ఎందుకు మాట్లాడడం లేదని నిలదీశారు.

కాగా. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామన్న ముఖ్యమంత్రి ప్రకటనకు... ఆయన ప్రారంభించిన పెట్రోల్ పంప్ కు పోలిక లేదని విమర్శించారు. "ప్రభుత్వం ప్రతిపాదించిన పథకాలు కేవలం పదుల సంఖ్యలో మహిళలకు తప్పా, పెద్ద ఎత్తున ప్రయోజనం కలిగే అవకాశం లేదు. మహిళ సమాఖ్య ఆధ్వర్యంలో జిల్లాకు ఒక పెట్రోల్ పంపును ఏర్పాటు చేయిస్తే ఆ జిల్లాలో ఉండే వేలాది మంది మహిళా సంఘాల సభ్యులందరికీ పెద్దగా లాభం ఉండదు.

కాబట్టి మహిళలకు నెలకు రూ 2500 ఇచ్చే కార్యక్రమాన్ని మొదలు పెట్టాలి. అప్పుడు ఎక్కువ మంది మహిళలకు ప్రయోజనం కలుగుతుంది" అని వ్యాఖ్యానించారు. 18 ఏళ్లు నిండిన ఆడపిల్లలకు స్కూటీలు పంపిణీ చేస్తామన్న హామీని అమలు చేయాలని, ఈ పథకాలన్నింటినీ మార్చి 8న ప్రారంభించాలని డిమాండ్ చేశారు.

వడ్డీ లేని రుణాలపై ప్రభుత్వం అందంగా అబద్ధాలు చెబుతోందని ధ్వజమెత్తారు. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వడ్డీ లేని రుణాలను ఎగ్గొట్టిందని ఆరోపించారు. వడ్డీ లేని రుణాల పరిమితిని రూ 20 లక్షలకు పెంచుతామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, కాబట్టి వడ్డీ రాయితీ బకాయిలు విడుదలతో పాటు రుణ పరిమితిని 20 లక్షలకు పెంచాలని, అభయహస్తం నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ కిట్ పంపిణీని నిలిపివేసి కాంగ్రెస్ పార్టీ మానవత్వాన్ని మంటకలిపిందని మండిపడ్డారు.

రాష్ట్రంలో మహిళలకు భద్రత కరువైందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో మహిళలపై నేరాల శాతం 20 శాతం పెరిగాయని డీజీపీ వెల్లడించారని, ఆడబిడ్డలకు రక్షణపై ప్రభుత్వం సమీక్షించి ప్రకటన చేయాలని సూచించారు. అలాగే, మహిళా కార్మికులను ప్రత్యేకంగా గుర్తించి అవసరమైన సదుపాయాలు కల్పించడం లేదని, మహిళా కార్మికులకు సంబంధించి ప్రత్యేక కార్యాచరణను ప్రకటించాలని ప్రతిపాదించారు.

అంగన్ వాడీ కార్మికుల జీతాలను పెంచుతామని హామీ ఇచ్చి కాంగ్రెస్ పార్టీ విస్మరించిందని ఆరోపించారు. అంగన్ వాడీ పోస్టులను భర్తీ చేస్తున్నట్లు ప్రభుత్వం ధాంబికాలు పలుకుతోందని, కానీ ఆ పోస్టులను కేసీఆర్ హయాంలోనే సృష్టించారని పేర్కొన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ ఆడపిల్లలకు ఫీజు రియింబర్స్ మెంట్ చేయడం లేదని, దదాంతో తల్లిదండ్రులు వారిని చదువు మానిపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఈ అన్ని అంశాలపై దృష్టి పెట్టి సమస్యలను, డిమాండ్లను పరిష్కరించాలని ఎమ్మెల్సీ కవిత సూచించారు.

# మావాడు.. కాదు మావాడు.. కాదు మావాడే!

- పోసాని కృష్ణమురళీకి భలే డిమాండ్ బాసూ

(మార్తి సుబ్రహ్మణ్యం)

" ఇరువురి భామల కౌగిలిలో స్వామి ఇరుకునపడి నీవు నలిగితివా?" అంటూ నారీ నారీ నడుమ మురారి సినిమాలో బాలకృష్ణ చుట్టూ తిరుగుతూ శోభన, నిరోషాలు పాడిన పాట గుర్తుందా?.. అచ్చం మన పోసాని కృష్ణ మురళీ చుట్టూ చేరిన పోలీసులు కూడా, అలాంటి సాంగేసుకుంటున్నారట. పోసాని మా వాడంటే మా వాడంటూ పోటీలు పడుతున్న వైచిత్రి ఇది.

సర్కారు నుంచి నెలకు మూడులక్షల జీతం తీసుకుని.. జనసేన దళపతి పవన్‌కల్యాణ్, చంద్రబాబు కుటుంబాలపై స్వేచ్ఛగా నోరుపారేసుకుని, ఇప్పుడు శ్రీకృష్ణజన్మస్థానంలో ఐలవ్‌యూ రాజా అంటూ జైలర్లు, ఖైదీలతో మజాక్ చేస్తున్న పోసాని కృష్ణమురళీపై పోలీసులు మనసు పారేసుకుంటున్నారు. ఆయన మాకు కావాలంటే మాకు కావాలంటూ జైలర్లను డిమాండ్ చేస్తున్నారు. ఆయన మా వాడంటే మా వాడని, కాదు మా వాడేనంటూ వాదులాడుకుంటున్నారట.

అదేంటి? జైల్లో ఉన్న చేయి తిరిగిన రచయితకు అంత ్రజ్? అందునా పోలీసులు మనసుపారేసుకోవడమేమిటనే కదా పురప్రజల డౌటనుమానం? ఎందుకంటే పోసానికి ఉన్న డిమాండ్ అలాంటిది మరి?! ఇక జైల్లోకి వెళదామా?..

పోసాని కృష్ణమురళిని హైదరాబాద్ వెళ్లి అన్నమయ్య జిల్లా పోలీసులు అరెస్టు చేస్తే, కోర్టు ఆయనకు కోర్టు 14 రోజల రిమాండ్ విధించింది. నిజానికి పోసాని నోటిదూలకు సంబంధించి, ఏపీలోని 17 పోలీసుస్టేషన్లలో ఫిర్యాదులు పెండింగ్‌లో ఉన్నాయి. పోసాని అన్నమయ్య జిల్లా రాజంపేట జైలులో ఉన్న విషయం తెలుసుకున్న నర్సరావుపేట పోలీసులు, వాయువేగంతో అక్కడి జైలు వద్ద వాలిపోయారు. ఆయనపై తమ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు ఉంది కాబట్టి, పోసానిని అరెస్టు చేసి తీసుకువెళ్లాలని జైలర్‌తో వాదించారు.

కానీ ఈలోగా అల్లూరి జిల్లా, అన ంతపురం రూరల్ పోలీసులు రాజంపేట జైలుకు వెళ్లి.. అలాగెలా కుదురుతుంది? మేమూ పిటి వారెంట్ తెచ్చాం. పోసానిపై మా దగ్గర కూడా ఫిర్యాదులు ఉన్నాయి. కాబట్టి ఆయనను మాకే అప్పగించండి అని వాదులాటకు దిగారట. దానితో ధర్మసందేహం వచ్చిన జైలరు, పెద్దాఫీసర్లకు ఫోను చేసి.. మాకు ఈ పితలాటకమేమిటి ప్రభూ? ఏం చేయాలో సెలవివ్వమని అభ్యర్ధించారట. దానితో "ముందు నర్సరావుపేట పోలీసులే వచ్చారు కాబట్టి, పోసానిని వారికే అప్పగించడం ధర్మం. తల్లీబిడ్డా న్యాయం కూడా" అని పెదరాయుడు తీర్పిచ్చారు. దానితో పోసానిని కారెక్కించుకుని పోలీసులు నరసరావుపేటకు తీసుకువెళితే, కోర్టువారు ఆయనకు 14 రోజులపాటు రిమాండ్ విధించారు.



కానీ మరో 16 పోలీసుస్టేషన్లు పోసాని కోసం ఆశగా ఎదురు చూస్తున్నాయి. పిటి వారెంట్లతో పోసానిని తమతో తీసుకువెళ్లడానికి సిద్ధమవుతున్నారు. అంటే వారు పిటి వారెంట్లతో జైలు వద్దకు వెళ్లడ ం, జైలర్లు ఆయనకు పోలీసులకు అప్పగించడం, పోలీసులు ఆయనను రిమాండుకు పంపించడం జరగుతుందన్నమాట. ఇటీవలి కాలంలో ఇంత డిమాండ్ ఉన్న ఖైదీని ఎప్పుడూ చూడలేదన్నది ఖాకీల కామెంట్. అందుకే "నవ్వుతూ అనటం, ఏడుస్తూ అనుభవించడం ఎందుక"ని పెద్దలు చెబుతుంటారు.

అన్నట్లు రాయడంలోనే కాదు. నటించడంలోనూ నిష్ణాతుడైన పోసాని.. జైల్లో కూడా తనకు కడుపు నొప్పి, కాలు నొప్పి, గుండెనొప్పి అంటూ గుండెపోటు గుమ్మడి లెవల్లో జీవించేశారట. దానితో ఆ 'సహజ నటుడి' ఆరోగ్యం పరీక్షించిన రాజంపేట డాక్టర్లు.. 'రాజాకి ఎలాంటి మాయరోగం లేదు.

నిక్షేపంగా తీసుకువెళ్లవచ్చ'ని చెప్పారట. చేసేదేమిలేక పోసాని కూడా లవ్‌యు రాజా అని నర్సరావుపేట పోలీసుల కారులో ఎక్కి కూర్చున్నారట.

# ప్రపంచ క్రిప్టో కరెన్సీకి రాజధానిగా మారుస్తా..

- ట్రంప్



**అమెరికా:** క్రిప్టో కరెన్సీపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన చేశారు. దేశాన్ని ప్రపంచ క్రిప్టో కరెన్సీకి రాజధానిగా మారుస్తానని, క్రిప్టో రిజర్వ్ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. దీంతో, బిట్ కాయిన్ ధర రూ. 80 లక్షలు దాటేసింది. మార్చి 7న ట్రంప్ క్రిప్టో సమ్మిట్ ను నిర్వహించ నుండగా.. ఈ లోపే ప్రకటన చేయడం గమనార్హం. క్రిప్టో కాయిన్స్ ఎక్ఆర్పీ, సోలానా, కార్డానో, ఈథర్ ధరలు భారీగా పెరిగాయి.

# టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటమి కూటమికి చెంపదెబ్బ

- శాసన మండలిలో ప్రతిపక్షనేత బొత్స సత్యనారాయణ



**అమరావతి:** టీడీపీ,జనసేన కూటమి పార్టీలకు చావుదెబ్బ తగిలింది. ఎల్లవేళలా మోసం పనిచేయదని తేలిపోయింది. అధికారం ఉందనే అహంకారంతో అరాచకాలు చేస్తున్న టీడీపీ, జనసేన సహా కూటమి పార్టీలకు విజ్ఞులైన ఉత్తరాంధ్ర ఉపాధ్యాయులు గట్టి గుణపాఠం చెప్పారు. ప్రజాస్వామ్య విలువలను మరోసారి చాటిచెప్పారు.

ఎన్నికల్లో హామీలిచ్చి ఓట్లేయించుకుని తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత చంద్రబాబుగారి నేతృత్వంలోని ప్రభుత్వం నిలువునా మోసం చేసింది. ఉద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా వారిని మోసం చేశారు. చంద్రబాబు చేసిన మోసాలను తిప్పికొడుతూ ఇవాళ గట్టి తీర్పు ఇచ్చారు. ఈ ఎన్నికల్లో ఉమ్మడి విజయనగరం, ఉమ్మడి శ్రీకాకుళం, ఉమ్మడి విశాఖపట్నం.. మూడు జిల్లాల నుంచి టీచర్లు పాల్గొన్న తీరు, వచ్చిన ఫలితం.. ప్రభుత్వం పట్ల ప్రజల్లో ఎంతటి వ్యతిరేకత ఉందో తేటతెల్లం చేసింది.

# మిర్చి రైతులకు మద్ధతు ధర ఎప్పుడిస్తారు?

- ప్రభుత్వాన్ని నిలదీసిన ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి
- రూ. 11,781లకు కనీసం ఒక్క టిక్కీ అయినా కొన్నారా?
- వ్యాపారులను మిర్చి కొనుగోళ్ల లెక్కలు అడగడం సిగ్గు చేటు
- ఇదంతా కాలయాపన చేసి దళారులకు మేలు చేసే కుట్ర
- రైతుల సమస్యలపై రాజకీయాలు ప్రభుత్వానికి తగదు
- వైయస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి



**తాడేపల్లి:** మిర్చి అమ్మకాలు ప్రారంభమైన రెండు నెలల తర్వాత వ్యాపారులను వివరాలు అడగడం చూస్తుంటే కాలయాపన చేసి దళారులకు లాభం చేకూర్చాలన్నది ప్రభుత్వ కుట్రగా కనిపిస్తోందని వైయస్సార్‌సీపీ ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి స్పష్టం చేశారు. చంద్రబాబు ప్రభుత్వం చెప్పినట్టుగా రూ. 11,781 మద్దతు ధరకు రాష్ట్రంలో ఎక్కడా ఒక్క టిక్కీ మిర్చి అయినా కొన్నారా? అని ప్రశ్నించిన ఆయన, మిర్చి రైతులకు మద్దతు ధర ఎప్పుడిస్తారని ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు.

వైయస్ జగన్ చొరవ చూపకపోయి ఉంటే చంద్రబాబు కనీసం కేంద్రానికి లేఖ కూడా రాసే వాడు కాదని గుర్తు చేశారు. గత ఏడాది రూ. 27వేల వరకు పలికిన మిర్చికి ఇప్పుడు కనీసం రూ. 10 వేల కూడా పలకడం లేదని, రైతులు అప్పుల బాధలు భరించలేక కల్లాల వద్దే తక్కువ ధరకు తెగనమ్ముకుంటున్న పరిస్థితులు కళ్ల ముందే కనిపిస్తున్నా చంద్రబాబు మనసు కరగడం లేదని ఆక్షేపించారు.

కూటమి ప్రభుత్వం ఎవరి ప్రయోజనాల కోసం పని చేస్తోంది? అన్న విషయం అర్థం కావడం లేదన్న లేళ్ల అప్పిరెడ్డి, మిర్చి ధరలు దారుణంగా పతనమై రైతులు అల్లాడుతున్నారని, అయినా ప్రభుత్వం ఇప్పటి వరకు నిధులు విడుదల చేయకపోవడం హేయమని అన్నారు. రైతు సమస్యలపై రాజకీయాలు చేయడం ప్రభుత్వానికి తగదని వైయస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన లేళ్ల అప్పిరెడ్డి తేల్చి చెప్పారు.

రాష్ట్రంలో చంద్రబాబు సీఎం అయ్యాక తమ భవిష్యత్తు ఏమిటో అర్థం కాక రైతులు దీనావస్థలోకి వెళ్లిపోయారు. తరతరాలుగా సాగు మీద ఆధారపడిన కుటుంబాలు కాడె వదిలేయాల్సిన దుస్థితి ఏర్పడింది. మిర్చి రైతులు పడుతున్న కష్టాలు శత్రువులకు కూడా కన్నీళ్లు తెప్పించేలా ఉంటే చంద్రబాబు మాత్రం వారిని ఆదుకోవాలన్న ఆలోచన చేయకపోవడం దుర్మార్గం. రైతాంగాన్ని ఆదుకోవడంపై కూటమి ప్రభుత్వం దృష్టి సారించక పోవడంతో అప్పులు తీర్చడానికి దళారులు చెప్పిన ధరకి పంటను తెగనమ్ముకోవాల్సిన పరిస్థితి రాష్ట్రంలో నెలకొంది.

గత వైయస్సార్సీపీ ప్రభుత్వంలో క్వింటా మిర్చి రూ. 22 వేల నుంచి రూ. 27 వేల వరకు అమ్మితే, ఇప్పుడు కనీసం రూ. 10 వేలు కూడా పలకడం లేదు. రైతుల సమస్యలు పట్టించుకోకుండా మొద్దు నిద్రలో తూగుతున్న ప్రభుత్వాన్ని మేల్కొల్పి రైతుల్లో మనోధైర్యం నింపేందుకు మా నాయకుడు వైయస్ జగన్ గుంటూరు మిర్చి యార్డును సందర్శించి నేరుగా రైతులతో మాట్లాడారు. అప్పుడు కానీ చంద్రబాబులో చలనం రాలేదు. మద్దతు ధర పేరుతో సమీక్షలంటూ చంద్రబాబు కాలక్షేపం చేశారు. కేంద్ర మంత్రికి లేఖ, ఢిల్లీ టూర్‌తో హడావుడి చేశారు తప్ప, మిర్చి రైతులకు నిజంగా న్యాయం చేసే దిశలో ఏ చర్యా తీసుకోలేదు.

మార్కెట్‌లో పంటల ధరలు పతనమైతే, రైతులను ఆదుకోవడం కోసం గత వైయస్సార్‌సీపీ ప్రభుత్వం రూ. 3 వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేసి, ఎప్పటికప్పుడు రైతులకు అండగా నిల్చింది. కానీ టీడీపీ కూటమి ప్రభుత్వం ఈ బడ్జెట్‌లో ధరల స్థిరీకరణ నిధిగా కేవలం రూ. 300 కోట్లు మాత్రమే కేటాయించడం, రైతుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యానికి అద్దం పడుతోంది. ధరల స్థిరీకరణ నిధి కింద వైయస్సార్‌సీపీ ప్రభుత్వం కేటాయించిన దాంట్లో పదో వంతు ఇప్పుడు కేటాయించడం అత్యంత దారుణం.

ప్రభుత్వం వద్ద భారీ యంత్రాంగం ఉంచుకుని, కొనుగోలు చేసిన సరకుకు సంబంధించిన వివరాలు కావాలని వ్యాపారులను అడగడం కన్నా సిగ్గుచేటైన విషయం ఇంకోటి ఉండదు. ఈక్రాప్ లెక్కలు ఏమయ్యాయి? చెక్ పోస్టుల దగ్గర నమోదు చేసిన వివరాలు ఏమయ్యాయి? ఇంకా సరుకు అమ్మకం కోసం వచ్చినప్పుడు మిర్చి యార్డు గేటు దగ్గర వివరాలు నమోదు చేస్తారు. రైతులు సరుకు అమ్మిన తర్వాత పేమెంట్ కాపీలిస్తారు. ఈ సమాచారం మొత్తం ప్రభుత్వం దగ్గర లేనట్టు వ్యాపారులను వివరాలు అడగడం కాలయాపన పేరుతో మిర్చి రైతుల్ని వంచించడమే అవుతుంది.

జనవరి నుంచి మిర్చి సీజన్ ప్రారంభమై రోజూ లక్షన్నరకు పైగా బస్తాలు గుంటూరు మిర్చి యార్డుకు చేరుకుంటుంటే రెండు నెలల తర్వాత లెక్కలు అడగడం.. దళారులకు లాభం చేకూర్చడానికి కాదా?

మిర్చి ధరలపై చర్చకు శాసనమండలిలో వాయిదా తీర్మానం ఇచ్చాం. అయితే ప్రభుత్వం దాన్ని కూడా రాజకీయ కోణంలో చూడడం సిగ్గుచేటు. రైతు సమస్యలనూ రాజకీయం చేయడం ఏ మాత్రం సరికాదు. గుంటూరు మిర్చి యార్డులో ఏటా దాదాపు రూ. 10 వేల కోట్ల వ్యాపారం జరుగుతుంది. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా ఒక్క గుంటూరు జిల్లాలోనే 150 కోల్డ్ స్టోరేజ్‌లు ఉన్నాయి. వాటిల్లో 1.30 కోట్ల బస్తాలున్నాయి. ఇంత గొప్ప చరిత్ర ఉన్న గుంటూరు మిర్చి రైతుల విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చూపడం దారుణమని లేళ్ల అప్పిరెడ్డి స్పష్టం చేశారు.

# ప్రమాదం జరిగితే మంత్రులు దుబాయ్‌లో జల్సాలు చేస్తారా?

- కన్వేయర్ బెల్ట్ రిపేర్ చేయని సీఎం రోబోలు, డ్రోన్ కెమెరాల గురించి మాట్లాడుతున్నారు
- రేవంత్ రెడ్డి ఏమి చేసినా అది వినాశనమే
- మాజీ మంత్రి వి .శ్రీనివాస్ గౌడ్ ,ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ,పల్లె రవికుమార్ , శుభప్రద్ పటేల్

**హైదరాబాద్:** సీఎం రేవంత్ రెడ్డి తాను చదువుకున్న వనపర్తి కి వస్తే ఏదో ప్రకటిస్తారని ఆశించారు. రోజూ కేసీఆర్ ను తిట్టినట్టే వనపర్తి లో కూడా తిట్టారు. చిన్న వయసులో సీఎం గా అవకాశం వచ్చినా రేవంత్ రెడ్డి దాన్ని సద్వినియోగం చేసుకోవడం లేదు. ఎస్ ఎల్ బీ సీ టన్నెల్ ప్రమాదానికి కేసీఆర్ దే బాధ్యత అని సీఎం అనడం దుర్మార్గం.




వట్టెం పంప్ హౌజ్ మునగడానికి ,పెద్ద వాగు ప్రాజెక్టు మునగడానికి ,సుంకిశాల కూలి పోవడానికి కూడా బీ ఆర్ ఎస్ కారణమా ? సీఎం మాట్లాడే ముందు అధికారులతో లెక్కలు తెప్పించుకోవాలి. తప్పు చేసేది వాళ్ళు ,నిందలు మా మీద వేస్తారు. హరీష్ రావు పై లేని పోని ఆంక్షలు పెట్టిన వాళ్ళు బీజేపీ వాళ్లకు ఘన స్వాగతం పలికారు. ఎస్ ఎల్ బి సీ ఘటన జరగకముందే హరీష్ రావు దుబాయ్ వెళ్లారు.

హరీష్ రావు లేరనే ఎస్ ఎల్ బి సీ ప్రమాదం పై ప్రభుత్వం చర్యలు చేపట్టలేదా ? ప్రభుత్వంలో ఉన్న వాళ్ళు పని చేస్తారా ? ప్రతిపక్షం లో ఉన్నవాళ్లు చేస్తారా ? ప్రజలు సాలాకా పట్టుకుని కాంగ్రెస్ కాల్చేందుకు సిద్దంగా ఉన్నారు. ఎస్ ఎల్ బి సి తక్కువ కాలం లో ఎక్కువ తవ్వింది బీ ఆర్ ఎస్ హయం లొనే. ఎక్కువ ఖర్చు పెట్టింది కేసీఆర్ హయం లోనే. టన్నెల్ తవ్వేపుడు ఎన్నో రకాల పరీక్షలు చేయాలి ..అవి చేయనందుకే ప్రమాదం జరిగింది

కన్వేయర్ బెల్ట్‌ను రిపేర్ చేయడానికి ఇంత సమయమా? చనిపోయిన కార్మికుల శవాలు దొరికితే చాలు అన్నట్టు ఉంది ప్రభుత్వ నిర్వాహకం. కూట్లో రాయి తీయని వాడు ఏట్లో రాయి తీస్తాడట. కన్వేయర్ బెల్ట్ రిపేర్ చేయని సీఎం రోబోలు ,డ్రోన్ కెమెరాల గురించి మాట్లాడు తున్నారు. కార్మికుల స్థితిగతుల గురించి సీఎం కు పట్టింపు లేదా ? వారికి జీతాలు కూడా సరిగా ఇవ్వడం లేదు.

జాతీయ మానవ హక్కుల కమిషన్ ఎస్ ఎల్ బీ సీ ఘటన ను సుమోటో గా తీసుకోవాలి. బోరు బావిలో పిల్లలు చిక్కుకుంటే దేశమంతా వారి ప్రాణాల సంగతి ఏమైంది అని ఆత్రుత తో ఎదురు చూస్తారు. ఎనిమిది మంది టన్నెల్ లో పది రోజులుగా చిక్కుకుంటే ఎవరికీ పట్టింపు లేదు. వారివి ప్రాణాలు కావా ? ఏం తప్పు చేశారని సీఎం బీ ఆర్ ఎస్ నేతలపై విమర్శలు చేస్తున్నారు.

మేము పాలమూరు ను అభివృద్ధి చేయడమే సీఎం కు తప్పుగా కనిపిస్తోందా? పాలమూరు పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి కేసీఆర్ చేయడమే సీఎం కు తప్పుగా కనిపిస్తోందా ? శ్రీశైలం నుంచి ఏపీ అక్రమంగా తరలిస్తున్నా రేవంత్ రెడ్డి చోద్యం చూస్తున్నారు. తెలంగాణ రాకపోతే కాంగ్రెస్ నేతలు చిన్న పదవులతో సంతృప్తి పడేవారు. కేసీఆర్ తెలంగాణ తెచ్చినందుకే ఇక్కడి కాంగ్రెస్ నేత సీఎం కాగలిగారు.

మంత్రులు కూడా దుబాయ్ వెడ్డింగ్ లకు హాజరయ్యారు ..భాద్యత ఉన్న మంత్రులు ప్రమాదం జరిగితే దుబాయ్ లో జల్సాలు చేస్తారా ? పనిమంతుడు పందిరి వేస్తే కుక్క తోక తాకి కూలిందట. రేవంత్ రెడ్డి ఏమి చేసినా అది వినాశనమే అన్నట్టు ఉంది.

### జైలు వెళ్లకుండా ఉండేందుకు బీజేపీతో ఒప్పందం: మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

సందర్భం,స్థలం ఏదైనా సీఎం రేవంత్ రెడ్డి బీ ఆర్ ఎస్ పై విమర్శలు చేయడమే పనిగా పెట్టుకున్నారు. ఎస్ ఎల్ బి సీ టన్నెల్ లో ప్రమాదం జరిగిన రోజే కార్మికులు మరణించారన్న సమాచారం మాకుంది. సహాయక చర్యలకు ఆటంకం కలుగుతుంది అనే ఆలోచనతోనే హరీష్ రావు తో పాటు మేమంతా ఆరు రోజుల తర్వాత ఎస్ ఎల్ బి సీ దగ్గరకు వెళ్లాం. పోలీసులు అనుమతించినట్టే అనుమతించి మాపై ఆంక్షలు పెట్టారు

### ఆదరాబాదరాగా టన్నెల్ పనులు తిరిగి ప్రారంభించినందువల్లే ప్రమాదం జరిగింది.

ప్రమాదం జరిగిన రోజు సమాచారం బయటకు పొక్కకుండా స్థానిక ప్రజల నుంచి అధికారులు ఫోన్ లు లాక్కున్నారు. వనపర్తి లో సీఎం బీజేపీ గురించే ఎక్కువ మాట్లాడారు. .సీఎం మరోసారి జైలు వెళ్లకుండా ఉండేందుకు బీజేపీ తో ఒప్పందం కుదుర్చుకున్నాడు. రేవంత్ ఢిల్లీ కి 37 సార్లు వెళ్లారు. బీజేపీ కి జీ హుజూర్ అనడం తప్ప రేవంత్ తెలంగాణ కు తెచ్చింది ఏమీ లేదు. ఇకనైనా తమ అసమర్థతను తెలుసుకుని ప్రభుత్వం ప్రజా సమస్యలను పరిష్కరించాలి

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
4
డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 04, మార్చి 2025 ||




## బూతులతో రేవంత్ పాలన

- రేవంత్ మోడీ ఏజెంట్
- మోడీని పొగుడుతూ కిషన్ రెడ్డిని రేవంత్ తిట్టడం ఓ పెద్ద డ్రామా.
- ఎస్ ఎల్ బి సి సొరంగం లో ప్రమాదానికి ప్రభుత్వ నిర్లక్ష్యమే
- ఘటన స్థలంలో ఉండాల్సింది రేవంత్ రెడ్డా, హరీష్ రావా?
- సీఎం సోయి లేకుండా మాట్లాడుతున్నారు
- ఇసుక వ్యాపారం కోసమే కాళేశ్వరాన్ని ఎండబెట్టారు
- మాజీ మంత్రి జి .జగదీష్ రెడ్డి

హైదరాబాద్: రాష్ట్రంలో గత 15 మాసాలుగా ప్రభుత్వం పూర్తిగా చతికిలబడి పోయింది. పాలన రివర్స్ గేర్ లో ఉంది. అభివృద్ధి సూచికలు అధోపాలనకు పడిపోతున్నాయి. పాలన పట్ల రేవంత్ కు చిత్తశుద్ధి లేదు .ప్రజలంటే కమిట్ మెంట్ లేదు. మంత్రులకు తమ శాఖల పట్ల అవగాహన లేదు. రేవంత్ రెడ్డి ,ఆయన కుటుంబ సభ్యుల ఆస్తులు పెంచుకునేలా పాలన జరుగుతోంది.

సమస్యలు పరిష్కరించకపోగా కొత్త సమస్యలు సృష్టిస్తున్నారు. ఎస్ ఎల్ బి సి లాంటి సమస్యలకు పరిష్కారం ఇవ్వకపోగా బూతులతో పాలన చేస్తున్నారు. ఏడాదికి పైగా పోలీసులను వాడి పోరాటాలను నిర్వీర్యం చేయాలనీ రేవంత్ కుట్ర చేశారు. అయినా పోరాటాలు ఆగడం లేదు. ఎస్ ఎల్ బి సి సొరంగం లో ప్రమాదానికి ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణం. ప్రమాదం జరిగి పది రోజులు అవుతున్నా ఒక్క పైసా పని జరగలేదు.

సీఎం సోయి లేకుండా మాట్లాడుతున్నారు. శ్రీశైలం హైడల్ పవర్ ప్రాజెక్టు లో ప్రమాదం జరిగితే మేము ఎవ్వరం వెళ్లలేదని సీఎం చిల్లర మాటలు మాట్లాడారు. ప్రమాద వార్త తెలిసిన కొన్ని నిమిషాల్లోనే నేను ప్రమాద స్థలికి బయలుదేరాను. 24 గంటల లోపే మేము డెడ్ బాడీ లు రికవరీ చేశా%శ%. కోటి రూపాయల నష్ట పరిహారం ఇవ్వడం తో పాటు మరణించిన వారి కుటుంబాల్లో ఒక్కరికి ఉద్యోగం ఇచ్చాము. అన్ని రికార్డులు ప్రభుత్వం దగ్గర ఉన్నాయి. రేవంత్ చెక్ చేసుకోవచ్చు.

రేవంత్ ప్రతిపక్షం లో ఉండగా ఆ ఘటన ను రాజకీయం చేయబోతే అరెస్టు అయ్యారు. అది బయటకు కూడా రాలేదు. పది రోజుల తర్వాత ఎస్ ఎల్ బీసీ కి వెళ్లి రేవంత్ చిల్లర మాటలు మాట్లాడారు. సీఎం ఎస్ ఎల్ బి సి కి వెళ్లి 24 గంటలు గడిచింది. నిపుణులు వచ్చినా వారి సేవలను వాడుకోవడం లేదు. ఇందులో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల గూడుపుఠాణీ ఏదో ఉంది.

.ఎస్ ఎల్ బీ సీ ఘటన పై విచారణ జరగాలి.

రేవంత్ రెడ్డి ఢిల్లీ వెళ్లి మోడీ ని కలిసి వచ్చిన తర్వాత కిషన్ రెడ్డిని అదే పనిగా తిడుతున్నారు. మోడీ మంచోడే కానీ కిషన్ రెడ్డి చెడ్డోడు అని రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారు. మోడీ ఇస్తాను అంటే కిషన్ రెడ్డి వద్దు అంటున్నాడట. నాలుగు రోజులుగా రేవంత్ రెడ్డి కిషన్ రెడ్డి ని విమర్శిస్తూ రేవంత్ రెడ్డి కొత్త ట్రెండ్ మొదలు పెట్టారు. బీజేపీ లో ఏ టీం బీ టీం లు ఉన్నాయని రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు చెప్పకనే చెబుతున్నాయి. రేవంత్ మోడీ ఏజెంట్ లా తయారయ్యారు. కాంగ్రెస్ శ్రేణులు ఇది గ్రహించాలి

హరీష్ రావు మంత్రా ,ముఖ్యమంత్రా? ఎస్ ఎల్ బి సీ ఘటన స్థలం లో ఉండాల్సింది రేవంత్ రెడ్డా ,హరీష్ రావా ? ప్రతిపక్షానికి కొన్ని పరిమితులు ఉంటాయి. పాలక పక్షం లో రేవంత్ ఉండి ఏం లాభం ? హరీష్ రావు పై చిల్లర ఆరోపణలను ఖండిస్తున్నాం. పదిహేను నెలల రేవంత్ పాలనలో అన్ని రంగాలకు 24 గంటల కరెంటు ఇచ్చినట్టు నిరూపిస్తే నేను రాజకీయాల నుంచి తప్పుకుంటా. నాణ్యత లేని కరెంటు తో మోటార్లు కాలిపోయే పరిస్థితి ఉంది. సీఎం మాటలను చూసి జనం నవ్వుకుంటున్నారు.

కేసీఆర్ ఇచ్చిందే ఇవ్వడం లేదు . కొత్తగా రేవంత్ కు ఇవ్వడం చేతనవుతుందా అని ప్రజలు అడుగుతున్నారు. సూర్యాపేటకు గతం లో వచ్చినవి ఎస్ ఆర్ ఎస్ పి జలాలే అని కాళేశ్వరం జలాలు కావని ఉత్తమ్ అంటున్నారు. మరి సూర్యాపేట కు ఇపుడు ఎస్ ఆర్ ఎస్ పి జలాలు ఎందుకు రావడం లేదు ? ఇసుక వ్యాపారం కోసమే కాళేశ్వరాన్ని ఎండ బెట్టారు. ఈ రోజు కూడా ప్రభుత్వం తలచుకుంటే మేడిగడ్డ నుంచి కాళేశ్వరం నీళ్లు ఎత్తిపోయవచ్చు.

కాళేశ్వరం నుంచి నీళ్లు ఎత్తిపోసి పంటలు ఎండిపోకుండా కాపాడవచ్చు. కేసీఆర్ ను బద్నామ్ చేసేందుకే కాళేశ్వరాన్ని ఎండబెట్టారు. సీఎం మాటలు ఒక్కటి కూడా ఆ హొదా కు దగ్గట్టు లేవు. కేవలం పదవిని కాపాడుకోవడానికి రేవంత్ మోడీ తో అంటకాగుతున్నాడు. మోడీ ని పొగుడుతూ కిషన్ రెడ్డి ని రేవంత్ తిట్టడం ఓ పెద్ద డ్రామా. రాష్ట్ర బీజేపీ ని తిట్టడం వల్ల ఏదో పోరాడుతున్నానని రేవంత్ బిల్డప్ ఇస్తున్నారు. సీఎం చిల్లర మాటలు బంద్ చేసి ఎండుతున్న పంటలు కాపాడాలి. మంత్రి ఉత్తమ్ కూడా ఎండుతున్న పంటలు కాపాడేందుకు ఉన్న నీటిని సద్వినియోగం చేసుకోవాలి.

## శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి దయ ఉంటే సద్విద్య మనతో ఉన్నట్టే

- హిందూ దేవాలయాల పరిరక్షణకు కూటమి ప్రభుత్వం కృషి
- కార్మిక శాఖ మంత్రి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం

రామచంద్రపురం: శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి దయ ఉంటే సద్విద్య మనతో ఉన్నట్లేనని, రాష్ట్రంలో హిందూ దేవాలయాల పరిరక్షణ, అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి, కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం అన్నారు. సోమవారం రామచంద్రపురం లోని స్వయంభూ శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి దేవాలయం నవమ వార్షికోత్సవ మహోత్సవ కార్యక్రమంలో అయన ముఖ్యఅతిథిగా పాల్గొని వేద పండితుల మంత్రోచ్చారణలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

సప్తనది జలాలతో స్వయంభూ అమ్మవారికి అభిషేకం నిర్వహించారు. అనంతరం లక్ష చామంతి పూలతో పూజా కార్యక్రమం, అమ్మవారి ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక హిందూ దేవాలయాల పరిరక్షణతో పాటు, భక్తులకు ఎక్కడా అసౌకర్యం కలగకుండా పలు పటిష్ట చర్యలు తీసుకున్నారని అన్నారు. రామచంద్ర పురంలో స్వయంభూ శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి దేవాలయం కలిగి ఉండటం ఈ ప్రాంత వాసుల అదృష్టమని కొనియాడారు.

శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి దయ ఉంటే సద్విద్య మన వెంట ఉన్నట్టేనని, అమ్మవారిని నిత్యం పూజించడం ద్వారా జ్ఞాన సముపార్జన పొందవచ్చని అన్నారు. ఈ దేవాలయ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆలయ



కమిటీ సభ్యులు వాసంశెట్టి సత్యంను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, కూటమి నాయకులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించి, అమ్మవారి ఆశీస్సులు పొందారు.

## రేవంత్ వైఖరికి నిరసనగా ముక్కు నేలకు రాసిన వికలాంగులు

- పంచాయితీ ఎన్నికల్లో దివ్యాంగులకు రిజర్వేషన్లపై రేవంత్ మొండి వైఖరి
- మునుగోడులో కళ్లకు గంతలు కట్టుకుని రోడ్డెక్కిన దివ్యాంగుల నిరసన

మునుగోడు: పంచాయితీ ఎన్నికల్లో వికలాంగులకు రిజర్వేషన్ కల్పించేందుకు ముందుకు రాని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనా తీరును నిరసిస్తూ నల్గొండ జిల్లా మునుగోడులో భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ ఆధ్వర్యంలో, ముక్కు నేలకు రాసి వికలాంగుల వినూత్న నిరసన పంచాయతీ ఎన్నికల్లో వికలాంగులకు రిజర్వేషన్ కల్పించేంతవరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై తమ పోరాటం కొనసాగుతుందని రాష్ట్ర



అధ్యక్షులు గిద్దె రాజేష్ వెల్లడించారు.

తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరగనున్న పంచాయతీ ఎన్నికల్లో వికలాంగులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించేంతవరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై తమ పోరాటాన్ని కొనసాగిస్తామని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ అన్నారు. మునుగోడులోని అంబేద్కర్ చౌరస్తా వద్ద వికలాంగులకు పంచాయతీ ఎన్నికల్లో రాజకీయ రిజర్వేషన్ కల్పించేందుకు ముందుకు రాకుండా వికలాంగుల సమాజాన్ని చిన్నచూపు చూస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనా తీరును నిరసిస్తూ సంఘం నేతలతో కలిసి ముక్కు నేలకు రాసి వినూత్న నిరసన తెలిపిన భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ.. 78 ఏండ్ల స్వతంత్ర భారతదేశ చరిత్రలో సకలాంగుల పాలకుల చేత వంచించబడి అభివృద్ధికి నోచుకోని అట్ట దుగున ఉన్న ఏకైక సామాజిక వర్గం వికలాంగుల సామాజిక వర్గమని పేర్కొన్నారు.

సకలాంగుల రాజకీయ నాయకులు వికలాంగులను కేవలం ఎన్నికల్లో ఓటు బ్యాంకు రాజకీయాల కోసం వాడుకుంటూ అడుగడుగున వికలాంగుల సంక్షేమాన్ని విస్మరిస్తూ వికలాంగుల సమస్యలపై చట్టసభల్లో మాట్లాడకపోవడంతో సకలాంగుల పాలకుల పాలనలో తమకు సంక్షేమం జరగదని గుర్తించే పంచాయతీ నుంచి పార్లమెంట్ వరకు వికలాంగుల జనాభా దామాషా ప్రకారం రాజకీయ రిజర్వేషన్ కల్పించాలని దేశంలో రాష్ట్రంలో ఉన్న రాజకీయ పార్టీలపై రాజీలేని పోరాటాలను కొనసాగించేందుకు సిద్ధమవుతున్నామని వెల్లడించారు.

ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ వికలాంగులకు పంచాయతీ ఎన్నికల్లో రాజకీయ రిజర్వేషన్ కల్పిస్తామని AICC ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచి నేటికీ హామీనీ నెరవేర్చేందుకు ముందుకు రాకుండా తెలంగాణ పంచాయతీ ఎన్నికల్లో వికలాంగులకు రిజర్వేషన్ కల్పించకుండానే ఎన్నికలకు వెళ్లేందుకు కుట్రలు చేస్తున్న నేపథ్యంలో ఈరోజు ముక్కు నేలకు రాసి మునుగోడులో తమ సంఘం నిరసన తెలిపిందని పేర్కొన్నారు.

ఈ నిరసనను చూసి అయినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం వెంటనే పంచాయతీ ఎన్నికలు వికలాంగులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించేందుకు ముందుకు రావాలని లేకుంటే పంచాయతీ ఎన్నికల్లో రాజకీయ రిజర్వేషన్ సాధనకై రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై పెద్ద ఎత్తున తమ పోరాటాలను కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

సంఘం మునుకోడు మండల అధ్యక్షులు తలారి సహదేవుడు అధ్యక్షతన జరిగిన ఈ నిరసన కార్యక్రమంలో సంఘం నల్గొండ జిల్లా అధ్యక్షులు చిన్నపాక మత్స్యగిరి రాష్ట్ర మహిళా నాయకురాలు గుడిపల్లి సుమతి మునుగోడు మండలం ఉపాధ్యక్షులు ఒంటెపాక ముత్తయ్య సంగం చందూరు మండల అధ్యక్షులు ఆకారపు వెంకన్న రేణుక అలివేలు మంగమ్మ సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కష్టంలో ఉన్న ప్రతి కుటుంబానికి అండగా ఉంటా

- పలు కుటుంబాలను పరామర్శించిన మంత్రి సుభాష్

రామచంద్రపురం: తన నియోజకవర్గ ప్రజల్లో ఏ కుటుంబానికి కష్టం వచ్చినా నే ఉన్నా అంటూ.. భరోసా కల్పిస్తున్నారు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్. పార్టీ కార్యకర్తలే కాకుండా, కష్టంలో ఉన్న ప్రతి కుటుంబానికి అండగా ఉంటానని మాట ఇవ్వడమే కాకుండా ఆపదలో, కష్ట కాలంలో ఉన్న కుటుంబాలను నేరుగా కలుసుకొని పరామర్శిస్తున్నారు మంత్రి వాసంశెట్టి సుభాష్.

రామచంద్రపురం నియోజవర్గం ఉండూరు గ్రామానికి చెందిన కీర్తిశేషులు పిల్లి గణేశ్వరరావు హైదరాబాద్లో జరిగిన ప్రమాదంలో అకాల మరణం చెందారు. ఈ రోజు ఉండూరు గ్రామంలో ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించి, పుట్టెడు దుఃఖంలో ఉన్న ఆ కుటుంబాన్ని మంత్రి సుభాష్ ఓదార్చరు. అలాగే శీలంవారి సావరం గ్రామంలో ఇటీవల మరణించిన చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు స్వర్గీయ నున్నబోయిన శ్రీను కుటుంబాన్ని మంత్రి సుభాష్ కలిసి సంతాపం తెలియజేశారు.

ఇలాంటి కష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని మనోధర్యం కల్పించారు. రామచంద్రపురం నియోజకవర్గంలోని ప్రతి కుటుంబానికి



అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. మృతి చెందిన కుటుంబాలకు ప్రభుత్వపరంగా రావలసిన సహాయం అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మంత్రి సుభాష్ వెంట పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## సీఎంలా కాకుండా పార్టీ రెబెల్ నేతగా రేవంత్

- పచ్చబడ్డ పాలమూరుకు చిరునామా కేసీఆర్
- రేవంత్ రెడ్డి కాంగ్రెస్ లోకి వచ్చింది ఏడేండ్ల కిందటే
- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

హైదరాబాద్: పచ్చబడ్డ పాలమూరుకు చిరునామా కేసీఆర్. దీని పండిన పంటలు, పండించిన రైతులే సాక్ష్యం. రూ.వెయ్యి లేదా రూ.1200 కోట్ల నిధులు ఇచ్చి నాలుగైదు నెలలు పనిచేస్తే పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పూర్తయి రైతాంగానికి సాగునీరు అందుతుంది. పాలమూరు రంగారెడ్డి పనులు ఆపి ప్రభుత్వం చోద్యం చూస్తున్నది. పాలమూరును పూర్తి చేసి నిబద్ధత, చిత్తశుద్ధిని చాటుకోవాలి. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ లోకి వచ్చింది ఏడేండ్ల కిందటే.

ఏదో తన వల్లే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని రేవంత్ రెడ్డి భ్రమ పడుతుంటారు అబద్దాలు చెప్పడం రేవంత్ రెడ్డికి అలవాటుగా మారింది. ప్రభుత్వ సభకు, పార్టీ సభకు తేడా తెలియని వారు మన పాలకులు కావడం దౌర్భాగ్యం. కేసీఆర్ ని తిట్టాలి అనుకుంటే పార్టీ సభ పెట్టుకో. ఎలాగూ తిట్టడానికే కదా సభలు పెట్టేది చెప్పిందేంటి, చేయాల్సిందేమిటో వదిలేసి వెళ్లిన చోటల్లా అబద్దాలు చెప్పడమే సీఎం రేవంత్ దినచర్యగా మారింది. గత ప్రభుత్వం మీద, కేసీఆర్ మీద అభాండాలు వేయకపోతే రేవంత్ దినం గడవడం లేదు. అధికారంలోకి వచ్చి 15 నెలలు దాటింది. అయినా కాంగ్రెస్ పార్టీ హామీలు అమలు చేయడం మీద, పాలన మీద దృష్టి పెట్టడం లేదు.

ఇందిరాగాంధీ హయాంలో దేశంలో ప్రతి విషయానికి విదేశీహస్తం అని ఆరోపణలు చేసేవారు. తర్వాత అది హాస్యాస్పదంగా మారి పత్రికల్లో కార్టూన్లు వచ్చే పరిస్థితి ఏర్పడింది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చింది అంతిమంగా మహాత్మాగాంధీ నాయకత్వం వహించిన తర్వాతనే.. అందుకే ఆయన జాతిపిత అయ్యాడు. స్వాతంత్ర్య ఉద్యమంలో మహాత్మా గాంధీ ఆరేళ్లు జైలు జీవితం గడిపితే, జవహర్ లాల్ నెహ్రూ తొమ్మిదిన్నరేళ్లు జైలు జీవితం గడిపారు. నెహ్రూ ప్రధాని అయిన తర్వాత , ఆయన హయాంలో దేశంలోని అనేక అంశాలలో వారి పాత్ర విస్మరించలేనిది.

దేశంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వంలో ఉన్న వారు గాంధీ మహాత్ముడు, జవహర్ లాల్ నెహ్రూను ఎంతో చిన్నగా చేసి చూపిస్తున్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో వారి పాత్ర లేదు కాబట్టి, తమను తాము పెద్దగా చేసుకోవడానికి గాంధీ, నెహ్రూలను చిన్నగ చేసి చూపిస్తున్నారు.

తెలంగాణ ఉద్యమంలో పాత్ర లేనివారు, వ్యతిరేక పార్టీలను మోసిన వారు కేసీఆర్ ని చిన్నగ చేసి చూపే ప్రయత్నం చేస్తున్నారు. తెలంగాణ వచ్చింది కేసీఆర్ వల్లనే అని ఏపీ ప్రజలే చెబుతారు. ప్రతి దానికి కేసీఆర్ ని నిందిస్తే సమయం వచ్చినప్పుడు వడ్డీతో సహా చెల్లిస్తాం. వనపర్తి పర్యటనలో జిల్లాకు కొత్తగా ఒరిగింది ఏమీ లేదు. వెయ్యి కోట్ల అభివృద్ధి పనులు అని డబ్బా కొట్టుకుంటున్నారు. కేసీఆర్ హయాంలో కొత్త జిల్లాలు ఏర్పడ్డాయి. అక్కడ జరిగిన అభివృద్ధి పనులకే తిరిగి శంకుస్థాపన చేయడం సిగ్గు చేటు.

గత ముఖ్యమంత్రి కేసీఆర్ వనపర్తికి మెడికల్ కళాశాల మంజూరు చేశారు. మెడికల్ కళాశాల, నర్సింగ్ కళాశాల, ప్రభుత్వ ఆసుపత్రికి శంకు స్థాపన చేశారు. అవి ఇప్పుడు నిర్మాణంలో వివిధ దశలలో ఉన్నాయి. వాటికి తిరిగి శంకుస్థాపన చేయడం విడ్డూరం. వెనకటికి ఎన్ని లెంకల వ్యవసాయం అంటే 101 అన్నాడట. ఏది అని అడిగితే మా దొరది 100 నాది ఒకటి అన్నాడట.

రూ.550 కోట్లతో మెడికల్ కళాశాల మంజూరు చేసింది గత ప్రభుత్వం .. కొత్తగా రహదారులు, ఇంటిగ్రేటెడ్ పాఠశాలకు శ్రీకారం చుట్టడాన్ని స్వాగతిస్తున్నాం. రూ.21 కోట్లతో ఐటీ టవర్ కు కేటీఆర్ శంకుస్థాపన చేస్తే, దాని శిలాఫలకం పగలగొట్టి తిరిగి సీఎంతో శంకుస్థాపన చేయడం సమంజసమా ? అసలు ప్రభుత్వ అధికారులు ఏం చేస్తున్నారు ? నిఘా విభాగం అధికారులు ఏం చేస్తున్నారు ? సీఎంఓ




అధికారులు ఏం పనిచేస్తున్నారు ?

ఉమ్మడి రాష్ట్రంలో వనపర్తి పాలిటెక్నిక్ కళాశాల ఎంతో ప్రాచుర్యం పొందింది. అక్కడ చదివిన వారు ప్రపంచ దేశాలలో ఉన్నారు. శిథిలావస్థకు చేరిన కళాశాల, కళాశాల వసతిగృహాల నిర్మాణం కోసం కేటీఆర్ తో రూ.22 కోట్లతో శంకుస్థాపన చేశాం .వనపర్తికి జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల వచ్చి మూడేళ్లు అవుతుంది .. మొదటి దశలో ఏడు కోట్ల పనులు చేపట్టాం. రెండో దశ పనులను ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రద్దు చేసింది

దేశంలోనే తొలిసారి బీసీ వ్యవసాయ డిగ్రీ కళాశాలలు కేసీఆర్ ని ఒప్పించి కరీంనగర్, వనపర్తిలో ఏర్పాటు చేశాం. వ్యవసాయ విశ్వ విద్యాలయ చట్టాలను సవరించి వీటిని ఏర్పాటు చేశాం. అది ఇప్పటికీ అద్దె భవనంలోనే కొనసాగుతుంది .. అధికారంలోకి వచ్చి 15 నెలలు అయినా దానికి కనీసం భవనం నిర్మించే ప్రయత్నం చేయడం లేదు. వనపర్తిలో జరిగిన మార్పులు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాతనే అన్న విషయం రేవంత్ రెడ్డికి తెలియదా ? అప్పుడు రేవంత్ తిరిగిన రహదారులు ఎలా ఉన్నాయి ? ఇప్పుడు ఎలా ఉన్నాయి ?

తనకు చిన్నారెడ్డి ఆదర్శం అని రేవంత్ రెడ్డి చెప్పుకున్నాడు. మరి చిన్నారెడ్డికి ఏఐసీసీ ఇచ్చిన టికెట్ అమ్ముకున్నారని చిన్నారెడ్డే చెప్పారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చి ఎన్నేళ్లయింది ? డీసీసీ కార్యాలయాన్ని జూపల్లి క్రిష్ణారావు తగులబెట్టింది వాస్తవం కాదా ? వనపర్తి సభలో రూ.500 సిలిండర్ వస్తుందా ? అని రేవంత్ అడిగితే రావడం లేదని సభలోనే మహిళలు చేతులు ఎత్తి చెప్పారు.ఒక్క వనపర్తి నియోజకవర్గంలోనే 15,185 మంది రైతులకు రుణమాఫీ కావాల్సి ఉంది

డాక్టర్ బాలకిష్టయ్య వనపర్తికి విశేష సేవలు అందించారు. మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డి అక్కడి క్రీడా ప్రాంగణానికి ఆయన పేరు పెట్టడం జరిగింది. ఆయన ఆసుపత్రి సమీపంలో ఆయన విగ్రహం ఏర్పాటు చేయించారు. తెలంగాణ వచ్చిన తర్వాత జిల్లా ఆసుపత్రిలో డాక్టర్ బాలకిష్టయ్య కాంస్య విగ్రహం ఏర్పాటు చేయడం జరిగింది

తెలంగాణ భవన్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు అంజయ్య యాదవ్, జైపాల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## జిమ్నాస్టిక్స్ ప్రపంచ కప్‌లో పతకం సాధించిన తొలి భారతీయురాలు

న్యూఢిల్లీ,మహానాడు: జిమ్నాస్టిక్స్ ప్రపంచ కప్‌లో పతకం సాధించిన మొదటి భారతీయ జిమ్నాస్ట్‌గా అరుణా రెడ్డి నిలిచారు.. క్రీడాకారుల వెనుక ఎల్లప్పుడూ స్ఫూర్తి దాయకమైన కథలు ఉంటాయి. 2018లో జరిగిన ప్రపంచ కప్‌లో మహిళల వాల్ట్‌లో కాంస్య పతకాన్ని సాధించి చరిత్ర సృష్టించింది. ఈ అవార్డును సంపాదించేందుకు ఆమె 13 ఏళ్లకు పైగా శిక్షణ తీసుకుంది. హైదరాబాద్‌కు చెందిన ఈ జిమ్నాస్టిక్‌కి కరాటేలో బ్లాక్ బెల్ట్ కూడా ఉంది.



## రేవంత్ రాసుకునే చీకటి చరిత్ర ఇదేనా?

- ఎనిమిది మంది అమాయకుల నిండు ప్రాణాలను పణంగా పెట్టిన పాపం ముఖ్యమంత్రిదే
- కరోనా కన్నా డేంజరెస్ వైరస్ కాంగ్రెస్
- ఎక్స్ వేదికగా సీఎం రేవంత్‌రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫైర్

హైదరాబాద్: కరోనా కన్నా డేంజరెస్ వైరస్ కాంగ్రెస్. ఏడాది క్రితం చెప్పింది. ఇవాళ అక్షరాలా నిజమైంది. అసమర్థ సీఎం ఆర్థిక వృద్ధికి గొయ్యితీసి పాతరేశారు. దేశంలోనే అగ్రభాగాన ఉన్న తెలంగాణను ఆఖరికి పడేశారు. గతేడాది 10 శాతం నమోదైన జీఎస్టీ వసూళ్లు కేవలం ఒకే ఒక్కశాతం వృద్ధికి పడిపోవడం సిగ్గుచేటు. చెత్త నిర్ణయాలతోనే తెలంగాణ ఆర్థికరంగంలో ఈ విధ్వంసం. మతిలేని ముఖ్యమంత్రి ఘోర తప్పిదాల వల్లే ఈ సంక్షోభం.

ప్రభుత్వ పెద్దల కమీషన్లు ఆకాశాన్ని అంటుతుంటే రాష్ట్ర రాబడులు మాత్రం కుప్పకూలడం క్షమించరాని నేరం. కేసిఆర్ పదేళ్ల స్వర్ణయుగాన్ని చెరిపేసి.. ముఖ్యమంత్రి రాసుకునే “చీకటి చరిత్ర” ఇదేనా?

ఎస్ఎల్బీసీ లో సెంటీమీటర్ సొరంగం తవ్వడం కూడా చేతకాని సీఎం, 12 కిలోమీటర్ల టన్నెల్ పూర్తిచేసిన బీఆర్ఎస్ పై నిందలు వేయడం సిగ్గుచేటు. గత 13 నెలలుగా ప్రాజెక్టు పనులను పూర్తిగా పండబెట్టి, తన వైఫల్యాన్ని గత ప్రభుత్వంపైకి నెట్టాలనే నీచానికి దిగడం అత్యంత దుర్మార్గం.

కనీస ప్రణాళిక లేకుండా పనులు మొదలుపెట్టి, నాలుగు రోజులు కాకముందే ఎనిమిది మంది అమాయకుల నిండు ప్రాణాలను ఫణంగా పెట్టిన పాపం ముఖ్యమంత్రిదే. మొత్తం సొరంగం 43.94 కిలోమీటర్లైతే, 2005–2014 వరకున్న గత కాంగ్రెస్ సర్కారు హయాంలో తవ్వింది కేవలం 22.89 కిలోమీటర్లే. సొరంగంలో క్లిష్టమైన పరిస్థితులున్నా, ఏ ప్రమాదం జరగకుండా ఏకంగా 12 కిలోమీటర్ల మేర టన్నెల్ పనులు పూర్తి చేసిన చరిత్ర బీఆర్ఎస్ ప్రభుత్వానిది.

నాటి కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎస్ఎల్బీసీ పనులకు రూ.3300 కోట్లు ఖర్చుచేస్తే, బీఆర్ఎస్ పాలనలో రూ.3900 కోట్ల పనులు పూర్తిచేసిన వాస్తవాన్ని దాచే ప్రయత్నంలో ముఖ్యమంత్రి బొక్కబోర్లా పడ్డారు

గత కాంగ్రెస్ సర్కారుకన్నా రూ.600 కోట్లు ఎక్కువ ఖర్చుచేసిన బీఆర్ఎస్ ప్రభుత్వంపై బురదజల్లడం ఈ ప్రభుత్వ దిగజారుడుతనానికి



నిదర్శనం. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా మూడున్నరేళ్లలోనే 203 కిలోమీటర్ల టన్నెళ్లు తవ్వినా, ఎస్ఎల్బీసీ వంటి దారుణ సంఘటన జరిగిన దాఖలా లేదు. రైతులకు నీళ్లిచ్చే ప్రాజెక్టులు కాకుండా.. గల్లీ నుంచి ఢిల్లీదాకా కమీషన్లిచ్చే ప్రాజెక్టులు చేపట్టి వాటిని అర్ధాంతరంగా గాలికి వదిలేసే నీచ చరిత్ర కాంగ్రెస్ పార్టీదే. చేసిన తప్పును ఒప్పుకోవడం తప్ప ముఖ్యమంత్రి ముందు మరో మార్గం లేదు. ఈ “డ్యామేజ్ డైవర్షన్” కుట్రలు చైతన్యవంతమైన తెలంగాణ గడ్డపై ఎప్పటికీ సాగవు

జనం గుండె చప్పుడు
# మహానాడు
5
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ మంగళవారం 04, మార్చి 2025

## గాదెకు టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు శుభాకాంక్షలు

- ఈ ఎన్నికల్లో టీడీపీగానీ, కూటమిగానీ ఎక్కడా పోటీ చేయలేదు
- ఈ ఫలితాన్ని టీడీపీ, కూటమి ఓటమిగా అభివర్ణించడాన్ని ఖండిస్తున్నా
- ఫేక్ ప్రచారాలతో వాస్తవాలను దాచలేరు



**అమరావతి:** ఉత్తరాంధ్ర టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా విజయం సాధించిన గాదె శ్రీనివాసులు నాయుడుకు తెలుగుదేశం పార్టీ తరపున శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం ఎప్పుడూ కట్టుబడి ఉంది. ఈ క్రమంలో వచ్చిన ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థి గాదె శ్రీనివాసులు విజయం సాధించారు. టీచర్ల సమస్యల పరిష్కారంలో మా కూటమి ప్రభుత్వం అన్నివేళలా సహకరిస్తుందని ఈ సందర్భంగా తెలియ జేస్తున్నా. ఈ ఎన్నికల్లో టీడీపీగానీ, కూటమిగానీ ఎక్కడా పోటీ చేయ లేదు. అయినప్పటికీ ఈ ఫలితాన్ని టీడీపీ, కూటమి ఓటమిగా అభివర్ణించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నా. ఫేక్ ప్రచారాలతో వాస్తవాలను దాచలేరని వైసీపీ నేతలు తెలుసుకోవాల్సిన అవసరం ఇకనైనా ఉంది.

## బాలయోగి ఆశయసాధనకు పునరంకితమవుదాం : మంత్రి లోకేష్



**అమరావతి, మహానాడు:** దేశంలోనే అత్యున్నతమైన లోక్ సభ తొలి దళిత స్పీకర్ గా సేవలందించి దేశ రాజకీయాల్లో తనదైన ముద్రవేసిన కోనసీమ ముద్దుబిడ్డ, టీడీపీ నేత దివంగత జీఎంసీ బాలయోగి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పిస్తున్నాను. బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి అహర్నిశలు కృషిచేసిన మహోన్నత వ్యక్తి బాలయోగి. సామాన్య కుటుంబంలో జన్మించి అత్యున్నతమైన లోక్ సభ స్పీకర్‌గా ఎదిగిన బాలయోగి గారి జీవితం స్ఫూర్తి దాయకం. రాష్ట్రానికి, దేశానికి ఆయన చేసిన సేవలను స్మరించుకుంటూ బాలయోగి ఆశయసాధనకు ప్రతిఒక్కరం పునరంకితమవుదాం అని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## త్వరలోనే మెగా డిఎస్సీ

- అసెంబ్లీలో మంత్రి నారా లోకేష్ వెల్లడి

**అమరావతి, మహానాడు:** రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 16,347 టీచర్ పోస్టుల భర్తీకి త్వరలోనే మెగా డిఎస్సీ ప్రకటిస్తామని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ వెల్లడించారు. వైసీపీ సభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ (సంతనూతలపాడు), ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి (రాజంపేట), రేగం మత్స్యలింగం (అరకు), బి.విరూపాక్షి (ఆలూరు) పంపిన ప్రశ్నకు మంత్రి లోకేష్ శాసన సభలో సమాధానమిచ్చారు. ఇదిలా వుండగా... గత వైసీపీ ప్రభుత్వం అయిదేళ్ల హయాంలో ఒక్క డిఎస్సీ కూడా విడుదల చేయలేదు. గత 30 ఏళ్లలో టీడీపీ ప్రభుత్వాల హయాంలో 13 డిఎస్సీలను నిర్వహించి, 1,80,272 టీచర్ పోస్టులను భర్తీచేశారు. రాష్ట్ర విభజన తర్వాత నవ్యాంధ్రప్రదేశ్‌లో 2014-19 నడుమ చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని టీడీపీ ప్రభుత్వం 2014,18,19లలో మూడు డిఎస్సీల నిర్వహణ ద్వారా 16,701 టీచర్ పోస్టులను భర్తీచేసింది.



## శ్రీలేఖ కుటుంబానికి అండగా ఉంటాం

- మంత్రి లోకేష్

**అమరావతి, మహానాడు:** కర్నూలు జిల్లా సి.బెళగల్ మండలం పోలకల్ జిల్లా పరిషత్ హైస్కూలు ఆవరణలో ఇటీవల దురదష్టవశాత్తు చెట్టు విరిగిపడిన ఘటనలో గాయాలపాలై చికిత్సపొందుతూ ఎనిమిదో తరగతి విద్యార్థిని శ్రీలేఖ(14) మృతి చెందడం నన్ను తీవ్రంగా కలచివేసింది. చిన్నారి శ్రీలేఖ మృతితో ఆమె తల్లిదండ్రులకు కలిగిన నష్టం తీర్చలేనిది. శ్రీలేఖ కుటుంబానికి ప్రభుత్వం అన్నివిధాలా అండగా నిలుస్తుందని రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ సోమవారం ఒక ప్రకటనలో భరోసా ఇచ్చారు.

## వరిగపూడి సెల ప్రాజెక్టును పూర్తి చేయండి

**నరసరావుపేట, మహానాడు:** ఎగువ పల్నాడు, బొల్లాపల్లి తదితర ప్రాంతాలకు ఉపయోగపడే వరిగపూడి సెల ప్రాజెక్టును నిధులు కేటాయించి వెంటనే ప్రారంభించాలని పీడీఎం జిల్లా కార్యదర్శి జి.రామకృష్ణ కోరారు. బొల్లాపల్లి మండలంలో మంచినీరు లేక ప్రజలు అల్లాడుతున్నారని ఆర్డబ్ల్యూఎస్ ద్వారా నీటిని సప్లై చేసేలా చర్యలు తీసుకోవాలని నరసరావుపేట పార్లమెంటు సభ్యుడు లావు శ్రీకృష్ణదేవరాయలు కోరారు. ఈ మేరకు ఎంపీని సోమవారం కలిసినట్టు రామకృష్ణ మీడియాకు తెలిపారు.



ఎంపీ సానుకూలంగా స్పందించారని, ప్రాజెక్టును పూర్తి చేసే బాధ్యత తనదేనని చెప్పారన్నారు. ఈ కార్యక్రమంలో పీడీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వై.వెంకటేశ్వరరావు, నల్లపాటి రామారావు, గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.కోటా నాయక్, బీసీ నాయకులు బాదుగున్నల శ్రీనివాసరావు, సురభి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



**రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన సహచర ఎంపీలు బీద మస్తాన్ రావు, సుభాశిష్ కుంతియాలను శాలువాలతో సత్కరించారు. ఎంపీ రవిచంద్రకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన మస్తాన్ రావు, ఒడిషా నివాసి కుంతియాలు రాజ్యసభ సభలో సహచర సభ్యులు. సోమవారం మధ్యాహ్నం ఎంపీ వద్దిరాజు బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన సందర్భంగా వారిని శాలువాలతో సత్కరించారు.**

# పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

- దశలవారీగా స్కూళ్లలో ప్రహరీల నిర్మాణం
- నాడు-నేడు అక్రమాలపై విచారణ జరిపి చర్యలు
- శాసన సభలో రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్

**అమరావతి, మహానాడు:** రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పూర్తిస్థాయి ప్రహరీల నిర్మాణానికి మూడు వేల కోట్లు అవసరం, ఉపాధి హామీ, మన బడి మన భవిష్యత్తు నిధుల కన్వర్జెన్స్ తో దశలవారీగా ప్రహరీగోడల నిర్మాణం చేపడతామని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ తెలిపారు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రహరీగోడల నిర్మాణం, నాడు-నేడు అక్రమాలు, అసంపూర్తిగా నిలచిపోయిన భవనాలు, కనీస మౌలిక సదుపాయాలు, డ్రగ్స్ నివారణపై శాసనసభ్యులు అదితి గజపతిరాజు(విజయనగరం), మిరియాల శిరీషకుమారి (రంపచోడవరం), బండారు శ్రావణి శ్రీ(శింగనమల), పల్లె సింధూర రెడ్డి(పుట్టపర్తి) అడిగిన ప్రశ్నకు మంత్రి నారా లోకేష్ సమాధానమిస్తూ... ఇటీవల మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ లో పాఠశాలల్లో ఇన్ ఫ్రాస్ట్రక్చర్, అవుట్ కమ్స్ పై స్టార్ రేటింగ్ ఇచ్చాం. కనీస మౌలిక సదుపాయాలు లేని 1,2 స్టార్ రేటింగ్ పాఠశాలలల్లో లీక్ ప్రూఫ్ భవనాలు, బెంచిలు, టాయ్ లెట్లు, మంచినీటి వంటి కనీస మౌలిక సదుపాయాలపై దృష్టిపెట్టాం.

గత ప్రభుత్వం 117 జిఓతో నిరుపేద పిల్లలకు విద్యను దూరం చేసింది. గత ప్రభుత్వ నిర్వాకంతో ప్రభుత్వ స్కూళ్లలో 12 లక్షల మంది విద్యార్థులు తగ్గిపోయారు. 117 జిఓకు ప్రత్యామ్నాయంపై ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయ సంఘాలతో చర్చిస్తున్నాం. నాడు-నేడులో అసంపూర్తిగా మిగిలిపోయిన పనులకు సంబంధించి వివరాలు సేకరించి, వాటిని పూర్తిచేస్తాం. 117 ప్రత్యామ్నయంపై చర్చించిన తర్వాత టీచర్ ట్రాన్స్ ఫర్స్, ఇన్ ఫ్రాస్ట్రక్చర్ బిల్డ్ చేస్తాం. గత ప్రభుత్వం చేపట్టిన నాడు - నేడు పనులపై అనేక ఆరోపణలు వచ్చాయి, 117 జిఓ కారణంగా పనులు ప్రారంభించిన కొన్ని పాఠశాలలు మూతపడ్డాయి. నాడు-నేడు అవతకవకలపై నివేదిక తెప్పించుకుని, సభ్యులతో చర్చించిన తర్వాత చర్యలు తీసుకుంటాం.



రంపచోడవరం నియోజకవర్గంలో 80 పాఠశాలల్లో ఇన్ ఫ్రాస్ట్రక్చర్ అవసరం ఉంది. ఇక్కడ ప్రత్యేక పథకం ద్వారా మౌలిక సదుపాయాలు పూర్తిచేస్తాం. కేజీబీవీలకు సంబంధించి నూరు శాతం ప్రహరీలను ఈ సంవత్సరం డిసెంబర్ లోగా పూర్తిచేస్తాం. రాబోయే మూడు నెలల్లో సీసీ టీవీ, లైటింగ్ ఏర్పాటుచేస్తాం. పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనలో ప్రభుత్వంతోపాటు సభ్యులంతా భాగస్వాములు కావాలి. పాఠశాలలకు స్టార్ రేటింగ్ తోపాటు లెర్నింగ్ ఎక్సలెన్స్ ఇన్ ఆంధ్రప్రదేశ్ (లీప్) ప్రోగ్రామ్ లో సంస్కరణలు తెస్తున్నాం. సభ్యులు వారి నియోజకవర్గాల్లో కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సిఎస్ఆర్) కింద నిధులు సమీకరించుకొని పాఠశాలల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి కృషిచేసి, స్టార్ రేటింగ్ మెరుగు పర్చాలి. అందరూ కలిసికట్టుగా ప్రహరీగోడలు, బేసిక్ ఇన్ ఫ్రా కు చొరవచూపాలి.

రాబోయే అయిదేళ్లలో ప్రభుత్వ స్కూళ్లలో పూర్తిస్థాయి మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి నారా లోకేష్ చెప్పారు. డ్రగ్స్ నివారణకు చేపడుతున్న చర్యలపై లోకేష్ సమాధానమిస్తూ... డ్రగ్స్ వద్దు బ్రో అనే క్యాంపెయిన్ చేపడుతున్నాం. గంజాయి కారణంగా ఒక తరం ఎలా నాశనమవుతుందో తెలియజెప్పి, విద్యార్థుల్లో చైతన్యం కలిగించేందుకు ప్రతిపాఠశాలలో ఈగల్ క్లబ్స్ ఏర్పాటుచేస్తున్నాం. వీటిని రాష్ట్రవ్యాప్తంగా అన్నిపాఠశాలలు, కాలేజిల్లో ఏర్పాటు చేస్తాం. పదో తరగతి, ఇంటర్ పరీక్షల తర్వాత ఈ క్లబ్బులను యాక్టివేట్ చేస్తామని అన్నారు.

# ఇంటి నిర్మాణ పనులు అడ్డుకొని, వైసీపీ నేతల దాడి!

- టీడీపీ గ్రీవెన్స్ బాధితుల ఫిర్యాదు
- అర్జీలు స్వీకరించిన నేతలు గొట్టిముక్కల రఘురామరాజు, మర్రెడ్డి శ్రీనివాసులరెడ్డి

**మంగళగిరి, మహానాడు:** ఇక్కడి తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో సోమవారం రాష్ట్ర భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ కార్పొరేషన్ ఛైర్మన్ గొట్టిముక్కల రఘురామరాజు, రాష్ట్ర అగ్రికల్చరల్ మిషన్ ఛైర్మన్ మర్రెడ్డి శ్రీనివాసులరెడ్డి ల ఆధ్వర్యంలో అర్జీల స్వీకరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులకు, నాయకులకు ఫోన్ చేసి వారి సమస్యలను పరిష్కరించాల్సిందిగా కోరారు. సంబంధిత డిపార్టుమెంట్లకు వారు అర్జీలను ఎండార్స్ చేసి పంపారు.



అనకాపల్లి జిల్లా, రాయవరం మండలం వేమగిరి గ్రామానికి చెందిన సరోజ సొంత కుమారుడే తమ పాలిట కాలయముడిగా తయారయ్యాడని ఆవేదన వ్యక్తం చేశారు. తాము రూ.15 లక్షలు అప్పు చేసి తమ కుమారుడి వివాహం చేశాం. మాకున్న 60 సెంట్ల భూమి అమ్మి అప్పు తీర్చబోతుంటే అడ్డుకుంటూ కొనే వారిపై దాడి చేస్తున్నాడు. స్థానిక ఎస్ ఐ కి తెలిపినప్పటికి ఫలితం లేదు. మా అబ్బాయి నుండి తమకు రక్షణ కల్పించాల్సిందిగా సరోజ గ్రీవెన్స్ లో ఇచ్చిన ఫిర్యాదులో కోరారు.

వైసీపీ ప్రభుత్వ హయాంలో ఆ పార్టీ నాయకులు సోపర్ల హర్షారెడ్డి, సాంబారెడ్డి తదితరులు తన ఇంటి నిర్మాణ పనులకు అడ్డు తగులుతూ భౌతిక దాడులు చేయగా.. పోలీసులకు ఫిర్యాదు చేశాం. నమోదైన క్రిమినల్ కేసులో ఇంతవరకు పోలీసులు ఛార్జిషీట్ దాఖలు చేయలేదు. వెంటనే న్యాయం చేయాలని ఒంగోలు పట్టణానికి చెందిన దావులూరి ఆదెయ్య విజ్ఞప్తి చేశారు.

వైసీపీకి చెందిన వదర్ల శీను అనే వ్యక్తి తమను పలు విధాలుగా హింసిస్తున్నాడు. అతని నుంచి రక్షించాల్సిందిగా పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా కు చెందిన గొండి గుండాలపాలెం గ్రామం కొండాపురం మండలానికి చెందిన పి.చిన్న అనే వ్యక్తి తన ఆవేదన వ్యక్తం చేశారు. తనపై దాడి చేసిన శీనుపై వెంటనే తగు చర్యలు తీసుకోవాలని కోరారు.



తమ సమీప బంధువులు ఆస్తి తగాదా విషయంలో పోలీసులకు ఫిర్యాదు చేశాం. అకారణంగా వారు తమపైకి దాడికి దిగుతున్నారు. ఈ విషయం పోలీసులకు ఫిర్యాదు చేశామని పల్నాడు జిల్లా పిడుగురాళ్ల మండలం జానపాడు గ్రామానికి చెందిన చింతలపల్లి షణ్ముఖేశ్వరి ఫిర్యాదు చేశారు. అయితే, పోలీసులే తమను వేధిస్తున్నారని, తమకు పోలీసుల నుండి రక్షణ కల్పించాలని కోరారు. తమకు చాలా భయంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

పేరేచెర్లకు చెందిన వీఆర్వో తనకు అన్యాయం చేస్తున్నాడంటూ షేక్ ఘన్ సైదా ఫిర్యాదు చేశారు. రీ సర్వేలో భూమి తప్పుగా చూపించాడు, అడిగితే ఇబ్బందులకు గురి చేస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. తనకు న్యాయం చేయాల్సిందిగా కోరారు.

తిరుపతి జిల్లా తిరుపతి పట్టణానికి చెందిన అన్నం రేష్మాకు విదేశీ విద్య పథకం కింద రావాల్సిన మొత్తం గత వైసీపీ ప్రభుత్వం నిలిపివేసిందని, దాన్ని తిరిగి ఇప్పించాలని అర్జీలో వేడుకున్నారు.

సత్యసాయి జిల్లా చెన్నకొత్తపల్లె మండలంలోని ఎస్టీ కాలనీ వాసులు తమకు ప్రత్యేకంగా రేషన్ షాపు మంజూరు చేయాలని కోరారు. రేషన్ పంపిణీ సమయాల్లో రెండు కిలోమీటర్ల వరకు జాతీయ రహదారి వెంబడి వెళ్ళి రేషన్ తెచ్చుకోవాల్సి వస్తోందన్నారు. దీంతో పలు ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. వెంటనే ఎస్టీ కాలనీవాసులకు రేషన్ షాపు మంజూరు చేయాల్సిందిగా సోమవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్‌లో కోరారు.



కుప్పలు తెప్పలుగా అర్జీదారులు కార్యాలయానికి వచ్చి తమ గోడు విన్నవించుకున్నారు. వారికి న్యాయం చేసే దిశగా గొట్టిముక్కల రఘు, మర్రెడ్డి శ్రీనివాసులరెడ్డిలు అధికారుల దృష్టికి వారి సమస్యలను తీసుకెళ్లి పరిష్కరించాలన్నారు.

# ఏపీ వక్ఫ్ ఆస్తులు తెలంగాణ సర్కారు ఆక్రమణ!

- హైదరాబాద్‌లో 3.40 ఎకరాల భూమిని పరిశీలన
- ఆస్తులను పరిరక్షించి, అభివృద్ధి పరుస్తాం
- తద్వారా వక్ఫ్ బోర్డ్ కు ఆదాయాన్ని పెంచుతాం
- ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్ వెల్లడి

**అమరావతి, మహానాడు:** హైదరాబాద్ నగరంలోని బీకే గూడా, ఎస్సార్ నగర్, హిమాయత్ నగర్ లలో గల కర్నూల్ అంజుమన్ - ఏ - ఇస్లామియా కు సంబంధించిన వక్ఫ్ ఆస్తులను ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ పరిశీలించారు. బి.కె గూడా లో గల 3.40 ఎకరాల వక్ఫ్ భూమిని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, రాగ్ పికర్స్ వారు ఆక్రమించారని ఆయన తెలిపారు. ఆక్రమణకు గురైన వక్ఫ్ భూమిని అబ్దుల్ అజీజ్ పరిశీలించారు. పరిశీలన అనంతరం ఆయన మాట్లాడుతూ, హైదరాబాద్ లో ఏపీ వక్ఫ్ బోర్డ్‌కు చెందిన స్థలంలో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ డంపింగ్ యార్డ్ నిర్వహిస్తుందని తెలిపారు. దీనిపై జీహెచ్ఎంసీ అధికారులతో మాట్లాడి త్వరితగతిన ఇక్కడి నుండి డంపింగ్ యార్డ్ ను తరలిస్తామని పేర్కొన్నారు. డంపింగ్ యార్డ్ తరలించిన అనంతరం ఇక్కడ పెద్ద ఎత్తున ఎంతో ప్రతిష్ఠాత్మకంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు.

హిమాయత్ నగర్‌లో గల పాత షాపింగ్ కాంప్లెక్స్ లను నూతనంగా అభివృద్ధిపరిచి సర్వాంగ సుందరంగా తయారు చేస్తామని తద్వారా వక్ఫ్ బోర్డ్‌కు ఆదాయాన్ని పెంచుతామని స్పష్టం చేశారు. వీటికి సంబంధించి తీసుకోవాల్సిన చర్యలను తక్షణమే ప్రారంభించి అందుకు అనుగుణంగా బృహత్తర ప్రణాళిక రూపొందించాలని వక్ఫ్ బోర్డ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అబ్దుల్ ఖాదీర్ కు అబ్దుల్ అజీజ్ సూచించారు.



# తెలంగాణలో బీసీ లెక్కలు తగ్గించే కుట్ర

- ఓబీసీల డిమాండ్ల సాధన లో విద్యార్థులు భాగస్వామ్యం కావాలి
- ఓబీసీ జాతీయ సమాఖ్య ప్రధాన సలహాదారు, మాజీ మంత్రి వి.శ్రీనివాస్ గౌడ్



**హైదరాబాద్:** శంషాబాద్ లోని నోవాటెల్ హోటల్ లో ఆల్ ఇండియా ఓబీసీ స్టూడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మార్చ్ 8వ తేదీన యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌లోని సావిత్రి బాయి పూలే ఆడిటోరియంలో నిర్వహించనున్న ఓబీసీ యూత్ లీడర్ షిప్ సమ్మిట్ -2025 పోస్టర్ ను ఓబీసీ జాతీయ సమాఖ్య ప్రధాన సలహాదారు, మాజీ మంత్రి వి.శ్రీనివాస్ గౌడ్, జాతీయ ఓబీసీ నాయకులు బీపీ మండల్ మనుమడు ప్రొఫెసర్ సూరజ్ యాదవ్ మండల్ , ఉత్తరప్రదేశ్ రాష్ట్ర మాజీ పార్లమెంట్ సభ్యులు శ్యామ్ సింగ్ యాదవ్ , ఒడిషా రాష్ట్ర పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సస్మిట్ పాత్ర, ఆంధ్రప్రదేశ్ పార్లమెంట్ సభ్యులు మస్తాన్ రావు , ఢిల్లీ యూనివర్సిటీ ఓబీసీ నాయకులు ప్రొఫెసర్ సందీప్ కుమార్ , బనారస్ హిందూ యూనివర్సిటీ ఓబీసీ నాయకులు ప్రొఫెసర్ కృష్ణకాంత్, ఆలిండియా ఓబీసీ స్టూడెంట్స్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షులు కిరణ్ , శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు

ఈ సందర్భంగా ఓబీసీ నాయకులు మాట్లాడుతూ, ఓబీసీల డిమాండ్ల సాధనలో విద్యార్థుల పాత్ర ముఖ్యమైనది, ప్రతి ఓబీసీ ఉద్యమంలో విద్యార్థులు భాగస్వాములు, ఉద్యమానికి వెన్నెముకగా ఉండాలన్నారు. ఓబీసీ విద్యార్థులకు విద్యా, ఉద్యోగాల రిజర్వేషన్ లలో జరిగే అన్యాయాలను అవగాహన కల్పించాలి.

జనాభా దామాషా ప్రకారం ఓబీసీలకు చట్ట సభలలో, అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలలో రిజర్వేషన్ల సాధనకు పాటుపడాలి. తెలంగాణలో బీసీల జనాభా ఎంత అనేది ఈ రోజు వరకు కచ్చితమైన లెక్క లేదంటే, కుట్ర పూరితంగా బీసీల జనాభా తక్కువగా చూపించడం జరిగింది అనేది అర్థమవుతుంది. దేశవ్యాప్తంగా జనగణన తో పాటు కులగణన చేసే విధంగా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొని రావాలన్నారు.

జనాభా దామాషా ప్రకారం విద్య, ఉద్యోగం మరియు చట్ట సభలలో రిజర్వేషన్లు కల్పించాలన్నారు. కేంద్రంలో ఓబీసీ మంత్రిత్వ శాఖ ను ఏర్పాటు చేయాలన్నారు. లేకుంటే అన్ని రాష్ట్రాలలో తిరిగి ఓబీసీ ఉద్యమాన్ని మరింత బలోపేతం చేసే విధంగా కార్యాచరణ ప్రకటించాలన్నారు.

ఆలిండియా ఓబీసీ స్టూడెంట్స్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షులు కిరణ్ మాట్లాడుతూ.... బీసీ యువ నేతృత్వ సమ్మిట్ 2025 యువతకు వివిధ రంగాల్లో రాజకీయ, బ్యూరోక్రటిక్, వ్యాపార, అకడమిక్, వృత్తిపర, సాంస్కృతిక రంగాల్లో రాణించేందుకు మార్గనిర్దేశం చేయడానికే ఏర్పాటు చేయబడింది. "రాజకీయ అధికారమే మాస్టర్ కీ" అని డా. బాబాసాహెబ్ అంబేద్కర్ పేర్కొన్నట్లుగా, ఈ సమ్మిట్ యువ ఓబీసీ నాయకులకు రాజకీయ అధికారాన్ని స్వాధీనం చేసుకునే వ్యూహాలు, పరిజ్ఞానం అందిస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు.

06

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 04, మార్చి 2025

# పేదలందరికీ ఇళ్ల పట్టాలు

- ఇప్పటికే 70 వేల దరఖాస్తులు వచ్చాయి
- జగనన్న ఇళ్ల పథకంలో అవకతవకలను నిగ్గు తేలుస్తాం
- శాసన మండలిలో మంత్రి అనగాని సత్యప్రసాద్



**అమరావతి, మహానాడు:** రాష్ట్రంలో అర్హులకు ఇళ్ల పథకం కింద పట్టాలను ఇవ్వనున్నట్టు రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ వెల్లడించారు. ప్రతి పేదవాడికి తినడానికి తిండి, కట్టుకోవడానికి బట్ట, ఉండడానికి ఇళ్లు ఉండాలనేది టీడీపీ విధానమని, అందులో భాగంగానే కూటమి ప్రభుత్వం పేదలకు గ్రామీణ ప్రాంతంలో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు ఇళ్ల స్థలం ఇవ్వాలని నిర్ణయించినట్టు చెప్పారు. గత నెలలో ఇందుకు సంబంధించి జీవో ఇవ్వగా ఇప్పటి వరకు 70,238 మంది దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. దరఖాస్తుదారులెందరో లెక్క తేలిన తర్వాత ప్రభుత్వ భూములు ఉన్న చోట కేటాయింపులు చేస్తామని, ప్రభుత్వ భూములు లేకుంటే ప్రయివేట్ భూములనయినా సేకరించి ఇళ్ల పట్టాలు ఇస్తామని చెప్పారు.

ఈ మేరకు మంత్రి సోమవారం శాసన మండలిలో వైసీపీ ఎమ్మెల్సీలు రాజశేఖర్, హనుమంతురావు తదితరులు అడిగిన ప్రశ్నకు సమాధానమిచ్చారు. గత వైసీపీ ప్రభుత్వం 30 లక్షల పైగా ఇళ్ల పట్టాలు ఇచ్చిందని చెప్పగా దాన్ని మంత్రి అనగాని ఖండించారు. 22 లక్షల పట్టాలు మాత్రమే ఇవ్వగా అందులో ఏడు లక్షల మంది ఆ పట్టాలను రిజిస్ట్రేషన్ చేయించుకోవడానికి ముందుకు రాలేదని, వీరంతా ఎవరని ప్రశ్నించారు. వీరు నిజంగా అర్హులైతే రిజిస్ట్రేషన్ చేయించుకోవడానికి ఎందుకు ముందుకు రాలేదని ప్రశ్నించారు. గత ప్రభుత్వం సెంటు స్థలం మాత్రమే ఇవ్వగా మా ప్రభుత్వం రెండు, మూడు సెంట్ల స్థలం ఇస్తోందన్నారు. అంతేకాక ఇంటి నిర్మాణానికి 4 లక్షల రూపాయల ఆర్థిక సాయాన్ని అందిస్తోందని, గత ప్రభుత్వం కేవలం రెండున్నర లక్షల రూపాయలను మాత్రమే, అది కూడా కేంద్ర ప్రభుత్వం నిధులనే ఇచ్చారని చెప్పారు. జగనన్న ఇళ్ల పథకం పెద్ద కుంభకోణంలా మారిందన్నారు. లబ్ధిదారుల ఎంపికలో పెద్ద ఎత్తున అవకతవకలకు పాల్పడ్డారన్నారు. ధన వంతులు, ఉద్యోగులు, పార్టీ కార్యకర్తలు, అనుయాయులకు ఇళ్ల పట్టాలు పంచి పెట్టారన్నారు. ఇళ్ల పట్టాల కోసం భూముల కొనుగోలు లోనూ పెద్ద ఎత్తున అవకతవకలకు పాల్పడ్డారన్నారు. నివాసయోగ్యం కాని భూములను, శశ్మానాలు, డంపింగ్ యార్డులు పక్కనున్న భూములను, వర్షం వస్తే మునిగిపోయే భూములను రెండింతలు, మూడింతలు అధిక ధరలకు ప్రభుత్వంతో కొనిపించారన్నారు.

మొత్తం 10,500 కోట్ల రూపాయలతో 26 వేల ఎకరాల ప్రయివేట్ భూములను కొనుగోలు చేశారన్నారు. ఇందులో నుండి వేల కోట్ల రూపాయలు వైసీపీ నేతలు, కార్యకర్తల జేబుల్లోకి వెళ్లాయని ఆరోపించారు. అయితే, జగనన్న ఇళ్ల పథకంలో జరిగిన అవకతవకలన్నింటీని నిగ్గు తేలుస్తామని అన్నారు. కానీ, చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం మాత్రం పేదలకు మేలు చేయాలనే లక్ష్యంతోనే అందరికీ ఇళ్ల పథకాన్ని చేపట్టిందని తెలిపారు. అర్హులైన ప్రతి పేద వాడికి ఇంటి పట్టా ఇచ్చి ఇళ్లు కట్టించి ఇచ్చే బాధ్యతను కూటమి ప్రభుత్వం తీసుకుంటుందని మంత్రి అనగాని సత్యప్రసాద్ స్పష్టం చేశారు.

# అతి తక్కువ కాలంలోనే 22,709 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు మంజూరు

- వ్యవసాయ కనెక్షన్లకు, ఉచిత విద్యుత్‌కు రూ.12,400 కోట్ల వ్యయం
- పగటి పూటే రైతులకు 9 గంటల ఉచిత విద్యుత్ సరఫరా
- ఇప్పటి వరకు 69,975 వ్యవసాయ కనెక్షన్ల మంజూరు
- ఇప్పటికే లక్ష పీఎం కుసుమ్ కనెక్షన్లు, కేంద్ర సహకారంతో త్వరలో 2 లక్షలు
- విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్



**అమరావతి, మహానాడు:** రైతు బాగుంటే రాష్ట్రం బాగుంటుందన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచనలకు అనుగుణంగా... అన్నదాతలకు ఎటువంటి ఇబ్బందీ లేకుండా వ్యవసాయ ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేస్తున్నామని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. శాసన సభలో విద్యుత్ శాఖకు సంబంధించి సభ్యులు బత్తుల బలరామకృష్ణ, ఉగ్ర నరసింహారెడ్డి, బండారు సత్యానందరావులు అడిగిన ప్రశ్నలకు మంత్రి గొట్టిపాటి సోమవారం సభలో సమాధానమిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లకు, ఉచిత విద్యుత్ కు ఏడాదికి రూ.12,400 కోట్లకు పైగా వ్యయం చేస్తుందని వివరించారు.

కూటమి ప్రభుత్వం ఏర్పడిన అతి తక్కువ కాలంలోనే 22,709 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఇచ్చామని తెలిపిన మంత్రి గొట్టిపాటి... మొత్తం 69,975 కనెక్షన్లను మంజూరు చేశామని స్పష్టం చేశారు. ఒక్కో వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ కోసం కూటమి ప్రభుత్వం రూ.2.60 లక్షలు ఖర్చు చేస్తున్నట్లు మంత్రి ఈ సందర్భంగా వివరించారు.

డిస్కంల్లో విద్యుత్ ఉపకరణాల ధరలు తేడా ఉండడంపై గౌరవ సభ్యులు మాట్లాడిన విషయంపై మంత్రి గొట్టిపాటి స్పందించారు. వైసీపీ ప్రభుత్వం విద్యుత్ రంగాన్ని సర్వనాశనం చేసిందని మంత్రి విమర్శించారు. స్థంబాలు, ట్రాన్స్ మిషన్ లైన్లను అత్యధిక ధరలకు కొనుగోలు చేయడంతో మూడు డిస్కంల పరిధిలోని ధరల్లో వ్యత్యాసం ఏర్పడిందని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఉపకరణాల కొనుగోలు ధరల్లో మార్పులు లేకుండా స్థిరీకరిస్తున్నట్లు స్పష్టం చేశారు.

పగటి పూటే రైతులకు 9 గంటల నిరంతర ఉచిత విద్యుత్ సరఫరా

పీఎం కుసుమ్ పథకాన్ని వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడంతో... రైతులకు పగటి పూట పూర్తి స్థాయి విద్యుత్ సరఫరాలో కొన్ని ఆటంకాలు ఏర్పడిన విషయాన్ని మంత్రి గొట్టిపాటి సభలో ప్రస్తావించారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో... ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల ప్రకారం పీఎం కుసుమ్ పథకం ద్వారా అతి త్వరలోనే రైతులకు 9 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ ను నిరంతరాయంగా అందించే దిశగా అడుగులు వేస్తున్నట్టు వెల్లడించారు.

రాష్ట్రంలో సుమారు 4.50 లక్షల వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు అవసరం అని అంచనా వేసిన మంత్రి... ఇప్పటికే లక్ష పీఎం కుసుమ్ కనెక్షన్లకు మంజూరయ్యాయని తెలిపారు. మరో రెండు లక్షల కనెక్షన్లకు సంబంధించి కేంద్రం సానుకూలంగా స్పందించిందన్నారు. వీటికి సంబంధించి త్వరలోనే టెండర్ల ప్రక్రియ మొదలు పెడుతున్నామని ఆయన తెలిపారు.

## అల్యూమినియం ట్రాన్స్ ఫార్మర్లతో దొంగతనాలకు అడ్డుకట్ట

రైతులు ఎదుర్కొంటున్న అన్ని సమస్యలనూ పూర్తి స్థాయిలో పరిష్కరించేందుకు కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. లో ఓల్టేజ్ తో పాటు అధిక లోడ్ సమస్యలను పరిష్కరించేందుకు మూడు డిస్కంల పరిధిలో త్వరలోనే 70 సబ్ స్టేషన్లను ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. అదే విధంగా పల్నాడు, ప్రకాశం, బాపట్ల ప్రాంతాల్లో జరుగుతున్న ట్రాన్స్ ఫార్మర్ల దొంగతనాలను నిలువరించడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్టు చెప్పారు.

ట్రాన్స్ ఫార్మర్లలో ఉండే రాగి వైరు కోసమే దొంగతనాలు జరుగుతున్నాయన్నారు. ఇకపై అల్యూమినియం ట్రాన్స్ ఫార్మర్లను వినియోగించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్టు వివరించారు. అదే విధంగా ట్రాన్స్ ఫార్మర్ల దొంగతనాల విషయంలో వెంటనే కేసులు నమోదు అయ్యేలా చూడాలని పోలీస్ సిబ్బందికి సూచించామని మంత్రి గొట్టిపాటి సభకు వివరించారు. రాబోయే వ్యవసాయ సీజన్ సమయానికి రైతులకు విద్యుత్ శాఖ పరంగా ఎటువంటి ఇబ్బందీ లేకుండా పగడ్బందీగా చర్యలు తీసుకుంటున్నట్టు మంత్రి గొట్టిపాటి వివరించారు.



07

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ||మంగళవారం 04, మార్చి 2025||

# మెగా డీఎస్సీ ప్రకటన హర్షణీయం

- డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

**దర్శి, మహానాడు:** గత ఐదేళ్ళు వైసీపీ నిరుద్యోగులను గాలికి వదిలేసింది కూటమి ప్రభుత్వం ఏర్పడి ఎనిమిది నెలల కాలంలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంగా చక చక అడుగులు వేస్తుందని దర్శి నియోజకవర్గం టీడీపీ ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. ఇందులో భాగంగానే సోమవారం అసెంబ్లీలో ఐటీ



శాఖ మాత్యులు నారా లోకేష్ బాబు మెగా డీఎస్సీ త్వరలో ప్రకటిస్తామని చేసిన ప్రకటన నిరుద్యోగులకు ఊరటనిస్తోందన్నారు. నిరుద్యోగ యువతకు లోకేష్ యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు మెగా డీఎస్సీ ని త్వరలో ప్రకటిస్తానని హామీ ఇవ్వడం కూటమి నిజాయితీకి నిదర్శనమన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన ఒక్కొక్క హామీని అమలు చేస్తూ ముందుకు వెళుతుందని లక్ష్మి అన్నారు.

## పీవీ సునీల్ కుమార్ సస్పెన్షన్ ఎత్తివేయాలి

- లేదంటే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన
- కృష్ణా జిల్లా మాల మహానాడు నేత దోవా గోవర్ధన్ హెచ్చరిక



**అవనిగడ్డ, మహానాడు:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి దళితులు అంటే చిన్నచూపని... లేకపోతే డీజీపీ కావలసిన పీవీ సునీల్ కుమార్ ను అకస్మాత్తుగా సస్పెండ్ చేయడం ఏంటని కృష్ణా జిల్లా మాల మహానాడు నేత దోవా గోవర్ధన్ ప్రశ్నించారు. ఈ మేరకు ఆయన సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. పారదర్శక పాలన అందిస్తామని ఒక దళిత ఐపీఎస్ అధికారి సీఐడీ చీఫ్ సునీల్ కుమార్‌ను కక్షపూరితంగా రాష్ట్ర డీజీపీ కాకుండా వ్యవహరించడంలో ఆంతర్యం ఏంటో చెప్పాలని డిమాండ్ చేశారు. ఇది కచ్చితంగా దళితుల అణిచివేతకు నిదర్శనంగా భావిస్తున్నామన్నారు. సునీల్ కుమార్ కు రాష్ట్రవ్యాప్తంగా దళిత సంఘాలు ప్రజలు అండగా ఉంటారని ఇలాంటి చర్యలు వెనక్కి తీసుకోకపోతే వారి వ్యతిరేకత చవిచూడక తప్పదని ఆయన హెచ్చరించారు.

## టీటీడీ సేవలను మరింత మెరుగుపరచాలి

- సీఎంకు ఎంపీ కలిశెట్టి లేఖ

**విజయనగరం, మహానాడు:** దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో ఉన్న తెలుగు ప్రజల కోసం టీటీడీ సేవలు మరింతగా విస్తరించాలని ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడికి ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు ఓ లేఖ రాశారు. ఆ లేఖను 'మహానాడు' పాఠకుల కోసం ఇస్తున్నాం...



విజయనగరం పార్లమెంట్ సభ్యుడు కలిశెట్టి అప్పలనాయుడుకి తెలుగు ప్రజలన్నా, తెలుగు భాషపై ఉన్న మక్కువతో గత ఏడు మాసాలుగా దేశంలోని అధిక సంఖ్యలో తెలుగు ప్రజలు ఎక్కడైతే ఉన్నారో ఆ ప్రాంతాల్ని సందర్శించాం. ఆ ప్రాంతాల ప్రజలు, అక్కడున్న నాయకులు ఎంపీ కి ఇచ్చిన విజ్ఞప్తి మేరకు గత సంవత్సరం అక్టోబర్ 8వ తేదీనముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి దేశంలో ఉన్న తెలుగు ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తి మేర లేఖ రాశా. తిరుమల తిరుపతి దేవస్థానం విశిష్టతను దేశవ్యాప్తంగా తెలియజేసే విధంగా టిటిడి సేవలను మరింత మెరుగుపరిచే విధంగా దేశంలోని తెలుగు ప్రజలు ఎక్కడెక్కడ అయితే ఉన్నారో ఆయా ప్రాంతాల్లో టీటీడీ ఆలయాలను, కల్యాణ మండపాలను నిర్మించాలి. దీని వల్ల టీటీడీ విశిష్టతను దేశమంతటా విస్తరించటమే కాకుండా ఆధ్యాత్మికతను పెంపొం దుతుంది. హిందూ ధర్మ పరి రక్షణలో ముఖ్య పాత్ర పోషిస్తుంది. ఇందులో భాగంగా ప్రభుత్వం టీటీడీ సేవలను దేశవ్యాప్తంగా విస్తరించే పనిగా చేపడుతున్న చర్యల పట్ల హర్షం వ్యక్తం, కృతజ్ఞతలు తెలుపుతున్నాను.

## ఏపీలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల

**అమరావతి, మహానాడు:** ఏపీలో ఐదు ఎమ్మెల్యే కోట ఎమ్మెల్సీ స్థానాలకు నోటిఫికేషన్ విడుదల అయింది. ఈ నెల 10వ తేదీ వరకు నామినేషన్ దాఖలకు అవకాశముంటుంది. 11న నామినేషన్ల పరిశీలన, 13 నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఇచ్చారు. ఈ నెల 20న పోలింగ్ జరగనుండగా అదే రోజు సాయంత్రం కౌంటింగ్ నిర్వహిస్తారు. జంగా కృష్ణమూర్తి, దువ్వారపు రామారావు, బీటీ నాయుడు, అశోక్ బాబు, యనమల రామకృష్ణుడుల పదవి కాలం ఈ నెల 29 తో ముగియనుంది. దీంతో ఐదు ఎమ్మెల్యే కోట ఎమ్మెల్సీ స్థానాలకు సీఈఓ వివేక్ యాదవ్ నోటిఫికేషన్ విడుదల చేశారు. నోటిఫికేషన్ విడుదలైన మరుక్షణమే ఎన్నికల కోడ్ అమలులోకి వస్తుంది. ఇప్పటికే షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసింది.

### నేటి నుంచి నామినేషన్లు స్వీకరణ

కాగా ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా అసెంబ్లీ డిప్యూటి సెక్రటరీ ఆర్ వనితా రాణిని ఎన్నికల కమిషన్ నియమించింది. మరో ఇద్దరు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులను కూడా నియమించింది. ఐదు ఎమ్మెల్సీ స్థానాలకు నామినేషన్లు స్వీకరిస్తారని సీఈఓ వివేక్ యాదవ్ నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు.



రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌తో భేటీ అయిన పిఠాపురం మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు. సోమవారం మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో కుటుంబ సభ్యులతో కలసి పవన్ కళ్యాణ్‌తో చర్చించారు. జనసేనలో చేరేందుకు దొరబాబు ఆసక్తి వ్యక్తం చేయగా అందుకు పవన్ కళ్యాణ్ అంగీకారం తెలిపారు.



తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్‌ని శాసనసభ భవనంలోని ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిసి "శాసనసభలో మూడు దశాబ్దాల ప్రజా వాణి - చెన్నమనేని " పుస్తకాలను అందజేసిన చెన్నూరు శాసనసభ్యులు జి. వివేక్ వెంకటస్వామి , మాజీ పార్లమెంట్ సభ్యులు బి. వినోద్ కుమార్ , మాజీ శాసనసభ్యులు డా.చెన్నమనేని రమేష్ కుటుంబ సభ్యులు.

# వైసీపీ పాలనలో ఏపీలో గంజాయి కంపు!

- 11వేల సాగును 100 ఎకరాలకు నియంత్రించాం
- గంజాయి నిర్మూలనకోసమే ప్రత్యేక 'ఈగల్' విభాగం
- ప్రతి జిల్లాలో ఒకటి చొప్పున 26 నార్కోటిక్ సెల్స్
- 40,088 కేజీల గంజాయి, 564 వాహనాల స్వాధీనం
- గంజాయిపై 1972 టోల్ ఫ్రీ నంబర్ ద్వారా ఫిర్యాదు చేయొచ్చు
- గంజాయి, డ్రగ్స్ అరికట్టడానికి ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరం
- స్కూళ్లు, బహిరంగప్రదేశాలలో సీసీ కెమెరాలతో గట్టి నిఘా
- గంజాయి నిర్మూలనకై పంజాబ్, యూపీ విధానాల అధ్యయనం
- కేంద్ర హెూంమంత్రిత్వ శాఖ నేతృత్వంలో 'నిదాన్' చట్టాల అమలు
- విశాఖ వేదికగా అంతర్గత రాష్ట్రాల సమన్వయ సదస్సు నిర్వహిస్తాం
- అసెంబ్లీలో ఎమ్మెల్యేల ప్రశ్నలకు హెూంమంత్రి వంగలపూడి అనిత సమాధానం

**అమరావతి, మహానాడు:** గత వైసీపీ పాలనలో ఏపీ గంజాయిమయమైందని హెూంమంత్రి వంగలపూడి అనిత విమర్శించారు. వైఎస్ఆర్సీపీ ప్రభుత్వ హయాంలో ఏపీలో పంటల సాగు కన్నా గంజాయి సాగు, రవాణా ఎక్కువ జరిగిందన్నారు. 11 వేల ఎకరాల్లో జరుగుతున్న గంజాయి సాగును కూకటివేళ్లతో పెకిలించి 100 ఎకరాలకు నియంత్రించి నట్టు ఆమె స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 40,088 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకోవడంతో పాటు వాటికి సంబంధించిన 564 వాహనాలను సీజ్ చేసినట్టు తెలిపారు.

గంజాయి సాగు, రవాణా, డ్రగ్స్ నిర్మూలనే ధ్యేయంగా ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రత్యేక 'ఈగల్' వ్యవస్థను ఏర్పాటు చేసిందన్నారు. ఆంధ్రప్రదేశ్ బడ్జెట్ సమావేశాలలో భాగంగా సోమవారం ఎమ్మెల్యేలు రెడ్డప్పగారి మాధవిరెడ్డి, గల్లా మాధవి, తెనాలి శ్రావణ్ కుమార్, పల్లా శ్రీనివాస్ తదితర సభ్యులడిగిన ప్రశ్నలకు హెూంమంత్రి సమాధానమిచ్చారు. గంజాయి, డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్ కోసం కూటమి ప్రభుత్వం చేపడుతున్న చర్యలను ఈ సందర్భంగా వివరించారు.

రాష్ట్రవ్యాప్తంగా ప్రతి జిల్లాలో ఒకటి చొప్పున 26 నార్కోటిక్ సెల్స్ ఏర్పాటు చేస్తున్నట్టు హెూంమంత్రి స్పష్టం చేశారు. ఏపీలోని ఏడు మండలాల్లోని 375 గ్రామాల్లో 20 హాట్ స్పాట్ లను గుర్తించి గంజాయి సాగును అంతమొందించినట్టు తెలిపారు. రికార్డు స్థాయిలో 46 లక్షల గంజాయి మొక్కలను వేళ్లతో సహా తొలగించడమే అందుకు నిదర్శనమన్నారు. గంజాయి సాగుకు



అలవాటుపడిన కుటుంబాలను గుర్తించి వారికి కౌన్సిలింగ్ ఇచ్చి ప్రత్యామ్నాయ పంటలు వేసుకునేలా ప్రోత్సహిస్తున్నట్టు చెప్పారు. ప్రస్తుతం 359 కుటుంబాలు ఇపుడు గంజాయికి బదులు ఇతర పంటలను పండిస్తున్నాయన్నారు. పొరుగు రాష్ట్రాల నుంచి గంజాయి రవాణాను అరికడుతున్నామన్నారు.

### స్కూళ్లలోనూ ఈగల్ కమిటీలు

హెూం, ఈగల్ ఆధ్వర్యంలో అంతర్గత సమన్వయ సమావేశం కోసం స్టేట్ లెవల్ కమిటీ ఏర్పాటుకు ప్రభుత్వం కృషి చేస్తోందని హెూంమంత్రి అనిత తెలిపారు. డ్రై గంజాయి, లిక్విడ్ గంజాయి, గ్లూస్, వైట్నర్ వంటి మత్తు పదార్థాలపై నిఘా పెట్టామన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ చొరవతో స్కూళ్లలోనూ ఈగల్ కమిటీల ఏర్పాటు చేసినట్టు ప్రస్తావించారు. బహిరంగ ప్రదేశాలు, స్కూళ్లలో గంజాయి వాడకం లేకుండా సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు.

ఏపీలో ప్రభుత్వ, ప్రైవేట్ డీ ఎడిక్షన్ సెంటర్లు 44 ఉన్నాయన్నారు. జైళ్లలోనూ డీఎడిక్షన్ సెంటర్ల ఏర్పాటుకు కేంద్ర హెూంశాఖ మార్గనిర్దేశం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. 1972 టోల్ ఫ్రీ నంబర్ ద్వారా ఈగల్ కు గంజాయి, డ్రగ్స్ పై సమాచారం అందించాలన్నారు. స్కూళ్లలో ఈగల్ టీంల ఏర్పాటు, వర్క్ షాప్ ల నిర్వహణ, సమన్వయ బాధ్యతలో ప్రజలు, ప్రతి ఎమ్మెల్యే భాగస్వామ్యం కావాలని హెూంమంత్రి కోరారు. నేరాల నియంత్రణ తగ్గించడానికే గంజాయిపై ఉక్కుపాదం మోపుతున్నట్టు స్పష్టం చేశారు. డ్రోన్ టెక్నాలజీ, ఎడ్రిన్ శాటిలైట్, ప్రత్యామ్నాయాలతో గంజాయి సాగు అరికడుతున్నాం

### గంజాయితో దొరికితే ఇకపై అంతే...

కేంద్ర మంత్రిత్వ శాఖ నిదాన్ పోర్టల్ లో ఉన్న చాలా కఠినమైన నియమ, నిబంధనలను హెూంమంత్రి సభ దృష్టికి తీసుకువచ్చారు. నేషనల్ ఇంటిగ్రేటెడ్ డేటా బేస్ అండ్ అరెస్టెడ్ నార్కోటిక్స్ అఫెండర్స్ (ఎన్ఐడీఏఏఎన్) పోర్టల్ లో ఒకసారి పేరు చేరితే పాస్ పోర్ట్ రాకపోవడం, ఆస్తులన్నీ జప్తు ఖాయమని స్పష్టం చేశారు. ఒక్కసారి గంజాయి కేసులో దొరికితే సమాజం నుంచి మనిషిని వెలివేసినట్లు కఠిన చట్టాలు రూపొందించారన్నారు. గంజాయి ఎంత ప్రమాదకరమో రూపొందించిన చట్టాల ద్వారా ప్రతి పౌరుడు అర్థం చేసుకోవాలన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లోనూ గంజాయిలో పట్టుబడిన గత 25 కేసులలో 20 ఏళ్లకు పైన శిక్షను అమలు చేసిన విషయాన్ని వివరించారు. అనకాపల్లి, విజయనగరం జిల్లాలలోని కేసుల్లో ఆస్తులను సైతం జప్తు చేశారన్నారు. ఎన్డీపీసీ యాక్ట్ చాప్టర్ 5(ఎ) ప్రకారం ఆస్తుల జప్తు చట్టాన్ని అమలు చేస్తున్నట్టు తెలిపారు. గంజాయి ఉత్పత్తి, తయారీ, కొనుగోలు, నిల్వ, ఎగుమతి, దిగుమతి, రవాణా, సాగు, ప్రేరేపించడం, అనుమతించడం అన్నీ నేరమేనని హెూంమంత్రి వెల్లడించారు.

గంజాయి సాగును అరికట్టడంలో పంజాబ్, యూపీ రాష్ట్రాల చర్యలు ఆదర్శంగా ఉన్నాయన్నారు. ఇప్పటికే ఓ టీంను అధ్యయనం కోసం పంజాబ్ పంపుతున్నట్టు హెూంమంత్రి సభలో తెలిపారు. ఏపీ సరిహద్దు రాష్ట్రాల డీజీపీలతో విశాఖ వేదికగా సమన్వయ సదస్సును త్వరలో నిర్వహిస్తున్నట్టు హెూంమంత్రి పేర్కొన్నారు.

హెూంమంత్రి అనిత సమాధానానికి ముందు డ్రగ్స్ వాడకంపై గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గల్లా మాధవి పలు అంశాలను శాసనసభ దృష్టికి తీసుకువచ్చారు. గంజాయి, మాదకద్రవ్యాలు, పెయిన్ కిల్లర్ల రూపంలో దొరుకుతున్న డ్రగ్స్ వాడకం గురించి మరో ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవిరెడ్డి(కడప) స్పందించారు. మెడికల్ షాపులు, కొరియర్ సర్వీసులపై నిఘాపెట్టాలని ఆమె హెూంమంత్రిని కోరారు. గంజాయి సాగును కూటమి ప్రభుత్వం తగ్గించడంపై తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ అభినందించారు.

డ్రగ్స్ రూపం మార్చుకుని సమాజంలోకి వస్తుండడం పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. యూపీ ప్రభుత్వం తరహాలో గంజాయి సాగు, రవాణాను ప్రోత్సహిస్తే ఇల్లు కూలగొట్టాలని మరో ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు(గాజువాక) కోరారు. డబ్బు కోసం సమాజాన్ని పెడదారిన పెడుతున్న గంజాయి కొరియర్లపై కఠిన చట్టాలు అమలు చేయాలన్నారు. వీరందరి ప్రశ్నలు, వారి నియోజకవర్గాల్లో ఎదురవుతున్న ఇబ్బందులపై లేవనెత్తిన అంశాలకు హెూంమంత్రి బదులిచ్చారు.

# విద్యావ్యవస్థలో కొంగొత్త సంస్కరణలకు శ్రీకారం!

- 5 ఏళ్ళలో సర్కారు బడులను నెం.1గా తీర్చిదిద్దుతాం
- ప్రజాప్రతినిధులు భాగస్వామ్యం వహించాలి
- జూన్ నాటికి సంస్కరణలు పూర్తి, అక్కడ నుంచి ఫలితాలపైనే దృష్టి
- వైసీపీ నిర్వాకంతో స్కూళ్లలో 12లక్షల మంది విద్యార్థుల తగ్గుదల
- లెర్నింగ్ ఎక్సలెన్స్, జీవో 117రద్దుపై ఎమ్మెల్యేలతో మంత్రి లోకేష్ సమావేశం

**అమరావతి, మహానాడు:** అభ్యసన ఫలితాలే లక్ష్యంగా పాఠశాల విద్యలో విప్లవాత్మక సంస్కరణలు చేపడుతున్నామని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ చెప్పారు. ఉండవల్లి నివాసంలో ఏపీ మోడల్ ఎడ్యుకేషన్ లో భాగంగా లెర్నింగ్ ఎక్సలెన్స్ ఇన్ ఏపీ (లీప్), జిఓ 117 రద్దు, పాఠశాలల్లో మౌలిక సదుపాయాలపై కూటమి శాసన సభ్యులు, శాసన మండలి సభ్యులు, విద్యాశాఖ ఉన్నతాధికారులతో మంత్రి లోకేష్ మూడు గంటలపాటు సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యావ్యవస్థలో సమూలన ప్రక్షాళన చేసి, దేశంలోనే ఏపీ విద్యావ్యవస్థను నెం.1గా తీర్చిదిద్దాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆశయానికి అనుగుణంగా తాను విద్యాశాఖ మంత్రిగా సంస్కరణలకు శ్రీకారం చుట్టినట్టు చెప్పారు.

విద్య ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమని, తద్వారా విద్యార్థులకు మంచి భవిష్యత్తు అందించవచ్చని తెలిపారు. విద్యావ్యవస్థ కోట్లాదిమంది జీవితాలపై ప్రభావాన్ని చూపుతుం దన్నారు. యువగళం పాదయాత్ర చేస్తున్న సమయంలో జిఓ 117 దుష్ఫలితాల గురించి అనేక మంది నాయకులు తమ దృష్టికి తెచ్చారని తెలిపారు. వైసీపీ ప్రభుత్వ నిర్వాకం కారణంగా గత అయిదేళ్లలో ప్రభుత్వ పాఠశాలల్లో 12 లక్షల మంది విద్యార్థులు తగ్గిపోయారని చెప్పారు. వారంతా ప్రైవేటు స్కూళ్లవైపు మళ్లారని తెలిపారు. గత పాలకుల వైఫల్యాన్ని అసర్ నివేదిక తేటతెల్లం చేసిందని చెప్పారు.

### జాతీయ సగటుకంటే క్షీణత

నేషనల్ అఛీవ్ మెంట్ సర్వే (ఎన్ఏఎస్) నివేదిక ప్రకారం జాతీయ సగటుతో పోలిస్తే ఆంధ్రప్రదేశ్ అన్ని తరగతుల్లోనూ గణనీయమైన అభ్యాస అంతరాన్ని ఎదుర్కొంటుంది. మూడో తరగతి విద్యార్థులు లాంగ్వేజెస్‌లో 57% మంది విద్యార్థులు, గణితంలో 54% మంది విద్యార్థులు మాత్రమే అంచనా ప్రమాణాలను చేరు కుంటున్నారు. ఇది జాతీయ సగటు కంటే 5% నుంచి 8% తక్కువ. పై తరగతుల్లో ఈ అంతరం మరింత ఎక్కువగా ఉంది. రాష్ట్రంలోని 70% జిల్లాలు జాతీయ సగటు కంటే తక్కువ పనితీరు కనబరుస్తున్నాయి.



అసర్ - 2024 నివేదిక రాష్ట్రంలో ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ (ఎఫ్ఎల్ఎన్) నైపుణ్యాల్లో క్షీణతను తెలియజేస్తోంది. ఆ నివేదిక ఎఫ్ఎల్ఎన్ నైపుణ్యాలలో క్షీణతను తెలుపుతుందన్నారు. 8వ తరగతి విద్యార్థుల్లో 55% మంది విద్యార్థులు కనీసం భాగహారం చేయలేకపోతున్నారు. 10వ తరగతిలో గ్రేడ్-3 విద్యార్థుల్లో 9 మందికి ప్రాథమిక సంఖ్యా నైపుణ్యాలు కూడా లేవు. పెర్ఫార్మెన్స్ గ్రేడింగ్ ఇండెక్స్ (పీజీఐ) 2021-22 నివేదిక ప్రకారం ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ విద్యా శిక్షణ డొమైన్‌లో 60 పాయింట్లు సాధించింది. ఇది పెద్ద రాష్ట్రాల సగటు 66 కంటే తక్కువ . క్లాస్ రూమ్ లలో నాణ్యత మెరుగుపరచడానికి ఉపాధ్యాయ శిక్షణ కార్యక్రమాల్లో పెట్టుబడి పెట్టవలసిన అవసరాన్ని ఈ గణాంకాలు సూచిస్తున్నాయి.

### గత ప్రభుత్వ పొరపాటును సరిదిద్దేందుకే జీవో 117రద్దు

గత ప్రభుత్వం చేసిన పొరపాటును సరిదిద్దేందుకు జీవో 117ను రద్దుచేసి, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నాం. పాఠశాల విద్యలో ఫీజు రీయింబర్స్ మెంట్, స్కూల్ బ్యాగ్స్, గుడ్లు, చిక్కీలకు రూ.4,300 కోట్లకు పైగా బకాయిలు పెట్టారు. ఎటువంటి ముందస్తు వ్యూహం లేకుండా సీబీఎస్ఈ, ఐబీల పేరుతో హడావుడి చేశారు. సీబీఎస్ఈ విధానం ప్రవేశపెట్టిన పాఠశాలల విద్యార్థులకు మాక్ టెస్ట్ నిర్వహిస్తే 90 శాతం మంది విద్యార్థులు ఫెయిలయ్యారు. ఐబీ నివేదిక పేరుతోనే 5 కోట్లు దుర్వినియోగం చేశారు. పిల్లల భవిష్యత్తుతో కూడుకున్న అంశమైనందున ప్రజాప్రతినిధులంతా పాఠ శాలలపై దృష్టి పెట్టాలి. ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అందరం కలిసికట్టుగా పనిచేస్తేనే సంస్కరణల అమలు సాధ్యమవుతుంది. అంతిమంగా ప్రభుత్వ విద్యను బలోపేతం చేసి ఫలితాలను సాధించాలి. విలువలతో కూడిన విద్యాబోధన జరగాలి.

### టీచర్లను విదేశాలకు పంపుతాం

అంతర్జాతీయంగా వస్తున్న మార్పులపై అధ్యయనం చేసేందుకు ఎంపిక చేసిన ఉపాధ్యాయులను పోలాండ్ వంటి ఇతర దేశాలకు పంపిస్తాం. దేశంలోనే అత్యున్నత ప్రమాణాలతో నియోజకవర్గానికి ఒక మోడల్ స్కూల్ ఏర్పాటు లక్ష్యంగా పనిచేస్తాం. పాసివ్ లెర్నింగ్ నుంచి యాక్టివ్ లెర్నింగ్ కు మారాలి. రాబోయే అయిదేళ్లలో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో కంప్యూటర్ ల్యాబ్స్, బెంచిలు, మంచినీరు, టాయ్ లెట్లు వంటివి పూర్తిస్థాయిలో ఏర్పాటుచేస్తాం. ప్రభుత్వ నిధులతో పాటు శాసన సభ్యులు నియోజకవర్గ స్థాయిలో కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ నిధులను సమీకరించి స్కూళ్లలో సౌకర్యాల మెరుగుదలకు కృషిచేయాలి.

కేవలం అకడమిక్ అంశాలపైనే గాక విద్యేతర అంశాలపై కూడా దృష్టిపెట్టాలి. స్కూలు స్థాయి నుంచి కళాశాల స్థాయి వరకు స్పోర్ట్స్ లీగ్ లు, సైన్స్ ఫేర్ లు నిర్వహిస్తాం. స్కూళ్లలో ఎన్ సిసి, ఎన్ఎస్ఎస్, రెడ్ క్రాస్ సేవలు వంటి వాటిలో విద్యార్థులను భాగస్వాములను చేస్తాం. గంజాయి, డ్రగ్స్ నివారణకు డ్రగ్స్ వద్దు బ్రో పేరుతో పెద్దఎత్తున ప్రచార కార్యక్రమాలు, ఈగల్ క్లబ్బులు ఏర్పాటుచేస్తున్నాం. ప్రతి కుటుంబానికి విద్య, వైద్యం అందించాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యం.

జూన్ నాటికి సంస్కరణలు పూర్తిచేసి, ఆ తర్వాత రాబోయే నాలుగేళ్లు లెర్నింగ్ అవుట్ కమ్స్ పైనే దృష్టిసారిస్తామని మంత్రి లోకేష్ పేర్కొన్నారు. జిఓ 117 కారణంగా జరిగిన నష్టాలు, ప్రత్యామ్నాయ ముసాయిదాను పాఠశాల విద్య కార్యదర్శి కోన శశిధర్, కమిషనర్ విజయరామరాజు ప్రజాప్రతినిధులకు వివరించి, వారి అభిప్రాయాలను తీసుకున్నారు. సమావేశంలో ఇంటర్మీడియట్ విద్య డైరక్టర్ కృతికా శుక్లా, సర్వశిక్ష స్టేట్ ప్రాజెక్ట్ డైరక్టర్ బి.శ్రీనివాసరావు, స్కిల్ డెవలప్ మెంట్ ఎండి గణేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# 'పోతుగంటి' సేవలు అజరామరం

- నందమూరి అభిమాని పసుపు సైనికుడి రుణం తీర్చుకున్న ఎన్టీఆర్ తనయుడు రామకృష్ణ

**కడప, మహానాడు:** ప్రతి ఒక్కరూ రాజకీయాల్లో ఉన్నతస్థాయికి చేరుకోవటమే లక్ష్యంగా పనిచేస్తారని, అయితే, పోతుగంటి పీరయ్య మాత్రం పార్టీ అధిష్ఠానం ఆదేశాలే శిరోధార్యంగా.. పరమావధిగా పనిచేశారని, ఏనాడు పార్టీ పదవులు, రాజకీయ పదవుల కోసం పాకులాడలేదని, ప్రజాక్షేమం, ప్రజాసమస్యల పరిష్కారమే అజెండాగా తుదిశ్వాస విడిచే వరకు పార్టీకి పోతుగంటి పీరయ్య అందించిన సేవలు వెలకట్టలేనివని, శ్లాఘనీయమని దివంగత సీఎం, టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షుడు నందమూరి తారక రామారావు తనయుడు నందమూరి రామకృష్ణ కొనియాడారు. ఎన్టీఆర్ కుటుంబానికి అత్యంత సన్నిహితుడు, కుటుంబసభ్యుడిగా మెలగిన కడపకు చెందిన టీడీపీ నాయకుడు, మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం మాజీ కౌన్సిల్ మెంబర్ పోతుగంటి పీరయ్య మృతి చెందారు. ఈ మేరకు సోమవారం పీరయ్య కుటుంబసభ్యులు అంత్యక్రియలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎన్టీఆర్ తనయుడు నందమూరి రామకృష్ణ, గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి తదితరులు పాల్గొని పీరయ్య మృతదేహానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా పీరయ్య మృతదేహాన్ని చూసి రామకృష్ణ కన్నీటిపర్యంతమయ్యారు.

పీరయ్య పాడి మోసి పార్టీ కార్యకర్తలకు తమ నందమూరి కుటుంబం ఎప్పుడూ అండగా, భరోసాగా నిలుస్తుందని నిరూపించారు. అనంతరం నందమూరి రామకృష్ణ, మాట్లాడుతూ.. పార్టీ కార్యకర్త స్థాయి నుంచి పార్టీలో రాష్ట్ర స్థాయికి చేరిన పీరయ్య సేవలను, నందమూరి, నారా కుటుంబాలతోపాటు వ్యక్తిగతంగా వారికున్న స్నేహబంధాన్ని, ఆత్మీయతను గుర్తు చేసుకుని తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. పీరయ్య ఆకస్మిక మరణం తమను ఎంతగానో బాధించిందన్నారు. పార్టీ సుశిక్షితుడైన కార్యకర్తను



కోల్పోయిందని, పీరయ్య పార్టీకి అందించిన సేవలు వెలకట్టలేనివని, తీరనివని, మా అందరి హృదయాల్లో పీరయ్య చెరగని ముద్రవేశారన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు లింగారెడ్డి అమీర్ బాబు, పాలిశెట్టి హరి ప్రసాద్, సింగారెడ్డి గోవర్ధన్ రెడ్డి, యాదగిరి రాంప్రసాద్, జనసేన నాయకులు సుంకర శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

08

డిజిటల్ న్యూస్ పేపర్ ||మంగళవారం 04, మార్చి 2025||


# విద్యా విధానంలో సమూల మార్పులు రావాలి

◆ **అసెంబ్లీలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి**



**అమరావతి, మహానాడు:** ఒత్తిడి లేని విద్యని విద్యార్థులకు అందించడానికి మనమందరం కృషి చేయాలని గుంటూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి కోరారు. సోమవారం బడ్జెట్ సమావేశాలకు హాజరయిన ఎమ్మెల్యే "జీరో అవర్"లో విద్యావ్యవస్థలో మార్పులపై కొన్ని సూచనలను ఎమ్మెల్యే సభా దృష్టికి తీసుకొని వచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో అత్యధిక విధ్యా సంస్థలు ఉన్నాయి.

ఈ పోటీ ప్రపంచంలో విద్యార్థులు తీవ్ర ఒత్తిడికి లోనవుతున్నారు. విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు వంటివి నిర్వహిస్తూ ఉంటే, వారు కూడా మానసిక ఉల్లాసాన్ని పొందుతారు. ఈ దృష్ట్యా పాఠశాల అనుమతులు ఇచ్చేటప్పుడు, వారు క్రీడా మైదానాన్ని కూడా ఏర్పాటు చేయాలని సూచించే అనుమతులు ఇవ్వాలని విద్యశాఖ మంత్రి నారా లోకేష్‌ని ఈ సభలో కోరుతున్నానన్నారు.



## నూతన పరిశ్రమలు తీసుకువచ్చేందుకు కృషి చేస్తా...

◆ **ఆటోనగర్ ఇండస్ట్రీయలిస్ట్స్ తో ఎంపీ కేశినేని**

**విజయవాడ, మహానాడు:** ఆటో మొబైల్ రంగంలో నూతన పరిశ్రమలకు స్థాపించటానికి కావాల్సిన సదుపాయాలు, ప్రభుత్వం అందించాల్సిన సహాయ సహకారాలు, కొనసాగుతున్న పరిశ్రమలకు అందించాల్సిన చేయూత గురించి ఆటోమొబైల్ ఇండస్ట్రీ పారిశ్రామికవేత్తలు ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) తో చర్చించారు.

ఎ.పి.ఎమ్.ఎస్.ఎమ్.ఈ ఇండస్ట్రీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆటోనగర్ లోని ఆటోమొబైల్ పారిశ్రామిక వేత్తలతోపాటు ఇతర పారిశ్రామికవేత్తలు సోమవారం ఎంపి ను కలిసి ఆటోమొబైల్ ఇండస్ట్రీ లో ని పరిశ్రమలు ఎదుర్కొంటున్న సమస్యలు వారి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) మాట్లాడుతూ ఆటోనగర్ లో ఆటో మొబైల్ ఇండస్ట్రీ ను అభివృద్ధి చేసేందుకు నూతన పరిశ్రమలు తీసుకురావటానికి ప్రయత్నిస్తున్నట్టు తెలిపారు. నూతన పరిశ్రమలను స్థాపించాలనుకునే పారిశ్రామికవేత్తలకు ఎలాంటి సదుపాయాలు, ప్రభుత్వం నుంచి కోరుతున్న సహకారం గురించి ముఖ్యమంత్రి తోపాటు విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకువెళ్లటంతో పాటు స్వయంగా తీసుకువెళతానని మాట ఇచ్చారు. ఆటోనగర్ లోని జి.వో నెంబర్ 5, 6 వల్ల ఎదుర్కొంటున్న ఇబ్బందులు పారిశ్రామిక వేత్తలు ఎంపి వద్ద ప్రస్తావించగా, సెక్రటరీలో రాష్ట్ర పరిశ్రమల శాఖ సెక్రటరీను కలిసే ఏర్పాట్లు ఎంపీ చేశారు.

ఈ కార్యక్రమంలో ఎ.పి.ఎమ్.ఎస్.ఎమ్.ఈ ఇండస్ట్రీస్ అసోసియేషన్ గౌరవ ప్రెసిండెంట్ బాయన వెంకట రావు, ప్రెసిడెంట్ దోనేపూడి దుర్గాప్రసాద్, జనరల్ సెక్రటరీ ఎమ్. రామచంద్రరావు, జె.ఆర్.డి టాటా ఇండస్ట్రీస్ ఎస్టేట్ సోసైటీ చైర్మన్ వినోద్ బాబు, విజయవాడ ఇండస్ట్రీయల్ ఎస్టేట్ మ్యానుఫ్యాక్చరింగ్ అసోసియేషన్ సెక్రటరీ టి.నాగేశ్వరరావు, పారిశ్రామిక వేత్తలు జి. సాంబశివరావు, రవి కుమార్ , టి.పార్థసారథి, జి.శ్రీనివాస్, సత్యానారాయణ, రామకృష్ణ, అమరనాథ్ మంగం, చిరంజీవి , శ్రీరామ్, రామ కుమార్ , కె.విశ్వప్రసాద్ , టిడిపి రాష్ట్ర నాయకులు మాదిగాని గురునాథం, ఎమ్.ఎస్.ఎమ్.ఈ ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్ డాక్టర్ సంకె విశ్వనాథం, మాజీ కార్పొరేటర్ కాకు మల్లికార్జున యాదవ్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## స్థిరాస్తి రంగ అభివృద్ధికి ప్రభుత్వ సంస్కరణలు

◆ **నారెడ్కో**

**విజయవాడ, మహానాడు:** పట్టణాభివృద్ధి, రెవెన్యూ ప్రక్రియలను సులభతరం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంస్కరణలను నారెడ్కో ఆంధ్ర ప్రదేశ్ శాఖ స్వాగతించింది. వ్యాపార సామర్థ్యాన్ని పెంపొందించడానికి, వేగవంతమైన అనుమతులు, నియంత్రణ పద్ధతులలో పారదర్శకతను సాధించడానికి ఈ విధానపరమైన మార్పులు దోహదపడతాయని విశ్వాసం వ్యక్తం చేసింది. విజయవాడలోని మాలక్ష్మి ఛాంబర్స్‌లో సంస్కరణల ప్రభావం గురించి నారెడ్కో ప్రతినిధులు మీడియాకు వివరించారు.

నారెడ్కో రాష్ట్ర అధ్యక్షుడు గద్దే చక్రధర్ మాట్లాడుతూ రహదారి కనీస వెడల్పును 40 అడుగుల నుంచి 30 అడుగులకు తగ్గించడం వల్ల అనధికారిక లేఅవుట్ల నియంత్రణ సాధ్యమవుతుందన్నారు. ఖచ్చితంగా మెరుగైన ప్రణాళికకు దోహదపడుతుందన్నారు. ప్రత్యేక




పార్కింగ్ ను అనుమతిస్తూ ఆమోదం తెలపడం భవన నిర్మాతలకు ఆర్థిక భారం తగ్గుతుందని ప్రశంసించారు. అనుమతులను వేగవంతం చేసి, అధికార యంత్రాంగంలో జాప్యాన్ని తగ్గించేందుకు డీపీఎంఎస్ సాఫ్ట్‌వేర్‌ను ఆధునీకరించడం మంచి అంశమని చక్రధర్ అభిప్రాయపడ్డారు. అంతేకాకుండా, రోడ్డు వెడల్పుకు సంబంధించిన భూమి కోల్పోయిన ప్రదేశంలోనే టిడిఆర్ (ట్రాన్స్‌ఫరబుల్ డెవలప్మెంట్ రైట్స్) ఉపయోగించేందుకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం స్థిరాస్తి రంగ భవిష్యత్తుకు ఉఫయిక్తమన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో నివాస ప్రాపర్టీలు, లేఔట్ ప్లాట్లలో పెట్టుబడి పెట్టడానికి ప్రస్తుతం అత్యుత్తమ సమయమన్న చక్రధర్, రాష్ట్ర ప్రభుత్వ దూరదృష్టి కలిగిన అభివృద్ధి విధానాలు మరియు కార్యక్రమాలతో, రియల్ ఎస్టేట్ రంగం గణనీయమైన వృద్ధిని సాధించేందుకు సిద్ధంగా ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో, రాష్ట్రం అపూర్వమైన అభివృద్ధిని చూస్తోందని, ఇది పెట్టుబడిదారులు, గృహ కొనుగోలుదారుల కోసం ఆకర్షణీయమైన గమ్యస్థానంగా మారుతోందని వివరించారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి గాథలో భాగస్వామ్యం కావడానికి వచ్చిన అవకాశాన్ని కోల్పోరాదని చెప్పారు.

రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ కిరణ్ మాట్లాడుతూ రియల్ ఎస్టేట్ డెవలపర్లకు ప్రయోజనకరమైన విధాన సవరణలను వివరించారు. హై రైజ్ భవనాలకు అంతర్గత స్థల ప్రణాళికకు ఎత్తు పరిమితులను తొలగించడం అత్యావశ్యకమన్నారు. పెద్ద రహదారులకు ఆనుకుని ఉన్న చిన్న స్థలాలకు సంబంధించి సెట్ బ్యాక్ సడలింపులను సమర్థించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీతారామయ్య, అనుమతుల ప్రక్రియల మెరుగుదలకు విభిన్న విభాగాల సమన్వయం అవసరమన్నారు. ఫైర్, రెవెన్యూ, ఎయిర్‌పోర్ట్స్ విభాగాలను ఒకే విండో వ్యవస్థలో సమీకరించడానికి ప్రభుత్వం చేపడుతున్న చర్యలను ప్రశంసించారు. సెంట్రల్ జోన్ అధ్యక్షుడు సందీప్ మండవ రెవెన్యూ రంగానికి సంబంధించిన సమస్యలను ప్రస్తావించారు. భూమి రిజిస్ట్రేషన్ సాఫ్ట్‌వేర్ ఆధునీకరణ, కుటుంబ విభజన డీడ్లపై ఒకే విధమైన ఛార్జీలు అమలు చేయడం వంటి చర్యలను సూచించారు. నాలా చట్టాన్ని రద్దు చేయడం వల్ల ప్రభుత్వానికి రెవెన్యూ నష్టాలు ఉన్నప్పటికీ, ఇది ప్రాజెక్టుల వేగవంతమైన ఆరంభానికి దోహదపడుతుందని పేర్కొన్నారు. పి.వి. కృష్ణ, వంశి తదితరులు సమావేశంలో పాల్గొన్నారు. సంస్కరణలపై వారి మద్దతును వ్యక్తం చేస్తూ పరిశ్రమకు కలిగే ప్రయోజనాలను వివరించారు.

# 2027లో గోదారి పుష్కరాలు

◆ **జూలై 23 నుంచి ఆగస్టు 3 వరకు ఉత్సవాలు**

◆ **మహా కుంభమేళాకు దీటుగా ఈ ఉత్సవాలు జరపాలనేది సీఎం ఆశయం**

◆ **ఇప్పటి నుంచే పక్కా ప్రణాళిక, శాఖల మధ్య సమన్వయంతో ముందుకెళ్లాలని సూచన**

◆ **అసెంబ్లీలో వెల్లడించిన మంత్రి నిమ్మల**



**అమరావతి, మహానాడు:** పంచభూతాలలో ఒకటైన జలాన్ని కూడా దైవ స్వరూపంగా భావించే సంస్కృతి, ఆచారం మనది. అలాంటి జల ప్రవాహాలకు నెలవైన పుణ్య నదులలో పుష్కర స్నానమాచరించడం పరమ పవిత్రమని పురాణాలు చెబుతున్నాయి. 12 రోజులు పాటు జరిగే పుష్కరాల్లో స్నానం ఆచరిస్తే 12 ఏళ్ళపాటు 12 నదుల్లో స్నానం చేసిన పుణ్యఫలం దక్కుతుందనేది నమ్మకమని సోమవారం అసెంబ్లీలో మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. ఇంకా, ఆయన ఏమన్నారంటే.. భారతీయ సంస్కృతిలో గంగానదికి ఎంతో పురాణ ప్రాశస్త్యం ఉంది. భారతదేశంలో గంగా నది తర్వాత అంతటి గొప్ప ప్రాశస్త్యం ఉన్న నది గోదావరి. అందుకనే గోదావరిని దక్షిణ గంగ అని కూడా పిలుస్తారు. గోదావరి నదికి 2027 జూలై 23 నుంచి ఆగస్టు మూడో తేదీ వరకు పుష్కరాలు జరుగనున్నాయి.

రెండేళ్ల వ్యవధి ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి సూచన మేరకు ఇటీవలనే రాజమండ్రిలో పుష్కరాల సన్నాహక సమావేశం జరిపాం. వివిధ అంశాలను చర్చించాం. 2003 లోను 2015 లోనూ గోదావరి పుష్కరాలు నిర్వహించే భాగ్యం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకే దక్కింది. వీటి నిర్వహణలో ఆయనకు అపార అనుభవం ఉంది. అలాగే దేశ స్థాయిలో ఇటీవల జరిగిన ప్రయాగరాజ్ మహా కుంభమేళ అనుభవ పాఠాలు, సమర్ధ నిర్వహణ మనకు ఆలంబన కానున్నాయి.

2015 గోదావరి పుష్కరాల్లో 307 పనులను 117 కోట్లతో చేశాం. 3625 మీటర్ల పొడవున 145 ఘాట్లను గుర్తించాం. అలాగే పశ్చిమగోదావరి జిల్లాలో2,452 మీటర్ల పొడవునా 98 ఘాట్లను గుర్తించాం. ఘాట్ల నిర్మాణం, మరమ్మతులు, వాటర్ మేనేజ్మెంట్, ఇన్ఫ్లో, అవుట్ ఫ్లోలు మాత్రమే ఇరిగేషన్ శాఖ చూస్తుంది. నిర్వహణ పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్ చూస్తుంది. పుష్కరాలకు సంబంధించి ఇరిగేషన్, పంచాయతీరాజ్ శాఖలే కాకుండా హెూమ్, ఎండోమెంట్, పురపాలక శాఖ, ఆర్ అండ్ బి, ఫిషరీస్, పౌరసరఫరాలు, పర్యాటక శాఖలు పాలుపంచుకుంటాయి.

ఈ శాఖలన్నీ తరచూ సమన్వయ సమావేశాలు జరుపుకుంటూ సమర్థంగా, ప్రణాళిక బద్ధంగా ముందుకెళ్లి గోదావరి పుష్కరాలు ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని ముఖ్యమంత్రి సూచించినట్లు మంత్రి నిమ్మల చెప్పారు. అసెంబ్లీ సమావేశంలో సభ్యులు రాజమండ్రి అర్బన్ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు, కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు, తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్‌లు వచ్చే పుష్కరాలకు సంబంధించి అడిగిన ప్రశ్నలకు, చేసిన సూచనలకు మంత్రి నిమ్మల స్పష్టమైన సమాధానాలు ఇచ్చారు.

1.2 కిలోమీటర్లు పొడవున్న కోటిలింగాల రేవు ఘాట్ వంటి పుష్కర పనులు శాశ్వత ప్రాతిపదికన చేయాలని రాజమండ్రి ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు సూచించగా అందుకు మంత్రి అంగీకరించారు. మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు మాట్లాడుతూ గోదావరి పుష్కరాలను రాజమండ్రి కే పరిమితం చేయకుండా కోనసీమ ప్రాంతంలో గోదావరి పాయలు, అనేక దేవాలయాలు ఉన్నందున కోనసీమ కు కూడా విస్తరిస్తే జన సంద్రాన్ని విభజించినట్లు అవుద్దని చేసిన సూచనకు మంత్రి సానుకూలంగా స్పందించారు.

కొవ్వూరు ఎమ్మెల్యే ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ 30 కిలోమీటర్ల గోదావరి తీరం ఉందని.. అందువల్ల పుష్కరాలకు సంబంధించి కొవ్వూరు ప్రాశస్త్యాన్ని గుర్తు చేశారు. కొవ్వూరు గోష్పాద క్షేత్రానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాల్సిన అంశాన్ని ఆయన నొక్కి చెప్పారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని కొవ్వూరు ప్రాంతం వైపు పుష్కర భక్తులకు, యాత్రికులకు ఆర్డబ్ల్యూఎస్ ద్వారా మంచినీటి సదుపాయం పకడ్బందీగా ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే దేవాదాయ శాఖ ద్వారా అనేక దేవాలయాలను ఆధునికరించటం, స్వల్ప మరమ్మతులు చేయటం, రంగులు వేయడం వంటి పనులు ఇప్పటి నుంచే చేసుకుంటే బాగుంటుందని సూచించారు.

తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ పుష్కరదారులన్నీ ఇప్పటి నుంచే మరమ్మతులు చేయాలని సూచించారు. ప్రత్యేకించి తాడేపల్లిగూడెం-రాజమండ్రి (వయా నిడదవోలు) పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని కోరారు.

సభ్యుల సూచనలను ఆయా శాఖల మంత్రుల దృష్టికి, అధికారుల దృష్టికి తీసుకెళ్తానని నిమ్మల హామీ ఇచ్చారు.

# నుడా సమగ్ర అభివృద్ధి కోసం మెరుగైన మాస్టర్ ప్లాన్

◆ **నుడా చైర్మన్ కోటంరెడ్డి వెల్లడి**

**నెల్లూరు, మహానాడు:** వేగంగా అభివృద్ధి చెందుతున్న నెల్లూరు జిల్లాలో కీలక పాత్ర పోషించబోతుందని నెల్లూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో నుడా పరిధిలో పెద్ద ఎత్తున పరిశ్రమలు రాబోతున్నాయని వెల్లడించారు. నుడా మాస్టర్ ప్లాన్‌పై అధికారులతో ఆయన సోమవారం సమావేశం నిర్వహించారు.. గత వైసీపీ ప్రభుత్వం మాస్టర్ ప్లాన్ ను పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నుడా పరిధిలో ఏ ఏ ప్రాంతాలలో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేయాలో మాస్టర్ ప్లాన్ ప్రకారం అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు.

2211 చదరపు కిలోమీటర్లు పరిధిలో నుడా అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని చైర్మన్ కోటంరెడ్డి స్పష్టం చేశారు. మంత్రి పొంగూరు నారాయణ సహకారంతో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామన్నారు. మాస్టర్ ప్లాన్ తయారీకి అవసరమగు గ్రామ పటములు, ప్రభుత్వ భూముల వివరాలను శ్రీయుత సంయుక్త కలెక్టర్ వారి సహకారం తీసుకుంటా మని, జిల్లా అధికారుల అధికారులు సహకారం తో నుడాను రాష్ట్రంలోనే నెంబర్ వన్ స్థానానికి తీసుకు రావడం, భవిష్యత్తు తరాలు చెప్పుకునేలా అభివృద్ధి కార్యక్రమాలు చేయాలన్నదే తన లక్ష్యమన్న కోటంరెడ్డి.. అందుకోసం తాను కూడా



కష్టపడి పని చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ అధికారి హిమబిందు, నుడా సెక్రటరీ పెంచలరెడ్డి, అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.




జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ||మంగళవారం 04, మార్చి 2025 ||







# తిరుపతిలో గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్

మొదటి పేజీ తరువాయి..

ఉత్పత్తిలో ఏపీని ప్రపంచ కేంద్రంగా మార్చాలనే లక్ష్యానికి ఇది తొలి అడుగు అవుతుందన్నారు. రాష్ట్ర ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ (ICE) పాలసీ 2024 కింద 160 గిగా వాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని, క్లీన్ ఎనర్జీలో రూ.10 ట్రిలియన్ పెట్టుబడిని సాధిస్తామనే విశ్వాసం ఉందన్నారు. శిలాజ ఇంధనాలపై ఆంధ్రప్రదేశ్ ఆధార పడటం తగ్గించడానికి, 2070 నాటికి భారత దేశం యొక్క నెట్-జీరో లక్ష్యానికి మద్దతు ఇవ్వడానికి, ముడి చమురు దిగుమతులను తగ్గించడానికి, ఇంధన భద్రత విషయంలో రాష్ట్ర ప్రభుత్వం దృఢ నిశ్చయంతో ఉందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ఈ సందర్భంగా అన్నారు.

'గ్రీన్ ఎనర్జీ ప్లాంట్‌తో హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ జైత్ర యాత్ర మొదలు కావాలని కోరుకుంటున్నాను. ఏపీ రాష్ట్రంలో వాణిజ్యానికి ఉన్న అనుకూల విధానాలు, నైపుణ్యం కలిగిన శ్రామిక శక్తి హీరో ఫ్యూచర్ ఎనర్జీస్‌కు సహకారం అందిస్తాయి.' అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెప్పారు.

### ఎన్నో వనరులు.. వినియోగించుకోండి

విస్తారమైన తీర ప్రాంతం, లోతైన సముద్ర ఓడ రేవులు, బలమైన లాజిస్టిక్స్ నెట్ వర్క్‌తో ఆంధ్రప్రదేశ్.. దేశీయ, ప్రపంచ మార్కెట్ అవసరాలను తీర్చడానికి, గ్రీన్ హైడ్రోజన్ ఎగుమతులకు కేంద్రంగా మారడానికి ఆంధ్రప్రదేశ్ అనువైందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అన్నారు. రూ. వెయ్యి కోట్ల పెట్టుబడితో రెండు వేల మందికి ఉపాధి కల్పించేలా ప్లాంట్ నెలకొల్పడంతో తిరుపతి, చుట్టు పక్కల ప్రాంతాల వారికి ఉపాధి అవకాశాలు మరింత మెరుగుపడతాయని చెప్పారు.

### ప్రాజెక్టుతో ఎన్నో లాభాలు

రూ. వెయ్యి కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేసిన గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్ ద్వారా రెండు వేల మందికి ఉపాధి కలుగుతుంది. ఏడాదికి 25 టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి చేస్తుంది. దీనిని ఏడాదికి 54 టన్నులకు పెంచుకునే అవకాశం ఉంది. ఏడాదికి 206 టన్నుల కార్బన్ డైఆక్సైడ్ ఉద్గారాల తగ్గింపుతో పాటు, వాతావరణం లోకి ఏడాదికి 190 నుచిం 195 టన్నుల ఆక్సిజన్ విడుదల అవుతుంది. మొత్తం మ్మీద 8 శాతం నుంచి 10 శాతం ఉద్గార తగ్గింపు సాధ్యమవుతుంది.

### హీరో ఫ్యూచర్ ఎనర్జీస్

2012లో స్థాపించిన హీరో గ్రూపు పునరుత్పాదక ఇంధన విభాగం హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ పవన, సౌర, హైబ్రిడ్ ఇంధన వనరుల ఉత్పత్తిపై దృష్టి పెట్టి పర్యావరణ పరిరక్షణకు ప్రయత్నిస్తోంది. భారత దేశం, యుకె, ఉక్రెయిన్, వియత్నాం, బంగ్లాదేశ్‌లో 1.9GW సామర్థ్యంతో ప్రాజెక్టు లను నిర్వహిస్తూ రూ. 1,460 కోట్ల వార్షిక ఆదాయం సాధిస్తూ ఈ రంగంలో అవకాశాలను అంది పుచ్చుకుంటోంది. ప్రపంచ క్లీన్ ఎనర్జీ లక్ష్యాలకు అనుగుణంగా, 2030 నాటికి సామర్థ్యాన్ని 30 GWకి పెంచడానికి 20 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టేందుకు సంసిద్ధంగా ఉంది.

### రాక్‌మాన్ ఇండస్ట్రీస్

1960లో స్థాపించిన హీరో గ్రూప్‌లో భాగమైన రాక్మ్యాన్ ఇండస్ట్రీస్ అల్యూమినియం డై-కాస్టింగ్ భాగాలు, అధునాతన కార్బన్ సంబంధిత ఆటో భాగాల తయారీదారు. లుధియానా, హరిద్వార్, చెన్నై, బవాల్, సూరత్, వడోదర, తిరుపతి ప్లాంట్లతో రూ. 2,390 కోట్ల వార్షిక ఆదాయం కలిగి ఉంది. ఏరో స్పేస్, హై-ఎండ్ ఆటోమోటివ్ రంగాల్లోకి ప్రవేశించింది.

ఈ వర్చువల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ ఎండీ, చైర్మన్ రాహుల్ ముంజల్, హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ గ్లోబల్ సీఈవో శ్రీవాత్సన్ అయ్యర్, రాక్‌మాన్ ఇండస్ట్రీస్ ఎండీ ఉజ్వల్ ముంజల్, రాక్‌మాన్ ఇండస్ట్రీస్ సీఈవో కౌసిక్ మన్నా, ఓహ్మియం సీఈవో ఆర్నే బాలంటైన్ పాల్గొన్నారు.

# ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పీఆర్టీయూ అభ్యర్థి గాదె గెలుపు

మొదటి పేజీ తరువాయి..

గెలుపొందారు. మొత్తం 20,791 ఓట్లు పోలవగా, వాటిలో చెల్లినవి 20,135, ఇక చెల్లని ఓట్లు 656గా ఉన్నాయి.

గాదె శ్రీనివాసులు నాయుడుకు మొత్తం 12,035 ఓట్లు పోలైనాయి. గతంలో రెండు పర్యాయాలు టీచర్స్ ఎమ్మెల్సీగా గాదె శ్రీనివాసులు నాయుడు ఎన్నికయిన విషయం తెలిసిందే.

# ఈనెలలోనే మెగా డిఎస్సీ నోటిఫికేషన్ ప్రకటిస్తాం!

మొదటి పేజీ తరువాయి..

ఇచ్చారు. సంస్కరణలు పకడ్బందీగా అమలు చేయగలిగితే వచ్చే ఏడాది నుంచే ఫలితాలు ప్రారంభమవుతాయని చెప్పారు. సంస్కరణలను లాజికల్ గా ముందుకు తీసుకెళ్లాల్సి ఉందని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా విద్యారంగాన్ని ముందుకు తీసుకెళ్తున్నామని, ఇందులో భాగంగా యూనిఫామ్స్, బుక్స్, అకడమిక్ కేలండర్ పై ఎక్కడా పార్టీ ఫ్లేవర్ లేకుండా చేశామని చెప్పారు. శాసనసభ్యుల విజ్ఞప్తిపై పాఠశాలల్లో వార్షికోత్సవాలను నిర్వహిస్తామని చెప్పారు.

### ఎమ్మెల్యేల చొరవ కూడా అవసరం

జిఓ 117 రద్దు నేపథ్యంలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లకు సంబంధించి శాసనసభ్యులు చొరవచూపాల్సి ఉందని మాజీమంత్రి కొణతల రామకృష్ణ చెప్పారు. పాఠశాలల్లో కనీస సంఖ్య ఉండేలా వారు చొరవచూపితే ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యామ్నయ విధానం అమలవు తుందని తెలిపారు. మరో మాజీ మంత్రి బండారు సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ... శివారు గ్రామాలు ఎక్కువగా ఉన్నచోట్ల ట్రాన్స్ పోర్టేషన్ కు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సూచించారు. జనసేన శాసనసభ్యురాలు లోకం మాధవి మాట్లాడుతూ... మోడల్ ప్రైమరీ స్కూలుకు కనీస విద్యార్థుల సంఖ్య 45గా నిర్ణయించాలని కోరారు. కొవ్వూరు ఎమ్మెల్యే వెంకటేశ్వరరావు మాట్లాడుతూ... గురుకుల పాఠశాలల్లో మెరుగైన ఫలితాలు వస్తున్నందున వాటిని పెంచే అంశాన్ని పరిశీలించాలని అన్నారు. కాకినాడ ఎమ్మెల్యే కొండబాబు మాట్లాడుతూ... ప్రభుత్వ స్కూళ్లు, కళాశాలల విద్యార్థులకు ఎంసెట్,ఐఐటి వంటి కోచింగ్ నిర్వహించాలని విజ్ఞప్తిచేశారు. దీనిపై మంత్రి లోకేష్ స్పందిస్తూ ఇప్పటికే ఇంటర్ విద్యార్థులకు ఇన్ పుట్ మెటీరియల్స్ అందజేస్తున్నామని, కోచింగ్ ఇచ్చే అంశాన్ని పరిశీలిస్తామని తెలిపారు. ఆదోని ఎమ్మెల్యే పార్థసారధి మాట్లాడతూ... జిఓ 117పై కలెక్టర్లు, సబ్ కలెక్టర్లతో సమావేశం ఏర్పాటుచేసి, సమన్వయం చేసే బాధ్యత అప్పగించాలని అన్నారు.

### గిరిజన ప్రాంతాల స్కూళ్లపై శ్రద్ధవహించండి

శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ... ప్రభుత్వ స్కూళ్లలో సౌకర్యాలపై బ్రాండింగ్ చేయాలని అన్నారు. విశాఖ ఎమ్మెల్యే గణబాబు మాట్లాడుతూ... కార్పొరేషన్ పరిధిలోని పెద్ద హైస్కూళ్లలో ఇండోర్ స్టేడియం ఏర్పాటు చేయాలని కోరారు. ప్రభుత్వస్కూళ్లలో సీట్లు కావాలని మా వద్దకు రికమండేషన్ లెటర్ల కోసం తల్లిదండ్రులు వచ్చే




పరిస్థితి రావాలని ఆకాంక్షించారు. గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ... డిసిసిబిల్లో ఉన్న సిజిఎఫ్ నిధులను సర్కారీ స్కూళ్లలో మౌలిక సదుపాయాలకోసం వినియోగించాలని సూచించారు. ఎన్ఆర్ఐలు సాయం అందించడానికి ఆన్ లైన్ విధానాన్ని చేపట్టాలని అన్నారు. మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ... గిరిజన ప్రాంతాల్లో స్కూళ్లపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ మాట్లాడుతూ.... గతంలో స్కూలు యూనిఫామ్స్ చాలీచాలని విధంగా క్లాత్ ఇచ్చారని, 3జతలకు సరిపడా ఇచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. వినుకొండ ఎమ్మెల్యే జివి ఆంజనేయులు మాట్లాడుతూ... వైసిపి పాలనలో ప్రభుత్వ స్కూళ్ల ఇమేజ్ పడిపోయిందని తెలిపారు. స్కూళ్లు, కళాశాలల్లో వార్షి కోత్సవాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులు మాట్లాడుతూ.... అదనపు తరగతి గదుల నిర్మా ణానికి కాంప్రెహెన్సివ్ ప్లాన్ అమలుచేసే అంశాన్ని పరిశీలిం చాలన్నారు. ఆముదాల వలస ఎమ్మెల్యే కూన రవికుమార్ మాట్లాడుతూ... సంస్కరణల అమలులో తల్లిదండ్రులను భాగస్వాములను చేయాలని కోరారు.

# కరీంనగర్ కమలానిదే

మొదటి పేజీ తరువాయి..

తన సత్తా చాటారు. విజయం సాధించిన కొము రయ్యను కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, ఎంపి ఈటల రాజేందర్, మాజీ ఎమ్మెల్సీ రామచందర్‌రావు అభి నందించారు.

ముగిసిన మెదక్ నిజామాబాద్ కరీంనగర్ ఆదిలాబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు.

### మొత్తం పోల్ అయిన ఓట్లు 25041

చెల్లుబాటు అయిన ఓట్లు 24144
చెల్లని ఓట్లు 897
గెలుపు కోటా ఓట్లు 12073గా నిర్ధారణ...
బిజెపి అభ్యర్థి మల్కా కొమురయ్య - 12959
వంగ మహేందర్ రెడ్డి - 7182
అశోక్ కుమార్ - 2621
కూర రఘోత్తం రెడ్డి - 428

# పీఆర్‌టీయూ టీఎస్ అభ్యర్థి పింగిలి శ్రీపాల్ రెడ్డి విజయం

మొదటి పేజీ తరువాయి..

అధికార పార్టీ కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి, రేవంత్ రెడ్డి సన్నిహితుడు గాల్‌రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి మూడో స్థానానికే పరిమితమయ్యాడు.

అలుగుబెల్లి నర్సిరెడ్డి రెండో స్థానంలో ఉన్నారు. ఈ టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎమ్మెల్సీ కోదండరామ్‌కు భారీ షాక్ తగిలింది. ఆయన బలపరిచిన పన్నాల గోపాల్‌రెడ్డికి కేవలం 24 ఓట్లు మాత్రమే వచ్చాయి.

### అంతిమంగా టీచర్లే గెలిచారు: శ్రీపాల్ రెడ్డి

ఈ సందర్భంగా పీఆర్టీయూ అభ్యర్థి శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ.. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎవరెన్ని కుట్రలు చేసినప్పటికీ అంతిమంగా టీచర్లే గెలిచారని అన్నారు. తనపై బాధ్యత ఉంచి తమ అమూల్యమైన ఓటువ ఏసి ఎమ్మెల్సీగా విజయం చేకూర్చి పెట్టినందున ఇక నుంచి రానున్న రోజుల్లో పాఠశాల విద్య నుంచి ఉన్నత విద్య వరకు పటిష్టపరిచే విధంగా చర్యలు తీసుకుంటానని తెలిపారు.

# డిజిటల్ అక్షరాస్యత రాష్ట్రంగా మారాలి

మొదటి పేజీ తరువాయి..

ప్రజలందరూ వాట్సాప్ గవర్నెన్స్ సులభంగా ఉపయోగించు కునేలా, ప్రభుత్వం నుంచి ఏ సేవ కావాలన్నా అధికారులు, కార్యలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా కేవలం తమ ఫోనులో వాట్సాప్ ద్వారా తమకు కావాల్సిన సేవలు పొందే అవకాశాన్ని ప్రభుత్వం వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా కల్పిస్తోందన్నారు.

దీనిపై ప్రజల్లో ఇంకా కొంత అవగాహన తక్కువగా ఉందని, ప్రజలందరూ సమర్థవంతంగా వాట్సాప్ గవర్నెన్స్‌ను విరివిగా వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్లందరూ ఈ బాధ్యత తీసుకుని తమ జిల్లాలో ప్రజల్లో వాట్సాప్ గవర్నెన్స్‌ను పెద్ద ఎత్తున ఉపయోగించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. సచివాలయాలు, సచివాలయ సిబ్బంది ద్వారా ఆయా ప్రాంతాల్లో దీని గురించి ప్రజల్లో అవగాహన పెంచే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు.

### వాట్సాప్ ద్వారా అర్జీలు ఇవ్వొచ్చు

వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రజలు కేవలం ప్రభుత్వం నుంచి సేవలు పొందడమే కాదని, ఫిర్యాదులు, అర్జీలు కూడా పెట్టుకోవచ్చని ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఈ సదుపాయం గురించి ప్రజలకు వివరించాలన్నారు. నిరక్షరాస్యులు కేవలం తమ ఫిర్యాదును వాయిస్ ద్వారా కూడా వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రభుత్వానికి తెలిపే సదుపాయాన్ని త్వరలో కల్పించబోతున్నామని తెలిపారు.

పౌరుల్లో డిజిటల్ అక్షరాస్యత పెరిగితే వాట్సాప్ గవర్నెన్స్ ఉపయోగిత కూడా పెరుగుతుందన్నారు. వాట్సాప్‌లో క్యూఆర్ కోడ్ ద్వారా కూడా ప్రజలు వాట్సాప్ గవర్నెన్స్ ఉపయోగించుకునే సదుపాయం కల్పించే చర్యలు కూడా వేగంగా చేపట్టాలని ముఖ్యమంత్రి చెప్పారు. డేటా లేక్ ఏర్పాటు డేటా అనుసంధాన ప్రక్రియ కూడా వేగవంతంగా జరగాల న్నారు. డేటా లేక్ ఏర్పాటు చేయడంలో ప్రపంచ వ్యాప్తంగా అనుసరిస్తున్న అత్యుత్తమ ప్రమాణాలను పాటించాలన్నారు.

### నెలాఖరుకు 350 సేవలు

వాట్సాప్ ద్వారా ప్రస్తుతం 200 రకాలైన సేవలు ప్రజలకు అందిస్తున్నామని ఐటీ మరియు రియల్ టైమ్ గవర్నెన్స్ కార్యదర్శి భాస్కర్ కాటంనేని ముఖ్యమంత్రికి వివరించారు. ఈ నెలాఖరులోపు మరో 150 అదనపు సేవలు కల్పిస్తామని తద్వారా వాట్సాప్ ద్వారా ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సేవలు 350కి చేరుతాయన్నారు. తదుపరి దశలో మొత్తం 500 సేవలు కల్పిస్తామన్నారు. మే నెలలో మొదటి దశ డేటా లేక్



ఏర్పాటు పూర్తి చేస్తామని వివరించారు. అలాగే రాబోయే రోజుల్లో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్సును పెద్ద ఎత్తున ఉపయోగించుకుని ఒన్ స్టేట్ ఒన్ యాప్ విధానంలో ప్రజలకు అన్ని సేవలు కేవలం ఒక ప్లాట్‌ఫాంలో లభించేలా ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు.

### అన్న క్యాంటీన్లలో భోజనం భేష్

అన్నా క్యాంటీన్లలో భోజనం రుచికరంగా ఉందని ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్వహించిన సమీక్ష సమావేశంలో పీపుల్స్ పర్సెప్షన్‌పై సీఎంకు అధికారులు ప్రజెంటేషన్ ఇచ్చారు. అన్న క్యాంటీన్ల నిర్వహణపై 90 శాతం ప్రజలు పూర్తి సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని అధికారులు తెలియజేశారు. అన్న క్యాంటీన్లలో వడ్డిస్తున్న భోజనం రుచికరంగా, నాణ్యత ఎలా ఉంది అని అడిగిన ప్రశ్నకు భోజనం చాలా బాగుందని 94 శాతం మంది ప్రజలు అభిప్రాయపడ్డారు.

అన్న క్యాంటీన్లలో పరిశుభ్రత ఎలా ఉంది అని అడిగిన ప్రశ్నకు 96 శాతం మంది అన్న క్యాంటీన్లు నీట్‌గా ఉన్నాయని అభిప్రాయపడగా, 4 శాతం మంది మాత్రం పరవాలేదు అని అభిప్రాయం వ్యక్తం చేశారు. అలాగే పింఛను పంపిణీపైన కూడా ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారు. పింఛను పంపిణీ చేసే సిబ్బంది ప్రవర్తనపై 82.5 శాతం మంది సంతృప్తి చెందారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ ఎక్కడైతే ప్రజలు అసంతృప్తి ఎక్కువగా వ్యక్తం చేశారో అక్కడ సమస్యలు ఏంటీ అనేది తెలుసుకుని వాటిని పరిష్కరించాలన్నారు.

ఈ సమావేశంలో పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ, వ్యవసాయ శాఖ మంత్రి కె.అచ్చన్నాయుడు, హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత, అటవీశాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్. సీఎం కార్యదర్శులు ముద్దాడ రవిచంద్ర, పీఎస్ ప్రద్యుమ్న, రాజమౌళి, హోంశాఖ ఐటీ సెల్ ఐజీ శ్రీకాంత్, ఐజీ ఈగల్ ఆర్ కె రవికృష్ణ, సీఈఓ వి. కరుణ, ఆర్టీజీఎస్ డిప్యూటీ సీఈఓ ఎం. మాధురి తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణా జలాల్లో తెలంగాణకు న్యాయబద్ధమైన వాటా కేటాయించాలి

మొదటి పేజీ తరువాయి..

తరలించుకుపోయిందన్నారు. ఇక ముందు తమ వాటాకు మించి కృష్ణా నది నీటిని ఏపీ తరలించుకొని పోకుండా చూడాలన్నారు.

కృష్ణా నదిపై ఉన్న ప్రాజెక్టుల నుంచి నీటి విడుదలకు సంబంధించి వెంటనే టెలీ మెట్రీ యంత్రాలు ఏర్పాటు చేయాలని, అవసరమైతే అందుకయ్యే మొత్తాన్ని తామే భరిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రికి తెలియజేశారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి 2022లోనే డీపీఆర్ సమర్పించినా అనుమతుల్లో ఆలస్యం



చేస్తున్నారని జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలియజేశారు. అదే సమయంలో న్యాయస్థానాల పరిధిలోని అప్పర్ భద్రకు మాత్రం అనుమతులు ఇచ్చారన్నారు. సీతారామ ఎత్తిపోతల, సమ్మక్క సాగర్ బ్యారేజీలకు మాత్రం అనుమతులు ఇవ్వలేదన్నారు. ఈ మూడు ప్రాజెక్టులకు కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ), సాంకేతిక సలహా మండలి (టీఏసీ) నుంచి అవసరమైన అనుమతులు ఇప్పించాలని కేంద్ర మంత్రిని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం నిబంధనలకు విరుద్ధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గోదావరి-బనకచర్ల అనుసంధాన పథకానికి రూపకల్పన చేసిందని జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలియజేశారు. ఈ పథకానికి సంబంధించి ఏపీ ప్రభుత్వం కేంద్ర జల సంఘం, గోదావరి నది యాజమాన్య బోర్డు (జీఆర్ఎంబీ), కేఆర్ఎంబీల నుంచి ఎటువంటి అనుమతి పొందలేదన్నారు. గోదావరిపై తాము చేపట్టిన సీతారామ ఎత్తిపోతల, సమ్మక్క సాగర్ ప్రాజెక్టుకు సంబంధించి ఇప్పటి వరకు అనుమతులు ఇవ్వలేదన్నారు.

గోదావరి నదిలో తెలంగాణకు సంబంధించి నికర జలాల వాటాలు తేల్చాలని, గోదావరిపై తెలంగాణ చేపడుతున్న ప్రాజెక్టులకు వెంటనే అనుమతులు ఇవ్వాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. అలా చేయకపోతే ఆయకట్టు స్థిరీకరణ పేరుతో తాము నష్టపోతామని, కృష్ణా డెల్టా ఆయకట్టును చూపి కృష్ణా జలాల్లో తెలంగాణకు నష్టం చేశారని ఆయన గుర్తు చేశారు. ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు సభ్యులుగా ఉన్న అపెక్స్ కౌనిల్స్‌లోనూ ఏపీ గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు ఎటువంటి చర్చ జరగలేదని కేంద్ర మంత్రికి సీఎం వివరించారు.

తెలంగాణ నీటి ప్రయోజనాలు కాపాడుకునే విషయంలో తాము ఏమాత్రం రాజీపడబోమని కేంద్ర మంత్రికి సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. పాలమూరు- రంగారెడ్డి, సీతారామ ఎత్తిపోతల, మోడి కుంట వాగు, చనాఖా కొరటా బ్యారేజీ (డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్), చిన్న కాళేశ్వరం (ముక్తేశ్వర) ఎత్తిపోతల పథకాలకు సత్వర సాగు నీటి ప్రయోజన పథకం (ఏఐబీపీ).. పీఎంఆర్‌పీ 2024 కింద తగిన ఆర్థిక సహాయం అందజేయాలని జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

సాగు నీటి ప్రాజెక్టులకు ఆర్థిక సహాయం అందజేసేందుకు మౌలిక వసతుల అభివృద్ధి కింద 50 సంవత్సరాలు పాటు వడ్డీలేని రుణాలు తెలంగాణకు ఇవ్వాలని కేంద్ర మంత్రిని ముఖ్యమంత్రి అభ్యర్థించారు. ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టుకు సంబంధించి తుమ్మిడిహెట్టి వద్ద ప్రాజెక్టు నిర్మాణం చేపడతామని, ముంపునకు సంబంధించి మహారాష్ట్ర ప్రభుత్వం నుంచి అనుమతులు ఇప్పించాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు.

సమావేశంలో నల్గొండ ఎంపీ రఘువీర్ రెడ్డి, సీఎం కార్యదర్శి మాణిక్ రాజ్, రాష్ట్ర నీటి పారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా, ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, రాష్ట్ర నీటి పారుదల శాఖ ఈఎన్సీ (ఓ అండ్ ఎం) విజయ్ భాస్కర్ రెడ్డి, తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి - ఆర్‌వీయూఎన్‌ఎల్ ఆధ్వర్యంలో

# 3100 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్లు

మొదటి పేజీ తరువాయి..

ఈ మేరకు కీలక ఒప్పందం చేసుకున్నారు. ఈ ఒప్పందం ఒక చరిత్రాత్మక ఘట్టమని, త్వరలోనే ఇది కార్యాచరణలోకి వస్తోందని, సింగరేణి వ్యాపార విస్తరణ, సుస్థిర భవిష్యత్ కోసం ఇది ఎంతగానో దోహదం చేస్తుందని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్కమల్లు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం అపార బొగ్గు నిల్వలతో థర్మల్ విద్యుత్కు నిలయంగా.. రాజస్థాన్ రాష్ట్రం సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రంగా దేశంలో సుస్థిర స్థానాన్ని సంపాదించు కున్నాయన్నారు. పురోగతి పంథాలో సాగుతున్న ఈ రెండు రాష్ట్రాలు తమ భౌగోళిక పరిస్థితులను అవకాశాలుగా మలచు కోవడానికి పరస్పర సహకారంతో ముందుకు రావడంతో దేశ ఇంధన రంగంలో విప్లవాత్మక మైన మార్పునకు శ్రీకారం చుట్టినట్లు అయిం దన్నారు.తెలంగాణ - రాజస్థాన్ రాష్ట్ర విద్యుత్ అవసరాలు తీర్చడంలో ఈ ఒప్పందం కీలకంగా మారనుందన్నారు. ఇరు సంస్థలు జాయింట్ వెంచర్ కంపెనీగా ఏర్పడి 1,600 మెగావాట్ల థర్మల్ విద్యుత్ ను, 1500 మెగావాట్ల సోలార్ విద్యుత్ ను ఉత్పత్తి చేయనున్నాయని, పెరుగుతున్న దేశ విద్యుత్ అవసరాలకు ఈ ఒప్పందం ఎంతో దోహదపడనున్నదని పేర్కొన్నారు. ముఖ్యంగా వినియోగదారులకు చవకైనా విద్యుత్ను అందించగలమన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. నిరంతరాయ విద్యుత్ సరఫరా కోసం ఈ ఒప్పందం ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న రాజస్థాన్ రాష్ట్ర ముఖ్యమంత్రి భజన్ లాల్ శర్మ మాట్లాడుతూ. ఇప్పటివరకు తమ రాష్ట్ర విద్యుత్తు శాఖ కోల్ ఇండియా అనుబంధ సంస్థలతో మాత్రమే ఇటువంటి ఒప్పందాలు చేసుకొందని, ఇప్పుడు దక్షిణాదిలో ఏకైక బొగ్గు ఉత్పత్తి సంస్థగానే కాక థర్మల్, సోలార్ విద్యుత్ రంగాలలో అనుభవం ఉన్న సింగరేణితో ఒప్పందం కుదరడం తమకెంతో సంతోషంగా ఉందన్నారు. సింగరేణికి గల అనుభవం రీత్యా ఒప్పందంలో ప్రతిపాదించిన ప్రాజెక్టులతో పాటు రానున్న కాలంలో మరిన్ని కొత్త ప్రాజెక్టులు కూడా సింగరేణితో కలిసి పని చేయడానికి తమ రాష్ట్ర విద్యుత్ శాఖ సానుకూలంగా ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో రాజస్థాన్ రాష్ట్ర ఇంధన శాఖ అడిషన్ చీఫ్ సెక్రటరీ అలోక్, తెలంగాణ రాష్ట్ర ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, ట్రాన్స్ కో సీఎండీ శ్రీకృష్ణ భాస్కర్, సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్, సింగరేణి డైరెక్టర్ డి.సత్యనారాయణ రావు పాల్గొన్నారు. ఒప్పంద వివరాలు ఈ విధంగా ఉన్నాయి

ఈ ఒప్పందం ప్రకారం 1,600 మెగావాట్ల (2x800మె.వా) థర్మల్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుతోపాటు 1,500 మెగావాట్ల సోలార్ విద్యుత్తు ప్లాంట్లను ఏర్పాటు చేయడానికి ఇరుపక్షాలు అంగీకరించాయి. మొత్తం పెట్టుబడిలో సింగరేణి సంస్థ 74 శాతం వాటాను, రాజస్థాన్ రాష్ట్ర విద్యుత్ ఉత్పాదన్ నిగం లిమిటెడ్ 26 శాతం వాటాను చెల్లించనున్నాయి.

రాజస్థాన్ ప్రభుత్వం తన వాటా కింద చెల్లించాల్సిన 26 శాతం ధనాన్ని సోలార్, మరియు థర్మల్ విద్యుత్ ప్లాంట్లకు అవసరమైన స్థలాలు, మౌలిక సదుపాయాల రూపంలో కాగా, సింగరేణి తన వాటాగా అంగీకరించిన 74 శాతాన్ని ధన రూపంలో చెల్లించనుంది. ప్లాంట్ల ఏర్పాటు చేసేందుకు అవసరమైన స్థలాన్ని అన్ని రకాల అనుమతులతో సింగరేణికి ఆ రాష్ట్ర ప్రభుత్వం అప్పగించనున్నది. ఈ ప్లాంట్ల ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్తు కొనుగోలుకు సంబంధించి డిస్కములతో ఒప్పందాలు (పీపీఏ) తదితర అంశాలను రాజస్థాన్ ప్రభుత్వ విద్యుత్ శాఖ వారు చేపట్టనున్నారు. పరస్పర అవగాహనతో లాభదాయకంగా ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తారు.

### ఒక్కసారిగా మారిపోనున్న సింగరేణి ముఖచిత్రం

సింగరేణి సంస్థ ఇప్పటివరకు కేవలం తెలంగాణ రాష్ట్రం వరకే పరిమితమై తన బొగ్గు ఉత్పత్తి మరియు థర్మల్, సోలార్ రంగాలలో అడుగు పెట్టి విద్యుత్ ను ఉత్పత్తి చేస్తోంది. ప్రస్తుతం 1,200 మెగావాట్ల థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని మంచిర్యాల జిల్లా జైపూర్ వద్ద ఏర్పాటు చేయగా అదే ప్రదేశంలో మరో 800 మెగా వాట్ల థర్మల్ ప్లాంట్ ఏర్పాటు పనులు త్వరలోనే ప్రారంభం కానున్నాయి.

అలాగే ప్రస్తుతం 245.5 మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేస్తున్న సింగరేణి సంస్థ 2026 నాటికి 450 మెగావాట్లకు పైగా సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేసి బొగ్గు సంస్థల్లో నెట్ జీరో కంపెనీగా నిలవాలని ప్రణాళికా బద్ధంగా ముందుకుపోతుంది. వ్యాపార విస్తరణ చర్యలో భాగంగా ఒడిశా రాష్ట్రంలోని నైనీ వద్ద ఏడాదికి కోటి టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసే ప్రాజెక్టును చేపట్టింది. ఇది మరో 30 రోజుల్లో బొగ్గు ఉత్పత్తిని ప్రారంభించనుంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సూచన మేరకు ఇదే ప్రాంతంలో 1,600 మెగావాట్ల థర్మల్ విద్యుత్తు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కూడా నిర్ణయించి ఆ రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రదింపులు కొనసాగిస్తుంది.ఇదిలా ఉండగా ఈరోజు రాజస్థాన్ ప్రభుత్వంతో చేసుకుంటున్న 3,100 మెగావాట్ల విద్యుత్ ఉత్పాదక ప్రాజెక్టుల ఒప్పందం ఒక చరిత్రాత్మక ఘట్టంగా నిలవనుంది.రాష్ట్ర ప్రభుత్వం అంగీకారంతో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు ప్రత్యేక చొరవతో, సింగరేణి సంస్థ చైర్మన్ మరియు ఎండీఎన్.బలరామ్ ఈ ఒప్పందం కోసం గత ఏడాదికాలంగా ప్రత్యేక కృషి చేస్తున్నారు. ఇప్పటికే ఆయన రాజస్థాన్ రాష్ట్రాన్ని సందర్శించి సోలార్ ప్లాంట్లకు అనువైన ప్రదేశాలను అన్వేషించి రావడం జరిగింది. సింగరేణి సంస్థకు పటిష్టమైన ఆర్థిక పునాది మరియు భవిష్యత్తును కల్పించడం కోసం ఈ ఒప్పందం కీలకంగా మారనుంది.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ మంగళవారం 04, మార్చి 2025







## బాబుకు సాయిసాధన చిట్‌ఫండ్స్ బాధితుల గోడు



**అమరావతి:** నర్సరావుపేటలో డిపాజిటర్లను కోట్లాదిరూపాయలకు ముంచేసిన సాయి సాధన చిట్‌ఫండ్ బాధితులు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును రాత్రి ఆయన నివాసం వద్ద కలిశారు. తన కోసం వేచిఉన్న వారిని చూసిన బాబు, కారు ఆపి వారితో మాట్లాడారు. తమకు న్యాయం చేయమని అభ్యర్థించగా, ప్రభుత్వపరంగా అన్ని చర్యలు తీసుకుంటానని ఆయన హామీ ఇచ్చారు. చాలామంది బంగారం అమ్మి డబ్బులు ఇచ్చామని, తమ అల్లుళ్ల నుంచి కూడా డిపాజిట్లు చేయించామని ఆవేదన వ్యక్తం చేశారు. దానితో బాబు స్పందించి ధైర్యం కోల్పోవద్దని, తాను అధికారులతో మాట్లాడతానని హామీ ఇచ్చారు.

## ఆంధ్రాది అన్యాయం

- కృష్ణా బేసిన్ నుంచి ఏపీ ఎక్కువ నీళ్లు తోడుకుంటోంది
- కేంద్రానికి ఫిర్యాదు చేశాం
- మీడియాతో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి



**న్యూఢిల్లీ:** తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ఏపీపై విరుచుకుపడ్డారు. కృష్ణాబేసిన్‌లో ఎక్కువ నీటిని వినియోగించుకుంటున్న ఏపీని అడ్డుకోవాలని కేంద్రమంత్రికి ఫిర్యాదు చేశారు.

కృష్ణా జలాల వినియోగంలో తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం జరుగుతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. కృష్ణా బేసిన్ నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అధిక నీటిని తీసుకుంటోందని ఆయన విమర్శించారు. నీటి తరలింపును అడ్డుకోవాలని తాము కేంద్రాన్ని కోరామని స్పష్టం చేశారు. కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ కార్యాలయం వెలుపల సీఎం రేవంత్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ చేపడుతోన్న బనకచర్లపై తమ అభ్యంతరాన్ని కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌కు తెలియజేశామన్నారు. అయితే ఏపీ నుంచి ఈ బనకచర్ల ప్రాజెక్ట్‌పై తమకు ఎలాంటి డీపీఆర్ రాలేదని మంత్రి వివరించారని చెప్పారని తెలిపారు.

పాలమూరు, రంగారెడ్డి, సమ్మక్క – సారక్క ప్రాజెక్టులకు.. త్వరగా నీటి కేటాయింపులు చేయాలని మంత్రిని కోరినట్లు తెలిపారు.

ఇక తమ ప్రాజెక్టులకు సెంట్రల్ వాటర్ కమిషన్ క్లియరెన్స్ ఇంకా రాలేదని పేర్కొన్నారు. మరోవైపు తెలంగాణలో నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులకు అనుమతులు ఇవ్వాలని కోరామని చెప్పారు.



## ఇది చారిత్రాత్మక తీర్పు

- ఈ తీర్పు టీచర్లకు, మోదీకి అంకితం
- ప్రధాన ప్రతిపక్షం బీజేపీయేనని తేలింది
- ఈ తీర్పు బీజేపీ కార్యకర్తల పోరాటాలకు భరోసా కల్పించింది
- కాంగ్రెస్, బీఆర్ఎస్ కుమ్మక్కైనా బీజేపీని ఓడించేందుకు ప్రత్యర్థులకు సహకరించాయి
- ఆ రెండు పార్టీల చెంప చెళ్లుమనేలా తీర్పు ఇచ్చిన టీచర్లకు హ్యాట్సాఫ్...
- కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో ఇది 3వ విజయం
- తెలంగాణలో త్వరలోనే రామరాజ్యం తథ్యం
- చెల్లని ఓట్లు దురదృష్టకరం
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యలు

**కరీంనగర్:** కరీంనగర్–నిజామాబాద్–ఆదిలాబాద్–మెదక్ నియోజకవర్గ టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి మల్క కొమరయ్యను గెలిపించి ఉపాధ్యాయులు చారిత్రాత్మక తీర్పు ఇచ్చారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీపట్ల నమ్మకంతోనే ఈ తీర్పు వెలువడిందన్నారు. ఈ తీర్పు టీచర్లకు, మోదీకే అంకితమన్నారు.

కరీంనగర్ – నిజామాబాద్–ఆదిలాబాద్–మెదక్ నియోజకవర్గ టీచర్ ఎమ్మెల్సీగా భారీ విజయం సాధించి గెలుపు పత్రాన్ని అందుకున్న మల్క కొమరయ్యను అభినందించేందుకు కరీంనగర్ లోని అంబేద్కర్ స్టేడియం వద్దకు వచ్చిన బండి సంజయ్ ఈ సందర్భంగా మల్క కొమరయ్య, ఎమ్మెల్యే పాయల్ శంకర్, మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, మాజీ మేయర్ సునీల్ రావు, బీజేపీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు క్రిష్ణారెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి జె.సంగప్ప, తపస్ రాష్ట్ర అధ్యక్షులు హనుమంతరావులతో కలిసి మీడియాతో మాట్లాడారు. ఏమన్నారంటే....

చారిత్రాత్మక తీర్పునిచ్చిన ఉపాధ్యాయులందరికీ వందనాలు. ఇది మామూలు విజయం కాదు. 5 వేల 900 ఓట్ల తేడాతో మల్క కొమరయ్య భారీ విజయం సాధించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీపట్ల నమ్మకం, భరోసా ఉంది. దేశవ్యాప్తంగా మేధావి వర్గమంతా మోదీపట్ల నమ్మకంతో ఉన్నారు. ఇటీవల బడ్జెట్ లో ఉద్యోగులకు రూ.12.75 లక్షల దాకా పన్ను మినహాయింపు ఇవ్వడంపట్ల తీర్పు ఇచ్చారు. ఈ తీర్పుతో బీజేపీ కార్యకర్తల్లో ధైర్యం వచ్చింది.

ఆనాడు కేసీఆర్ మూర?త్వపు పాలనకు వ్యతిరేకంగా ఆనాడు టీచర్ ఎమ్మెల్సీగా ఏవీఎన్ రెడ్డిని గెలిపించారు.

317 జీవోపై బీజేపీ కార్యకర్తలు చేసిన పోరాటాలు, లాఠీఛార్జ్ గుర్తుంచుకుని ఈనాడు మల్క కొమరయ్యను గెలిపించారు. తపస్ అంటే చిన్న సంస్థ అని హేళన చేసిన వారందరి చెంప చెళ్లుమన్పించేలా ఈరోజు తీర్పు ఇచ్చారు. ఈ రోజు బీజేపీ కార్యకర్తల, నాయకుల కష్టం



ఫలించింది. వారి పూర్తి సమయాన్ని కొమరయ్య విజయం కోసం కృషి చేశారు. టీచర్ల సమస్యలపై పోరాడే సత్తా బీజేపీకి, కొమరయ్యకే ఉందని భావించి ఈ భారీ విజయం అందించారు.

ఈ విజయం ఉపాధ్యాయులకే అంకితం. మోదీకే అంకితం చేస్తున్నాం.దురదృష్టమేమిటంటే ఎమ్మెల్సీ ఎన్నికల్లో వార్ వన్ సైడ్ ఉందని తెలిసి బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు కుమ్మక్కై బీజేపీ అభ్యర్థి కొమ



రయ్యను ఓడించాలని కుట్రలు చేశారు. ప్రత్యర్థులకు ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరించారు. బీజేపీని ఓడించడమే లక్ష్యంగా పనిచేసినా వారి ఆటలను ఉపాధ్యాయులను సాగదీయలేదు.

కిషన్ రెడ్డి నాయకత్వంలో ఇది మూడో విజయం. ఆయన ఆధ్వర్యంలో 8 మంది ఎమ్మెల్యేలు, 8 మంది ఎంపీలు గెలిచాం. ఈరోజు టీచర్ ఎమ్మెల్సీ గెలిచాం. రేపో ఎల్లుండో ప్రకటించబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాల్లో కూడా బీజేపీ విజయం సాధిస్తుందనే నమ్మకం మాకుంది.

రాబోయే రోజుల్లో రామరాజ్యం వస్తుందనడానికి ఈ ఫలితాలే నిదర్శనం. మేమే ప్రధాన ప్రతిపక్షమని విర్రవీగుతున్న బీఆర్ఎస్ కు చెంప చెళ్లుమనేలా తీర్పు ఇచ్చారు. కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు హ్యాట్సాఫ్.

టీచర్ల సమస్యలపై పోరాడాల్సిన ఉపాధ్యాయ సంఘాలు అధికార పార్టీకి కొమ్ముకాస్తున్న తరుణంలో... తపస్ మాత్రమే టీచర్ల సమస్యలపై పోరాడుతోంది. ఇది గమనించి మద్దతు తెలిపిన ఉపాధ్యాయులకు వందనాలు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను కోరేదొక్కటే. జాతీయవాదంతో ముందుకు సాగుతున్న తపస్ సంఘంలో టీచర్లంతా చేరాలని కోరుతున్నా.

బీసీ కులగణన పేరుతో ఒక వర్గానికే కొమ్ము కాస్తోంది. ఒక వర్గం ఓట్ల కోసం ఆ వర్గ అభ్యర్థిని ఉపసంహరించేలా చేసి మైనారిటీలందరినీ ఏకం చేసి బీజేపీ అభ్యర్థిని ఓడించాలని కాంగ్రెస్ కుట్ర చేసింది. అయినప్పటికీ టీచర్లు సరైన గుణపాఠం చెప్పారు. భారీగా చెల్లని ఓట్లు పోలవడం దురదృష్టకరం. దీనివల్ల సమాజంలో తప్పుడు సంకేతాలు వెళ్లకుండా చూడాల్సిన బాధ్యత మేధావి వర్గంపై ఉంది.

అనంతరం మల్క కొమరయ్య మాట్లాడుతూ.... బీజేపీ కార్యకర్తలు క్రుషి, తపస్ సహకారంవల్లే నేను ఎమ్మెల్సీగా గెలిచాను. నాపై నమ్మకం ఉంచి ఓటేసిన ఉపాధ్యాయులందరికీ ధన్యవాదాలు. 317 జీవోసహా ఉపాధ్యాయ సమస్యల పరిష్కారమే నా ముందున్న ప్రధాన ఎజెండా. నా గెలుపుకు సహకరించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ తోపాటు నాయకులందరికీ వందనాలు.

## దేశ ప్రజలు ససన్ గిర్ నేషనల్ పార్క్‌ను సందర్శించండి

### - ప్రధానమంత్రి నరేంద్ర మోడీ

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ససన్ గిర్ నేషనల్ పార్క్‌ను సందర్శించారు, దేశ ప్రజలుకు ఈ పార్క్‌ను సందర్శించాలని పిలుపునిచ్చారు. గిర్ జాతీయ ఉద్యానవనం మరియు వన్యప్రాణుల అభయారణ్యం , దీనిని ససన్ గిర్ అని కూడా పిలుస్తారు , ఇది భారతదేశంలోని గుజరాత్‌లోని తలాలా గిర్ సమీపంలో ఉన్న ఒక అడవి, జాతీయ ఉద్యానవనం మరియు వన్యప్రాణుల అభయారణ్యం .

ఇది సోమనాథ్‌కు ఈశాన్యంగా 43 కిమీ (27 మైళ్ళు) , జునాగఢ్‌కు ఆగ్నేయంగా 65 కిమీ (40 మైళ్ళు) మరియు అమ్రేలికి నైరుతిగా 60 కిమీ (37 మైళ్ళు) దూరంలో ఉంది. ఇది 1965లో పూర్వపు జునాగఢ్ నవాబ్ యొక్క ప్రైవేట్ వేట ప్రాంతంలో స్థాపించబడింది , దీని మొత్తం వైశాల్యం 1,410.30 కిమీ 2 (544.52 చదరపు మైళ్ళు), దీనిలో 258.71 కిమీ 2 (99.89 చదరపు మైళ్ళు) పూర్తిగా జాతీయ ఉద్యానవనంగా మరియు 1,151.59 కిమీ 2 (444.63 చదరపు మైళ్ళు) వన్యప్రాణుల అభయారణ్యంగా రక్షించబడింది. ఇది ఖాతియార్–గిర్ పొడి ఆకురాల్చే అడవుల పర్యావరణ ప్రాంతంలో భాగం.

2015లో 14వ ఆసియా సింహాల జనాభా గణనను మే 2015లో నిర్వహించారు. 2015లో, జనాభా 523 (2010లో మునుపటి జనాభా లెక్కలతో పోలిస్తే 27% ఎక్కువ). 2010లో జనాభా 411 మరియు 2005లో 359. జునాగఢ్ జిల్లాలో సింహాల జనాభా 268, గిర్ సోమనాథ్ జిల్లాలో 44, అమ్రేలి జిల్లాలో 174 మరియు భావ్‌నగర్ జిల్లాలో 37. 109 మగ, 201 ఆడ మరియు 213 పిల్లలు ఉన్నాయి.

గిర్ జాతీయ ఉద్యానవనం ప్రతి సంవత్సరం జూన్ 16 నుండి అక్టోబర్ 15 వరకు, వర్షాకాలం అంతా మూసివేయబడుతుంది.

#### చరిత్ర

19వ శతాబ్దంలో, భారత రాచరిక రాష్ట్రాల పాలకులు బ్రిటిష్ వలసవాదులను వేట యాత్రలకు ఆహ్వానించేవారు . 19వ శతాబ్దం చివరి నాటికి, భారతదేశంలో కేవలం ఒక డజను ఆసియా సింహాలు మాత్రమే మిగిలి ఉన్నాయి, అవన్నీ గిర్ అడవిలో ఉన్నాయి, ఇది జునాగఢ్ నవాబ్ ప్రైవేట్ వేట మైదానంలో భాగం. బ్రిటిష్ వైస్రాయ్‌లు గిర్‌లో సింహాల జనాభాలో తీవ్ర క్షీణతను జునాగఢ్ నవాబ్ దృష్టికి




తీసుకువచ్చారు, అతను ఈ అభయారణ్యాన్ని స్థాపించాడు.

నేడు, ఆసియాలో ఆసియా సింహాలు కనిపించే ఏకైక ప్రాంతం ఇది మరియు దాని జీవవైవిధ్యం కారణంగా ఆసియాలో అత్యంత ముఖ్యమైన రక్షిత ప్రాంతాలలో ఒకటిగా పరిగణించబడుతుంది. ప్రభుత్వ అటవీ శాఖ, వన్యప్రాణుల కార్యకర్తలు మరియు NGO ప్రయత్నాల ఫలితంగా విభిన్న వృక్షజాలం మరియు జంతుజాలంతో కూడిన గిర్ పర్యావరణ వ్యవస్థ రక్షించబడింది. ఇది ఇప్పుడు గుజరాత్ పర్యావరణ వనరులకు ఆభరణంగా పరిగణించబడుతుంది.

#### నీటి నిల్వలు

గిర్ ప్రాంతంలోని ఏడు ప్రధాన శాశ్వత నదులు హిరాన్, షెత్రుంజి, ధతర్వాడి, షింగోడా, మచ్చుంద్రి , అంబాజల్ మరియు రావల్ నదులు . ఈ ప్రాంతంలోని నాలుగు జలాశయాలు హిరాన్, మచ్చుంద్రి, రావల్ మరియు షింగోడా నదులపై ఒక్కొక్కటి చొప్పున నాలుగు ఆనకట్టల వద్ద ఉన్నాయి, వీటిలో ఈ ప్రాంతంలో అతిపెద్ద జలాశయం, 'గిర్ జీవనాడి'గా పిలువబడే కమలేశ్వర్ ఆనకట్ట కూడా ఉంది.

వేసవి కాలంలో , అడవి జంతువులకు ఉపరితల నీరు దాదాపు 300 నీటి బిందువుల వద్ద లభిస్తుంది. వర్షపాతం తక్కువగా ఉండటం వల్ల ఈ ప్రాంతంలో కరువు వచ్చినప్పుడు, వీటిలో ఎక్కువ బిందువులలో ఉపరితల నీరు అందుబాటులో ఉండదు మరియు నీటి కొరత తీవ్రమైన సమస్యగా మారుతుంది (ప్రధానంగా అభయారణ్యం యొక్క తూర్పు



భాగంలో). వేసవి కాలంలో నీటి లభ్యతను నిర్ధారించడం అటవీ శాఖ సిబ్బంది యొక్క ప్రధాన పనులలో ఒకటి.

#### వృక్షజాలం

1955లో సమతాపా & రైజాడ నిర్వహించిన గిర్ అడవి సర్వేలో 400 కంటే ఎక్కువ వృక్ష జాతులు నమోదు చేయబడ్డాయి. బరోడాలోని MS విశ్వవిద్యాలయం యొక్క వృక్షశాస్త్ర విభాగం వారి సర్వే సమయంలో ఈ సంఖ్యను 507కి సవరించింది. ఛాంపియన్ & షెత్ 1964 అటవీ రకం వర్గీకరణ ప్రకారం , గిర్ అడవి 5A/C-1a—చాలా పొడి టేకు అడవి" వర్గీకరణ కిందకు వస్తుంది. టేకు పొడి ఆకురాల్చే జాతులతో కలిపి కనిపిస్తుంది . క్షీణత దశలు (DS) ఉప–రకాలు ఈ విధంగా ఉద్భవించాయి:

5/DS1–పొడి ఆకురాల్చే పొద అడవి మరియు 5/DS1–పొడి సవన్నా అడవులు (స్థానికంగా "విడిస్" అని పిలుస్తారు). ఇది పశ్చిమ భారతదేశంలో అతిపెద్ద పొడి ఆకురాల్చే అడవి.

టేకు చెట్లు పెరిగే ప్రాంతాలు ప్రధానంగా అడవి తూర్పు భాగంలో ఉన్నాయి, ఇది మొత్తం విస్తీర్ణంలో దాదాపు సగం ఉంటుంది. అనేక రకాల అకాసియా చెట్లు కనిపిస్తాయి. ఇక్కడ బెర్, జామున్ ( సిజిజియం కుమిని ), బాబుల్ (అకాసియా), ఫ్లేమ్ ఆఫ్ ది ఫారెస్ట్, జిజిఫస్ , టెండు మరియు ధాక్ కూడా కనిపిస్తాయి. కరంజ్, ఉమ్లో, ఆమ్లి, సిరస్, కలాం, చరల్ మరియు అప్పుడప్పుడు వాడ్ ( మర్రి చెట్టు ) వంటి మొక్కలు కూడా కనిపిస్తాయి. ఈ విశాలమైన ఆకులతో కూడిన చెట్లు ఈ ప్రాంతానికి చల్లని నీడ మరియు తేమను అందిస్తాయి. అటవీకరణ కార్యక్రమంలో భాగంగా , గిర్ అడవి సరిహద్దుల వెంట సరుగుడు మరియు ప్రోసోపిస్‌లను నాటారు.

ఈ అడవి గణనీయమైన శాస్త్రీయ , విద్యా, సౌందర్య మరియు వినోద విలువలతో కూడిన ముఖ్యమైన జీవ పరిశోధనా ప్రాంతం . ఇది వార్షిక కోత ద్వారా దాదాపు 5 మిలియన్ కిలోగ్రాముల పచ్చని గడ్డిని అందిస్తుంది , దీని విలువ సుమారు ? 500 మిలియన్లు (US $ 7.12 మిలియన్లు). ఈ అడవి సంవత్సరానికి దాదాపు 123,000 మెట్రిక్ టన్నుల విలువైన ఇంధన కలపను అందిస్తుంది .

#### వన్యప్రాణులు

గిర్ అడవిలో 2,375 విభిన్న జంతు జాతుల లెక్కింపులో దాదాపు 38 రకాల క్షీరదాలు , దాదాపు 300 రకాల పక్షులు, 37 రకాల సరీసృపాలు మరియు 2,000 కంటే ఎక్కువ రకాల కీటకాలు ఉన్నాయి.

మాంసాహారుల సమూహంలో ప్రధానంగా ఆసియాటిక్ సింహం , భారతీయ చిరుతపులి , అడవి పిల్లి , చారల హైనా , బంగారు నక్క , బెంగాల్ నక్క, భారతీయ బూడిద ముంగిస, ఎర్రటి ముంగిస మరియు తేనె బాడ్జర్ ఉన్నాయి . ఆసియాటిక్ అడవి పిల్లి మరియు తుప్పుపట్టిన మచ్చల పిల్లి కనిపిస్తాయి, కానీ చాలా అరుదుగా కనిపిస్తాయి.

గిర్ ప్రధాన శాకాహార జంతువులు చితల్ , నీల్గై , సాంబార్ , నాలుగు కొమ్ముల జింక, చింకారా మరియు అడవి పంది . చుట్టుపక్కల ప్రాంతం నుండి కృష్ణ జింకలు కొన్నిసార్లు అభయారణ్యంలో కనిపిస్తాయి. చిన్న క్షీరదాలలో, ముళ్ల పంది మరియు కుందేలు సాధారణం, కానీ పాంగోలిన్ చాలా అరుదు.

సరీసృపాలను మగ్గర్ మొసలి, ఇండియన్ కోబ్రా , తాబేలు మరియు మానిటర్ బల్లి ప్రాతినిధ్యం వహిస్తాయి , ఇవి అభయారణ్యం యొక్క నీటి వనరులలో నివసిస్తాయి. పాములు పొదలు మరియు అడవిలో కనిపిస్తాయి. కొన్నిసార్లు నదీ తీరాల వెంబడి కొండచిలువలు కనిపిస్తాయి. 1977లో ఇండియన్ క్రొకోడైల్ కన్జర్వేషన్ ప్రాజెక్ట్‌ను ఏర్పాటు చేసిన గుజరాత్ రాష్ట్ర అటవీ శాఖ గిర్‌ను ఉపయోగించింది మరియు గిర్ మరియు చుట్టుపక్కల కమలేశ్వర్ సరస్సు మరియు ఇతర చిన్న నీటి వనరులలోకి దాదాపు 1,000 మార్ష్ మొసళ్లను విడుదల చేసింది.

సమృద్ధిగా ఉన్న ఆవిఫౌనా జనాభాలో 300 కంటే ఎక్కువ జాతుల పక్షులు ఉన్నాయి, వాటిలో ఎక్కువ భాగం నివాసితులు. స్కావెంజర్ పక్షుల సమూహంలో ఆరు నమోదైన రాబందులు ఉన్నాయి . గిర్ యొక్క కొన్ని సాధారణ జాతులలో క్రెస్టెడ్ సర్పెంట్ ఈగిల్ , బోనెల్లిస్ డేగ , మారగల హాక్–డేగ , బ్రౌన్ ఫిష్ గుడ్లగూబ , ఇండియన్ ఈగిల్–వూల్ , రాక్ బుష్–క్వైల్ , ఇండియన్ పీఫౌ ఉన్నల్ , బ్రౌన్–క్యాప్డ్ పిగ్మీ వుడ్‌పెక్కర్ , బ్లాక్–హెడ్ ఓరియోల్ , క్రెస్టెడ్ ట్రీస్విఫ్ట్ మరియు ఇండియన్ పిట్ట ఉన్నాయి. 2001 చివరి జనాభా లెక్కల నుండి ఇండియన్ గ్రే హార్న్‌బిల్ కనుగొనబడలేదు.

#### ఆసియా సింహం

ఆసియా సింహాల నివాస స్థలం పొడి పొదలు మరియు బహిరంగ ఆకురాల్చే అడవి. సింహాల జనాభా 2010లో 411 నుండి 2020లో 674కి పెరిగింది మరియు అవన్నీ గిర్ నేషనల్ పార్క్‌లో లేదా చుట్టుపక్కల నివసిస్తున్నాయి.

1900లో జనాభా 100 కంటే తక్కువగా ఉందని అంచనా వేయబడింది మరియు ఆసియా సింహాలను రక్షిత జాతిగా ప్రకటించారు. 1936లో జరిగిన జనాభా లెక్కింపులో 289 జంతువులు నమోదయ్యాయి. 1948 మరియు 1963 మధ్య రాజ్‌కోట్‌లోని రాజ్‌కుమార్ కళాశాల ప్రిన్సిపాల్ మార్క్ అలెగ్జాండర్ వింటర్- బ్లైత్ మరియు ఆర్ఎస్ ధర్మకుమార్‌సిన్హ్జీ సింహాల ఆధునిక గణనను చేశారుబీ మరియు 1968లో జరిగిన తదుపరి సర్వేలో, 1936 నుండి సంఖ్య 162కి తగ్గిందని నమోదు చేయబడింది.

గిర్ అడవి బాగా రక్షించబడినప్పటికీ, ఆసియా సింహాలను వేటాడిన సందర్భాలు ఉన్నాయి . పశువులపై దాడి చేసినందుకు ప్రతీకారంగా వాటికి విషం కూడా ఇచ్చారు. వరదలు, మంటలు మరియు అంటువ్యాధులు మరియు ప్రకృతి వైపరీత్యాల అవకాశం వంటి ఇతర బెదిరింపులు ఉన్నాయి. అయినప్పటికీ గిర్ వాటికి దీర్ఘకాలిక సంరక్షణ కేంద్రంగా ఉంది.

1899 నుండి 1901 వరకు సుదీర్ఘ కరువు సమయంలో , సింహాలు గిర్ అడవి దాటి పశువులపై మరియు ప్రజలపై దాడి చేశాయి. 1904 తర్వాత, జునాగఢ్ పాలకులు పశువుల నష్టాన్ని భర్తీ చేశారు. నేడు, గిర్ జాతీయ ఉద్యానవనంలో సింహాలు చాలా అరుదుగా ప్రజలపై దాడి చేస్తాయి.

సింహాల పెంపకం కార్యక్రమం సంతానోత్పత్తి కేంద్రాలను సృష్టిస్తుంది మరియు నిర్వహిస్తుంది. ఇది ఆసియా సింహాల ప్రవర్తనపై అధ్యయనాలను కూడా నిర్వహిస్తుంది మరియు కృత్రిమ గర్భధారణను కూడా అభ్యసిస్తుంది . జునాగఢ్ జిల్లా ప్రధాన కార్యాలయంలోని సక్కర్‌బాగ్ జూలో అటువంటి కేంద్రం స్థాపించబడింది , ఇది దాదాపు 180 సింహాలను విజయవంతంగా పెంచింది. మొత్తం 126 స్వచ్ఛమైన ఆసియా సింహాలను భారతదేశం మరియు విదేశాలలోని జంతుప్రదర్శనశాలలకు ఇచ్చారు.

సింహాల జనాభా గణన ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి జరుగుతుంది.

గతంలో లెక్కింపు కోసం సింహం యొక్క పగ్‌మార్క్‌లను ఉపయోగించడం వంటి పరోక్ష పద్ధతులను అవలంబించేవారు. అయితే, ఏప్రిల్ 2005 జనాభా లెక్కల సమయంలో (ఇది మొదట 2006లో షెడ్యూల్ చేయబడింది, కానీ భారతదేశంలో పులులు అదృశ్యమవుతున్నాయనే నివేదికలు మరియు వివాదం తర్వాత ముందుకు సాగింది), "బ్లాక్–డైరెక్ట్–టోటల్ కౌంట్" పద్ధతిని సుమారు 1,000 మంది



అంటే దృశ్యపరంగా "మచ్చలు" ఉన్న సింహాలను మాత్రమే లెక్కించారు. వ్యాయామం కోసం "లైవ్ ఎర " (సజీవంగా ఉండి ఎరగా ఉపయోగించే ఆహారం) వాడకం, సాంప్రదాయ పద్ధతిగా భావించినప్పటికీ, ఈసారి ఉపయోగించబడలేదు. జంతువులను అటువంటి విధంగా ఉపయోగించడాన్ని వ్యతిరేకిస్తూ 2000లో గుజరాత్ హైకోర్టు ఇచ్చిన తీర్పు దీనికి కారణమని భావిస్తున్నారు .

2010 జనాభా లెక్కల ప్రకారం 'ది క్యాట్ ఉమెన్ ఆఫ్ గిర్ ఫారెస్ట్' పార్కులో 411 కంటే ఎక్కువ సింహాలను లెక్కించింది మరియు 2015లో 523 ఉన్నాయి. లెక్కింపు చేసే మహిళలు పొరుగు గ్రామాలలోని సాంప్రదాయ తెగలకు చెందినవారు. పార్కులోని జంతువులను మాత్రమే రక్షించడానికి ప్రయత్నించే 40 మందికి పైగా మహిళా వాన్ రక్ష సహాయకులు ఉన్నారు.

#### పర్యావరణ సమస్యలు

గిర్ జాతీయ ఉద్యానవనం మరియు అభయారణ్యం దాని పర్యావరణ వ్యవస్థకు అనేక ముప్పులను ఎదుర్కొంటున్నాయి. పునరావృతమయ్యే కరువు, తుఫానులు మరియు అటవీ మంటలు సహజ ముప్పులు. మానవజన్య ముప్పులలో అతిగా మేయడం, ఆక్రమణ, అధిక ట్రాఫిక్ మరియు ఫలితంగా కలుపు మొక్కలు ముట్టడి ఉన్నాయి.

పర్యాటకం ఈ పర్యావరణ క్షీణతకు దోహదం చేస్తుంది , అలాగే అంచున నిర్వహించబడే మైనింగ్ కూడా చేస్తుంది. పరిధీయ జోన్ గుండా వెళ్ళే రైల్వే లైన్ల నుండి కాలుష్యం ఏర్పడుతుంది. పెద్ద క్షీరదాలలో ఇరుకైన జన్యు స్థావరం కూడా పెరుగుతున్న ఆందోళన కలిగించే అంశం.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com


డిజిటల్ న్యూస్ పేపర్ ||మంగళవారం 04, మార్చి 2025||





## పవర్ ఫుల్ ఎపిక్ జర్నీ 'ది ప్యారడైజ్'

నేచురల్ స్టార్ నాని తన కంఫర్ట్ జోన్ నుంచి బయటకు వచ్చి చేసిన రా అండ్ రస్టిక్ బ్లాక్ బ్లాక్ బస్టర్ 'దసరా' ప్రేక్షకులని అభిమానులని సర్ ప్రైజ్ చేసింది. నాని మరోసారి దర్శకుడు శ్రీకాంత్ ఓదెలతో కొలాబరేట్ అయ్యారు. వారి న్యూ మూవీ 'ది ప్యారడైజ్' లో నాని మరో బోల్డ్, లార్జర్-దాన్-లైఫ్ పాత్రలో అలరించబోతున్నారు. మేకర్స్ 'రా స్టేట్‌మెంట్' అనే గ్లింప్‌ను రిలీజ్ చేశారు. ఇది ఫస్ట్ ఫ్రేమ్ నుండే "రా" అనే పదాన్ని ఎందుకు ఉపయోగించారో అర్థం వచ్చేలా ప్రజెంట్ చేసింది. భాష, కథనం, నేపథ్యం అన్నీ అన్ రిఫైండ్ గా వున్నాయి. ఒక పవర్ వాయిస్ ఓవర్ కథ ముఖ్యాంశాన్ని అందిస్తుంది. "చరిత్రలో అందరూ చిలకలు పావురాలు గురించి రాసిన్రు గానీ గదే జాతిలో పుట్టిన కాకుల గురించి రాయలేదు. ఇది కడుపు మండిన కాకుల కథ. జమానా జమానా కెళ్ళి నడిచే శవాల కథ. అమ్మరొమ్ములో పాలు లేక రక్తం బోసి పెంచిన ఓ జాతి కథ. ఒక దగడ్ వొచ్చి మొత్తం జాతిలో జోష్ తెచ్చిండు. థూ.. అనిపించుకున్న కాకులు తల్వార్ లు పట్టినాయ్. ఇది ఆ కాలులని ఒక్కటి చేసిన తిరుగుబాటుదారుడి కథ ఇది.. ఆ యువకుడు నాయకుడిగా మారిన కథ' ఈ పవర్ వాయిస్ ఓవర్ ప్రేక్షకులని కట్టిపడేసింది. బిగినింగ్ షాట్లు మృతదేహాలతో నిండిన మురికివాడలను, ఎగురుతున్న కాకులను చూపుతాయి. ఆ తర్వాత, ఒక భారీ పేలుడు హీరో నాని ఎంట్రీని సూచిస్తుంది, అతను ఊహించని గెటప్‌లో బయటకు వస్తాడు. బూట్లకు కట్టుకున్న గడియారం, నీటిలో నుండి తీసిన తుపాకీతో రగ్గడ్ లుక్‌తో, దృఢ సంకల్పంతో నడుస్తూ, తన ప్రజలను గర్వంతో నడిపిస్తాడు. అతని లాంగ్వేజ్ ఫిజిక్, రెండు జడలతో హైలైట్ చేయబడింది. పాత్ర ఇంటన్సిటీని వెంటనే తెలియజేస్తుంది. హీరో అనే పదంతో అతని బెల్ట్, ప్రజల నాయకుడిగా అతని పాత్రను సూచిస్తుంది.



## ఒకరోజు ముందుగానే నవ్వులు పంచనున్న 'మ్యాడ్ స్క్వేర్' చిత్రం


బ్లాక్ బస్టర్ చిత్రం 'మ్యాడ్'కి సీక్వెల్ గా రూపొందుతోన్న 'మ్యాడ్ స్క్వేర్' కోసం సినీ ప్రియులంతా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. కేవలం ప్రకటనతోనే ఈ సినిమాపై అంచనాలు భారీగా ఏర్పడ్డాయి. ఇక ఇటీవల విడుదలైన టీజర్ విశేషంగా ఆకట్టుకొని, ఆ అంచనాలను రెట్టింపు చేసింది. 'మ్యాడ్ స్క్వేర్' బాక్సాఫీస్ వద్ద సంచలనాలు సృష్టించడం ఖాయమనే అభిప్రాయం అందరిలో నెలకొంది.

'మ్యాడ్ స్క్వేర్' చిత్రం మార్చి 29 శనివారం నాడు విడుదల కావాల్సి ఉండగా, డిస్ట్రిబ్యూటర్ల కోరిక మేరకు ఒక రోజు ముందుగా మార్చి 28 శుక్రవారం నాడు విడుదల చేయాలని నిర్మాతలు నిర్ణయించారు. తాజా నిర్ణయంతో 'మ్యాడ్ స్క్వేర్' చిత్రం మొదటి వారాంతంలో భారీ వసూళ్ళను రాబడుతుందని అనడంలో సందేహం లేదు. 'మ్యాడ్ స్క్వేర్' సినిమాని ఒకరోజు ముందుగా విడుదల చేస్తుండటంపై నిర్మాత సూర్యదేవర నాగవంశీ స్పందిస్తూ, "మా పంపిణీదారుల అభ్యర్థన మరియు మద్దతుతో 'మ్యాడ్ స్క్వేర్' చిత్రం ఒక రోజు ముందుగా మార్చి 28వ తేదీన వస్తుంది. చివరి నిమిషంలో విడుదల తేదీ మార్చాలనే ఉద్దేశం ఎప్పుడూ లేదు. మార్చి 29న అమావాస్య కావడంతో, మా పంపిణీదారులు విడుదలను ముందుకు తీసుకెళ్లడం ఉత్తమమని అభిప్రాయపడ్డారు. ఈ నిర్ణయం పట్ల మేము కూడా సంతోషంగా ఉన్నాము.

'మ్యాడ్ స్క్వేర్'తో పాటు మార్చి 28న విడుదల కానున్న 'రాబిన్‌హుడ్' చితం కూడా ఘన విజయం సాధించాలని మనస్ఫూరిగా కోరుకుంటున్నాను.

## రెబల్ స్టార్ లాంచ్ చేసిన 'పెళ్లి కాని ప్రసాద్' టీజర్

సప్తగిరి అప్ కమింగ్ అవుట్-అండ్-అవుట్ ఎంటర్టైనర్ 'పెళ్లి కాని ప్రసాద్'. ఈ చిత్రానికి అభిలాష్ రెడ్డి గోపిడి దర్శకత్వం వహిస్తున్నారు. విజన్ గ్రూప్ కు చెందిన కె.వై. బాబు, థామ మీడియా ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై భాను ప్రకాష్ గౌడ్, సుక్కా వెంకటేశ్వర్ గౌడ్, వైభవ్ రెడ్డి ముత్యాల కలిసి నిర్మిస్తున్న ఈ చిత్రం మార్చి 21న థియేటర్లలో విడుదలకు సిద్ధమవుతోంది. చాగంటి సినిమాటిక్ వరల్డ్ ఈ చిత్రాన్ని సమర్పిస్తోంది. ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థ దిల్ రాజు శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ విడుదల చేస్తుంది. ఈ రోజు రెబల్ స్టార్ ప్రభాస్ ఈ సినిమా టీజర్ ని లాంచ్ చేశారు. "ప్రసాద్ అనే నేను.. కట్నం శాసనాల గ్రంథంలో ఉన్న రూల్స్ అండ్ రెగ్యులేషన్స్‌కు గౌరవం ఇస్తూ తరతరాలుగా కట్నం విషయంలో మా తాతముత్తాతలు ఫాలో అవుతున్న షరతులకు కట్టుబడి ఉంటానని మా తాతముత్తాతల మీద ప్రమాణం చేస్తున్నా" అంటూ సప్తగిరి చెప్పే డైలాగ్స్ తో ప్రారంభమైన టీజర్ ఆద్యంతం నవ్వులు పూయించేలా సాగింది. శాసనాల గ్రంథం ప్రకారం అతను పెళ్లి చేసుకోవడానికి కనీసం 2 కోట్ల రూపాయలు కట్నం తీసుకోవాలి - అంతకన్నా తక్కువ అయితే కుదరదు. మరో సవాల్ ఏమిటంటే, కట్నం నగదు రూపంలో చెల్లించాలి.





## "కింగ్ డమ్" సెట్‌లో గౌతమ్ తిన్ననూరి బర్త్ డే సెలబ్రేషన్స్

డైరెక్టర్ గౌతమ్ తిన్ననూరి బర్త్ డే సెలబ్రేషన్స్ ను "కింగ్ డమ్" సినిమా సెట్ లో జరిపారు. హీరో విజయ్ దేవరకొండ, సినిమా టీమ్ మెంబర్స్ ఈ సెలబ్రేషన్స్ లో పార్టిసిపేట్ చేశారు. హీరో విజయ్ దేవరకొండ డైరెక్టర్ గౌతమ్ తిన్ననూరికి పుట్టినరోజు శుభాకాంక్షలు చెబుతూ ట్వీట్ చేశారు. "కింగ్ డమ్" సినిమా షూటింగ్ లో ప్రతి రోజూ ఎంజాయ్ చేశామని, ఒక గొప్ప కథను ప్రేక్షకులకు చెప్పబోతున్నామని విజయ్ దేవరకొండ తన ట్వీట్ లో పేర్కొన్నారు. "కింగ్ డమ్" చిత్రాన్ని శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్ టైన్ మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్స్ పై నాగవంశీ, సాయి సౌజన్య భారీ పాన్ ఇండియా చిత్రంగా నిర్మిస్తున్నారు. ప్రస్తుతం చివరి షెడ్యూల్ షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమా మే 30న ఈ సినిమా వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది.

## 'మోగ్లీ 2025' కోసం ఫారెస్ట్‌లో రెండు భారీ ఫైట్లు షూట్

తన తొలి చిత్రం 'కలర్ ఫోటో'తో జాతీయ అవార్డు గెలుచుకున్న యంగెస్ట్ డైరెక్టర్ సందీప్ రాజ్, తన అప్ కమింగ్ ప్రాజెక్ట్ మోగ్లీ 2025 తో మరో ఎమోషనల్ పవర్ ఫుల్ నెరేటివ్ ని తెరపైకి తీసుకురావడానికి సిద్ధంగా ఉన్నారు. తన తొలి చిత్రం బబుల్‌గమ్‌లో ఇంటెన్స్ యాక్షన్ కు ప్రశంసలు అందుకున్న రోషన్ కనకాల తన వెర్సటాలిటీ ప్రజెంట్ చేసే పవర్ ఫుల్ పాత్రను పోషిస్తున్నాడు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ విజనరీ ప్రొడ్యూసర్ టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మిస్తున్న మోగ్లీ 2025 అద్భుతమైన ఫారెస్ట్ నేపథ్యంలో జరిగే ప్రేమకథ. సాక్షి సాగర్ మడోల్కర్ కథానాయికగా పరిచయం అవుతోంది.మోగ్లీ 2025 షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. తాజాగా మేకర్స్ 20 రోజుల క్రూషియల్ షెడ్యూల్ ని పూర్తి చేశారు. ఈ షెడ్యూల్ లో రంపచోడవరం, మారేడుమిల్లి ఫారెస్ట్ లో రెండు మ్యాసీవ్ యాక్షన్ బ్లాక్‌లను షూట్ చేశారు. సినిమాలో ఈ యాక్షన్ సీక్వెన్స్ లు హైలెట్ గా వుండబోతున్నాయి.



## స్ట్రీమింగ్‌కి రెడీ అయిన 'హోం టౌన్' వెబ్ సిరీస్

ఆహా సబ్ స్క్రైబర్స్ కోసం వస్తున్న మరో ఇంట్రెస్టింగ్ వెబ్ సిరీస్ హోం టౌన్. మన ఇంటి చుట్టు అల్లుకున్న జ్ఞాపకాలు, బంధాల నేపథ్యంతో ఈ వెబ్ సిరీస్ రూపొందింది. రాజీవ్ కనకాల, ఝాన్సీ, ప్రజ్వల్ యాద్మ, సైరమ్, అనిరుధ్, జ్యోతి కీలక పాత్రల్లో నటించిన ఈ వెబ్ సిరీస్ కు శ్రీకాంత్ రెడ్డి పల్లే దర్శకత్వం వహించారు. ఏప్రిల్ 4వ తేదీ నుంచి హోం టౌన్ వెబ్ సిరీస్ ఆహా ఓటీటీలో స్ట్రీమింగ్ కు రాబోతోంది. హోం టౌన్ వెబ్ సిరీస్ లో ప్రసాద్ పాత్రలో రాజీవ్ కనకాల తన పర్ ఫార్మెన్స్ తో ప్రేక్షకుల్ని ఆకట్టుకోనున్నారు. ఈ వెబ్ సిరీస్ ను నవీన్ మేడారం, శేఖర్ మేడారం నిర్మించారు. ఈ సిరీస్ కు సినిమాటోగ్రాఫర్ గా దేవ్ దీప్ గాంధీ కుందు పనిచేయగా..సురేష్ బొబ్బిలి సంగీతాన్ని అందించారు. హోం టౌన్ వెబ్ సిరీస్ కథా కథనాలను ప్రతి ప్రేక్షకుడు రిలేట్ చేసుకునేలా ఉంటాయి.




Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144